
ఆంధ్రపత్రిక

సచిత్ర వారపత్రిక



4 అణాలు
21-2-51

విషయానుక్రమణిక

21 ఫిబ్రవరి 1951


ఆంధ్రపత్రిక

సంవత్సరచందా
రు. 12-0-0
విడిప్రతిక
4 అణాలు

ప్రతి బుధవారము
ప్రకటింపబడును
Founder: K. NAGESWARA RAO

సంపుటము **43**
సంచిక **23**

వికృతి సంవత్సర మాఘ శుద్ధ పౌర్ణమి బుధవారము



నేపాల్ 'త్రయాంగ' తంత్రం:

నేపాల్‌లో ప్రజాప్రాతినిధ్యంకూడా కల మంత్రివర్గాన్ని ఏర్పాటుచేస్తూ మహారాజాధిరాజు త్రిభువన వీరవిక్రమ షా ప్రకటన చేశారు. (ఇండియన్ న్యూస్ క్రానికల్)

పాకిస్తానులో

ఎ. సోఫ్రోనోవ్

[ఒక సోవియట్ రచయిత అనుభవాలు]

★

2. లాహోరుకు పోయే దారిలో

సరిహద్దువద్ద పాస్‌పోర్ట్ తణిఖీ పూర్తి అయినాక కారులో ఖైబర్ కనుమలో ఉన్న రహదారివెంబడి బయలుదేరాం. ఈ కనుమను బలపరచడానికి బ్రిటిషువారు చాలా కృషిచేసినట్టు కనిపించింది. కనుమకిరు వైపులా గల పర్వతాలు దానికి సహజరక్షలు. కనుమ పొడుగునా, పాకిస్తాను సరిహద్దుదాకా రోడ్డూ, రైలు మార్గమూ వేయబడ్డాయి. రైలుమార్గం యుద్ధావసరాలకుగాను వేయబడింది. ప్రస్తుతం ఉపయోగంలో లేదు. సరిహద్దుప్రాంతంలో సైనికుల బారకాసులమీద తెలుపు, ఆకుపచ్చ రంగుగల పాకిస్తానుజెండా ఎగురుతున్నది.

మేము మొట్టమొదట ఆగిన పాకిస్తాను నగరం పెషావరు.

పెషావరు నగరమధ్యంలో ఎక్కడ చూసినా ప్రకటనలే, ఎక్కువగా అమెరికావి. నగర దృశ్యాలలో పచ్చని, ఎఱ్ఱని పెట్రోలుబంకులు ప్రధానస్థానం ఆక్రమించాయి. ఇక్కడ మేము ఒక హోటలు ముందు ఆగి లాహోరుకు మార్గం తెలుసుకునే సమయంలో ఒక చిత్రం జరిగింది. ఖాకీ (సైనిక) దుస్తులు ధరించిన ఒక లావుపాటి వ్యక్తి, తోలు చొక్కాలు ధరించిన వారిని అనేకమందిని వెంటబెట్టుకుని మా కార్ల వద్దకు వచ్చాడు. ఒక కారుపై సోవియట్ రాయబార చిహ్నం సుత్తీ, కొడవలీ ఉన్నది. మరొకదానిపై అయిదు కోణాల నక్షత్రం ఉన్నది. ఖాకీ దుస్తులు ధరించిన వ్యక్తి చప్పున ఆగి చూస్తుండగానే పిక్కబలంకొద్దీ పారిపోయాడు. ఈ పెద్దమనిషి కోమింటాంగుకు చెందిన జనరల్ మా అని తెలిసింది. సింకియాంగ్ రాష్ట్రంలో చైనా ప్రజాసేనలకు చిక్కకుండా పారిపోయి వచ్చాడు.

చీకటిపడేవేళ మేము లాహోరు ప్రవేశించాము. మాకు పాకిస్తానుభాష తెలియక పోయినప్పటికీ, మేము ప్రయాణించిన 275 మైళ్ళ రోడ్డూ మాకు పుస్తకంలాగా ఉండి అందులో ఆ దేశ ప్రజల జీవితాన్ని గురించి యథార్థం చదవగలిగాము. రోడ్లు సైనికులతోనూ, ఫిరంగులతోనూ, సైనిక వాహనాలతోనూ, మోటారు సైకిళ్ళతోనూ కిక్కిరిసి ఉన్నాయి. పాకిస్తాను సేనలు విన్యాసాలు చేస్తున్నాయి. కాశ్మీరు తగాదాను సంప్రతింపులద్వారా ఇండియాతో పరిష్కారం చేసుకోవటానికి చూస్తూ, పాకిస్తాన్ ప్రభుత్వం సైన్యాన్ని యుద్ధానికి ఆయత్తం చేస్తున్నది.

యుద్ధ విరమణ జరిగినప్పటికీ ఇండియా పాకిస్తానుల సేనలు స్థావరాలను అంటిపెట్టుకుని ఉన్నాయి. బ్రిటిషు ప్రచారం తగాదాను రెచ్చగొట్టుతున్నది. చిత్రమేమిటంటే ఉభయసైన్యాలకూ బ్రిటిషువారే ఉన్నతాధికారులు.

దారి కిరుపక్కలా ముళ్ల తీగ కంచెలూ, వాటి వెనుక సైనిక గుడారాలూ, బ్రిటిషువారు పాకిస్తానుకిచ్చిన పాత రకపు మధ్యతరగతి టాంకులూ ఉన్నాయి.

దారిపొడుగునా అడపాదడపా గ్రామాలు తగులుతూనే వచ్చాయి. ఎఱ్ఱపాగాలు చుట్టుకున్న కూలీలు హైరోడ్డు మరమ్మతు చేస్తూ కనిపించారు.

మాకు ఎడమచేతివైపుగా అప్పుడప్పుడు సింధూనదీ విశాలజలాలూ, వాటిమీద ఎగిరే రామచిలుకల దండ్లూ కనిపించాయి. చెట్లకొమ్మలమీద రాబందులు కూర్చుని ఉన్నాయి.

లాహోరు సమీపిస్తున్నకొద్దీ రోడ్లపై జనసమ్మర్దం హెచ్చుకొసాగింది.

కళ్లు మెరిసే రంగులు గల పెట్రోలు బంకులు, వాటిచుట్టూ గల బిచ్చగాళ్ల గుంపుల విషాదదృశ్యాన్ని వెటకారం చేస్తున్నట్టున్నాయి. మేము చూసిన దృశ్యాలు నిజంగా హృదయవిదారకమైనవి. ఒక పెట్రోలుబంకు సమీపంలో ఒక అర్ధ నగ్న శుష్కశరీరుడు నేలమీద పడుకుని తనచుట్టూ ఏమి జరుగుతున్నదీ లక్ష్యపెట్టకుండా హుక్కా తాగుతున్నాడు. అతని భార్య అతని పక్కనే కూచుని పచ్చి బియ్యపు గింజలు ఒక్కొక్కటే నోట్లో వేసుకుంటున్నది. ఎట్టి దుస్తులూ లేకుండా ఇద్దరు బక్కచిక్కిన పిల్లలు సమీపంలోనే నేలమీద పాకుతున్నారు.

లాహోరు సమీపంలో ఒకగ్రామంలో గ్రామీణుల గుంపుమధ్య 40 ఏళ్ల వయసు గల దిగంబరుణ్ణి చూశాము. వాడి చర్మం పచ్చగా పాలిపోయి ఎముకలకు ఇలకరుచుకుపోయి ఉన్నది.

పెషావరునుంచి లాహోరుదాకా మేము తరుచు చూస్తూవచ్చిన దృశ్యమేమంటే అనేక కుటుంబాలు రోడ్డుపక్క ఈగల మధ్య కూచుని ఉండటం!

మేము లాహోరు ప్రవేశించే సరికప్పుడే చీకటి పడింది. అంతకుపూర్వం కొద్ది రోజులక్రితమే ఇక్కడ పాకిస్తాను అభ్యుదయ రచయితల సమావేశం ముగిసింది. లాహోరులో శాంతికోసం పోరాడే రచయితలు, పాకిస్తాను స్వతంత్ర ప్రజారాజ్యం కావాలని కోరే స్త్రీ పురుషులు చాలామంది ఉన్నారు.

3. అభ్యుదయ రచయితల సమావేశం:

అభ్యుదయ రచయితలు సమావేశమయిన భవనం బయట నిలచిఉన్న గులామ్ మహమ్మద్ ఖాన్ లోంఢ్‌కర్ కారుకు కొందరు విధ్వంసకులు నిప్పు అంటించ యత్నించారన్న వార్త పెషావరులోనే మేము "పాకిస్తాన్ టైమ్స్" పత్రికలో చూశాము. గులామ్ మహమ్మద్ సరిహద్దు రాష్ట్రానికి చెందిన అభ్యుదయ నాయకుడు. ఈవార్తనుబట్టి ఎటువంటి వాతావరణంలో రచయితల సమావేశం జరిగినదీ తెలుస్తుంది.

పాకిస్తాను అభ్యుదయ రచయితల సంఘంలో పాకిస్తానులోని ఉత్తమ రచయితలూ, ప్రజాదరంపొందిన రచయితలూ యావన్మందీ ఉన్నారని జ్ఞాపకం ఉంచుకోవాలి.

ఈ సమావేశాన్ని పాకిస్తాను ప్రభుత్వమూ, విధ్వంసకవాదులూ తీవ్రంగా ప్రతిఘటించినప్పటికీ అది దేశమంతటినీ ఆకర్షించింది. దేశంలోని అభ్యుదయకాములైన స్త్రీ పురుషు లందరూ ఈ సమావేశం చేసే పనియందు ఆసక్తి కనబరిచారు. ఈ

సమావేశంలో జరిగిన సభలకు కొన్నిటికి 2 వేలమంది హాజరుకావడం జరిగింది. పంజాబు, రావల్పిండి, పెషావరు, హైదరాబాదు (సింధు), బలూచిస్తానులనుండి ప్రతినిధులువచ్చి పద్యాలూ, పాటలూ చదివారు. అభ్యుదయ రచయితల సంఘం పక్షాన ఒక ప్రణాళిక తయారు చేయబడింది; ప్రజా రక్షణచట్టం పోవాలని ఒక తీర్మానమూ, ప్రపంచశాంతిని గురించీ, రచయితల హక్కులనుగురించీ మరి రెండు తీర్మానాలూ జరిగాయి.

సమావేశంలో మాట్లాడిన వారంతా ప్రధానంగా చెప్పిన దేమంటే రచయితలు ప్రజలనూ, శ్రామికులనూ అనుసరించి పని చేయాలని.

వేదికచుట్టూ లెనిన్, స్టాలిన్, మావో సేటుంగ్, సయ్యాద్ జహీర్ (పాకిస్తాను కమ్యూనిస్టు పక్షనాయకుడు) ఫోటోలు అలంకరించబడ్డాయి. సుత్తీ, పుస్తకమూ ధరించిన కర్షకుడి చిత్రమూ, ఇక్బాల్, గాలిబ్, ప్రేమచంద్, అబ్దుల్లా లతీఫ్ చిత్రాలూ, శృంఖలాబద్ధమై ఉన్నవాడు చేతిలో కలంధరించిఉన్న పోస్టరూ ప్రదర్శించబడ్డాయి.

సయ్యాద్ జహీర్ పంపిన సందేశం విని సభ్యులు గట్టిగా కరతాళధ్వనులు చేశారు. జహీర్ ఈవిధంగా సందేశం పంపాడు:

"కార్మిక కర్షకులు ఏకమై తమ శృంఖలాలను తెంపి తమను తొక్కిపెట్టే పెట్టుబడిదారీని తొలగించుకుంటేనే తప్ప శాబా, ఫరీదా, వారిస్‌షాల కళ పంజాబులోనూ, సరిహద్దురాష్ట్రంలోనూ పైకి రానేరదని, పాకిస్తానుకళ్యాణానికీ, కళలకూ ప్రతినిధులైనవారు గుర్తించి ఉండటం అతి ప్రధానమైనది. సంపద యావత్తూ దానిని సృష్టించే వారిది కావాలి. మన రచయితలు ఈవిషయం గుర్తించిన కొద్దీ వారు కార్మిక కర్షక సమిష్టి ప్రజాస్వామికపక్షం చేరి పెట్టుబడిదార్లనూ, భూస్వాములనూ ప్రతిఘటించి, విధ్వంసకవాదులపై విజయం సాధించగలుగుతారు.

"ఇటీవలనే పాకిస్తానులో తల ఎత్తిన శ్రామికుల, బుద్ధి జీవుల సమైక్యత క్రమంగా బలం చేకూర్చుకుని జమీందారీ, పెట్టుబడిదారీ విధానాలను రూపుమాపగలదని మనస్పూర్తిగా విశ్వసిస్తున్నాను. అప్పుడుగాని మన కళాకారుల, శ్రామికుల శక్తులు పూర్తి వికాసం చెందవు."

సమావేశంలో రచయితలసంఘ కార్యదర్శి అబ్దుల్లా మాలిక్ ఈవిధంగా చెప్పాడు.

"సాహిత్యం జీవితానికి ప్రతిబింబంగానే కాక జీవితాన్ని మార్చే సాధనంగా కూడా అభ్యుదయరచయితలు భావిస్తారు. కళ జీవితానికి ఉపకరించాలి. మన ఉద్యమానికి ఇదే పునాదిరాయి. మనం ఆర్థిక వ్యవస్థకూ, ప్రజావసరాలకూ మధ్య నున్న ప్రతిబంధకాలను పూర్తిగా నిర్మూలించ గోరుతున్నాము...ప్రతి ఒక్కడూ తన సౌందర్యాభిరుచినీ, కల్పనాశక్తినీ అభివృద్ధిచేసుకునే అవకాశాలతో కూడిన వ్యవస్థ నిర్మించడం మన ఆదర్శం. మనం మన ఆదర్శాలను విడనాడరాదు."

పాకిస్తాను కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి సయ్యాద్ జహీర్ అరెస్టుకొరకు ప్రభుత్వం జారీచేసిన ఉత్తరువు ఉపసంహరించాలని మహాసభ తీర్మానించింది. ఈ తీర్మానం ప్రతిపాదిస్తూ అబ్దుల్లా మాలిక్ పంజాబులోని పోలీసుఠాణాలకు జహీర్ ఫోటో పంపబడిందనీ, అతనిని పట్టి ఇచ్చిన వారికి బహుమానం ఇవ్వజూపబడిందనీ చెప్పాడు.

మరొక భయంకరయుద్ధం తెచ్చిపెట్టటానికిగాను జరిగే ఫాసిస్టు దుష్ప్రచారాన్ని ప్రతిఘటించి, శాశ్వతశాంతీ, ప్రజారాజ్యమూ సాధించడానికిగాను ప్రపంచ అభ్యుదయ శక్తులతో కలిసి చేతులు కలపాలని పాకిస్తానులోని మేధావులకు మహాసభ పిలుపిచ్చింది.

అమెరికాపాలకముఠా నాయకత్వం కింద పెట్టుబడిదారీదేశాలలోని అర్థ ఫాసిస్టు సామ్రాజ్యవాద ప్రభుత్వాలు సాగించే యుద్ధయత్నాలను ఖండిస్తూ మరొక తీర్మానం జరిగింది.

మహాసభా ప్రతినిధులు పాకిస్తాను ప్రభుత్వ విదేశ విధానాన్ని తీవ్రంగా విమర్శించారు; ప్రపంచ మంతటా సుస్థిరశాంతి నెలకొల్పటానికి కృషి చేసే దేశాలతో పాకిస్తాను చేరాలనీ, సోవియట్ యూనియన్, ప్రజారాజ్యాలు పెట్టుబడిదారీ విధానాన్నీ, సామ్రాజ్య వాదాన్నీ, నిర్మూలించి శాశ్వత శాంతికొరకు జరిగేకృషిలో పురోగామిగా ఉన్నాయనీ అన్నారు.

పాకిస్తానులో గల వివిధభాషలు స్వేచ్ఛగా అభివృద్ధి కావడానికి అనుకూలించే వాతావరణం ఏర్పడాలని మరొక తీర్మానం జరిగింది.

సమావేశంలో పంజాబీకవిత్వం చదవబడింది. పంజాబురాష్ట్ర కర్షకులు రచించిన ఏకాంకికలు ప్రదర్శించబడ్డాయి. ప్రభుత్వాన్ని విమర్శించుతూ ఖాదియా మన్సూర్ అనే యువతి రచించిన వ్యంగ్య రచన చదవబడింది.

ఈ మహాసభ ప్రజలలో రేకెత్తించిన ఉత్సాహం చూసి లాహోరులోని అమెరికన్ కౌన్సల్ తత్తరపాటు చెంది తానే స్వయంగా సభాభవనానికి హాజరై, ఒక పక్క చాటుగా కూచుని వివిధ ప్రతినిధులను పరిశీలన చేయసాగాడు. ఆఖరు సభ జరిగేసమయంలో ఈ కౌన్సల్ చేత నియోగించబడిన కొందరు రౌడీలు కర్రలతో సహా లోపలికి ప్రవేశించి రష్యా వ్యతిరేక నినాదాలు ప్రారంభించారు. అయితే సభలో పాల్గొనేవారు ఇట్టి విచ్ఛిన్న చర్యలను ఎదుర్కొనడానికి సిద్ధమై ఉండటం వల్ల రౌడీలకు వారిబడితెలతోనే సత్కారం ఇచ్చి సాగనంపారు.

ఈ మహాసభ విస్పష్టమైన సామ్రాజ్యవాదవ్యతిరేక వైఖరి ప్రదర్శించింది.

మహాసభ ముగిసిన మర్నాడే చేరిన మేము, అందులో పాల్గొన్నవారిని చిన్న కాఫీహోటలులో కలుసుకో గలిగాము. మహాసభకు వచ్చినవారిలో నెరిసినగడ్డాలూ తెల్లతలపాగాలూ గల వృద్ధులూ, రైతు కుటుంబాలకు చెందిన బక్కకుర్రాళ్లూ కూడా ఉన్నారు. చాలామందికి పాదరక్షలుకూడా లేవు. పాకిస్తానురచయితల సంఘనాయకుడు అహమ్మద్ నదీమ్ కాస్మీ మొదలుకొని వారందరూ సోవియట్ రచయితలకు గొప్ప స్వాగతం ఇచ్చారు. మా నాయకుడు నికొలాయ్, తిఖొనోవ్ సోవియట్ రచయితలందరి తరఫున వారికి అభివాదనం చేశాడు. అయిదుగురు కర్షకకవులు రాసినవ్యంగ్యగీతం ఒకటిపాడారు. ఈగీతం మరపురానిది. దాని తాత్పర్యమేమంటే, కమ్యూనిజం వ్యాప్తి అవుతున్నదని భయపడి కొందరు పాకిస్తాను పెట్టుబడిదార్లు అమెరికా సామ్రాజ్యవాదులను సహాయం అర్థించగా, చైనాలో తమకు చాలినంత శాస్తి జరిగింది చాలునని వారు చెబుతారు.

తిఖొనోవ్ మాస్కో సిగిరెట్ల పెట్టె తీసి అందరికీ పంచుతుండగా ఒక కుర్రవాడు ఆత్రంగల కళ్లతో పెట్టెమీది క్రెమ్లిన్ బొమ్మకేసి చూశాడు. తిఖొనోవ్ ఆ పెట్టెను అతని కిచ్చేశాడు. ఆ కుర్రవాడు క్రెమ్లిన్ బొమ్మ చూపించి చిన్నగొంతుతో "స్టాలిన్!" అన్నాడు.

అతను సిగిరెట్టు తీసుకోకుండానే పెట్టె జేబులో పెట్టేసుకుని, "ఇది ఇంటికి పట్టుకుపోయి నా మిత్రులకు స్టాలిన్ ఉండే చోటు చూపుతాను," అన్నాడు.

పెషావర్, బలూచిస్తాన్ల ప్రతినిధులనూ, పంజాబు కార్మికులనూ, హైదరాబాదు (సింధు) కర్షకులనూ మాకు వేరు వేరుగా అహమ్మద్ నదీమ్ కాస్మీ పరి

నేపాల్ మహారాజాధిరాజు పునః ప్రతిష్ఠాపన

★

నేపాల్ సింహాసనాన్ని మహారాజాధిరాజు త్రిభువన వీరవిక్రమసింగ్ తిరిగి, పొందాడంటే, అది భారతప్రభుత్వ రాజనీతికి అఖండవిజయమని భావించవచ్చును. టిబెట్ లోనూ, నేపాల్ లోనూ ఆరంభంలో యుద్ధం సంభవించినా, చివరికి ఉభయదేశాల సమస్యలూ శాంతియుతంగా పరిష్కరించుకునే అవకాశం లభించడానికి, భారతప్రభుత్వకృషి కారణం. నేపాల్ ప్రధానమంత్రి (మహారాజు) మోహన్ షంషేర్ జంగ్ బహదూర్ పట్టుదల విడిచి దిగివచ్చాడు. మహారాజాధిరాజు సంసారంతో సహా పరారి అయినప్పుడు సింహాసనమెక్కించిన రెండేళ్ల పసిబాలుని దించేశాడు. నేపాల్ పరిపాలనలో కాంగ్రెస్ ప్రతినిధులకు తావివ్వడానికి అంగీకరించాడు. రాజ్యాంగవిధాన నిర్ణయానికిగాను 1952 లో రాజ్యాంగ పరిషత్తునొకదానిని ఎన్నికలద్వారా ఏర్పాటు చెయ్యడానికి అంగీకరించాడు. కారాగారంలో బంధించిన రాజకీయ నేరస్థుల్ని విడుదలచెయ్యడానికి ఒప్పుకున్నాడు. అన్యదేశాలలో మంత్రివర్గాల మాదిరిగానే నేపాల్ మంత్రివర్గం కూడా సమిష్టిబాధ్యతతో నిర్వహిస్తుంది.

అంటే నేపాల్ లో ప్రజాసంస్థల పోరాటం ఇకమీదట ఎన్నికలలో, శాసనబద్ధంగా నడుస్తుందన్నమాట.

ఈ విధంగా అన్నివర్గాల మధ్యనూ సమాధానం కుదరడానికి భారతప్రభుత్వకృషే ప్రధానకారణం. స్వయంగా పండిట్ నెహ్రూ ఆధ్వర్యంక్రింద రాయబారాలు జరిగాయి.

నేపాల్ స్వతంత్ర దేశమేఅయినప్పటికీ, ఉత్తరాన సరిహద్దుల సంరక్షణసమస్య దృష్ట్యా నేపాల్ లో శాంతి సుస్థాపితం కావడం భారతదేశానికి కూడా అవసరమయింది. అందువల్లనే పండిట్ నెహ్రూ నేపాల్ వ్యవహారాల్లో జోక్యం చేసుకోవలసి వచ్చింది. అయితే భారతప్రభుత్వానికి నేపాల్ పై దురాశ ఉందని కాని, జోక్యం అనుచితమని కాని నేపాల్ ప్రజలెవ్వరూ భావించలేదు. కారణం పండిట్ నెహ్రూ ధర్మబద్ధమైన రాజనీతిపట్ల నేపాల్ ప్రజలకు కల విశ్వాసమే. పండిట్ నెహ్రూ పట్ల ప్రజాసంస్థలకు, మహారాజాధిరాజుకు కూడా ఉన్న విశ్వాసం వల్లనే బ్రిటన్ అమెరికాల తంత్రాలు కొనసాగలేదు.

ప్రస్తుత సంస్కరణలు నేపాల్ ప్రజల స్వాతంత్ర్య సమరంలో ముఖ్యఘట్టం. అయితే ఇంకా ఇది పూర్తి కావలసి ఉంది. దాదాపు ఒక శతాబ్దంగా రాణాలు చలాయిస్తున్న నిరంకుశాధికారానికి, ఇప్పటికి స్వస్తి చెప్పబడింది. రాణాజంగ్ బహదూర్ మహారాజు వద్ద సర్వాధికారానికి సన్నదు తీసుకున్నది 1856 లో. దేశ సంపదంతా రాణావంశాలవారు పంచుకునేవారు. తమ విశేషాధికారాల్ని, భాగ్యాన్ని కాపాడుకోడానికి రాణాలకు నిరంకుశపరిపాలన అవసరమయింది. ప్రపంచమంతటా అనేక యుద్ధాలలో మహావీరులని కీర్తి గడించుకొన్న గూర్ఖాలకు గాంధీమహాత్ముని అహింసాత్మక సంగ్రామం వెలుగుచూపింది.

నేపాల్ ప్రజోద్యమం 1927 లో డెహరాడూన్ లో ప్రచండ గూర్ఖాసంస్థ ఆధ్వర్యంక్రింద ప్రారంభమయింది. తరవాత ఎనిమిదేళ్లకు నేపాళదేశంలో నేపాళ ప్రజాపరిషత్ స్థాపించబడింది. అయితే పరిషదుద్యమానికి ద్వితీయ ప్రపంచ సంగ్రామం అంతరాయమయింది. కాని సంగ్రామకాలంలో నేపాల్ ప్రజల రాజకీయోద్యమాలకు బలం చేకూరింది. 1946 మార్చిలో జనరల్ యుద్ధ షంషేర్ జంగ్ బహదూర్ రాణామృతిచెందగానే, జనరల్ పద్మ షంషేర్ జంగ్ బహదూర్ రాణా ప్రధానమంత్రి అయినాడు. ఆ సంవత్సరమే శ్రీ బిశ్వేశ్వర ప్రసాద్ కోయిరాలా ఆధ్వర్యంక్రింద కలకత్తాలో నేషనల్ కాంగ్రెస్ స్థాపించబడింది. రాజ్యాంగ సంస్కరణల నిమిత్తం వెంటనే నేపాల్ లో సత్యాగ్రహం ప్రారంభమయింది. కోయిరాలా అరెస్టయినాడు. అప్పుడు డి. యాల్. రెగ్మి నేషనల్ కాంగ్రెస్ అధ్యక్షుడైనాడు. సత్యాగ్రహాన్ని ప్రభుత్వం క్రూరంగా అణిచివేసింది. కోయిరాలా విడుదల కాగానే, కాంగ్రెస్ లో చీలికలు ఏర్పడినాయి. ఒక పక్షం సత్యాగ్రహం కొనసాగించాలనీ, ఒకపక్షం ప్రభుత్వంతో రాయబారాలు జరిపి రాజకీయ సంస్కరణలు సాధించాలనీ వాదించాయి. సత్యాగ్రహం విఫలంకావడానికి కాంగ్రెస్ లో చీలికలు కూడా కొంత కారణం. ఒక పక్షం రహస్యంగా నేపాల్ లో ఉద్యమం కొనసాగించింది. ప్రధానమంత్రి పద్మ షంషేర్ జంగ్, కోయిరాలాను అరెస్టు చేయించి కొన్ని రాజకీయ సంస్కరణల్ని ప్రవేశపెట్టగలడని ప్రకటించాడు. 1948 ఫిబ్రవరిలో ప్రకటించబడిన ఈ సంస్కరణలప్రకారం ప్రజలకు ప్రాథమిక స్వత్వాలు ఇవ్వబడ్డాయి. అయితే క్రియలోకి వచ్చేసరికి ఏ స్వత్వాలనూ ప్రజలనుభవించలేదు. సార్వజనీనమైన ఎన్నికలు, పంచాయతీల స్థాపన, రాజకీయబందీల విడుదల మొదలైనవి వాగ్దానం చేశారు. కొందర్ని నియమించీ, కొందర్ని ఎన్నికలద్వారా తెచ్చి శాసనసభలు నిర్మించగలరన్నారు. మంత్రివర్గంలోకి ఎన్నుకోబడినవారిలోకూడా కొందరిని తీసుకోగలరన్నారు.

ఈ సంస్కరణల్ని గురించి నేపాల్ కాంగ్రెస్ కలకత్తాలో చర్చించిన సమయంలోనే పద్మషంషేర్ జంగ్ రాజీనామా నిచ్చాడు. వాస్తవానికి రాణావంశాల ఒత్తిడివల్ల అతను పదచ్యుతుడైనాడు. 1948 సెప్టెంబర్ లో జనరల్ మోహన్ షంషేర్ జంగ్ బహదూర్ రాణా ప్రధానమంత్రైనాడు. దేశాన్ని పారిశ్రామికంగా వృద్ధిపరచడానికి, వ్యవసాయిక సంస్కరణలు ప్రవేశపెట్టడానికి, విద్యుచ్ఛక్తి ఉత్పత్తికి అంతకుముందే పద్మ షంషేర్ జంగ్ ప్రకటించిన ప్రణాళికల్ని, అమెరికన్, బ్రిటిష్ నిపుణుల సహాయంతో అమలు జరపాలని ప్రయత్నించారు. కాని ప్రజలవద్ద పన్నులరూపంలో వసూలు చేసిన ధనాన్ని పంచుకోడానికి చాలక రాణా

చయం చేశాడు. ఒకరి తరవాత ఒకరు ప్రతినిధులు లేచి నిలబడ్డారు. ఒక్కొక్కరి వెనకా ఉన్న సామాన్యప్రజలను - సన్నగా, పొడుగ్గా, సరిఅయిన దుస్తులు లేకుండా, అరక్షితపాదాలుగలవాళ్ళనుమే మూహించుకోగలిగాము. వీ రందరూ శాంతి సౌఖ్య స్వాతంత్ర్యాలకొరకు పోరాడటానికి సిద్ధంగా ఉన్నారు.

వారు మాతో కరస్పర్శచేస్తూ "స్టాలిన్," "మాస్కో" అనే మాటలు ఉచ్చరించారు. ఆ సమయంలో వారూ, మేమూ ఒకే భాష మాట్లాడాం. పాకిస్తానులోని శ్రామికులకు జీవితాలు కైంకర్యం చేసిన వీరు తమ భావాలను ఈ విధంగా ప్రకటించారు.

(ఇంకా ఉంది)

★

వంశాలమధ్య తగవులు పడుతుండగా, ఈ ప్రణాళికల్ని అమలు జరపడానికి ధన మెక్కడిది?

బ్రిటన్ ప్రోద్బలంపైన నేపాల్ 1949 లో ఐక్యరాజ్యసమితి సభ్యత్వానికి ప్రయత్నించింది. కాని సోవియట్ రష్యా వీటోవల్ల నిరాకరించబడింది.

రాణాల ప్రణాళికలుగాని సంస్కరణల ప్రతిపాదనలుగాని కాంగ్రెస్‌ను తృప్తిపరచలేదు. నిరంకుశాధికారానికి స్వస్తిచెప్పి, ప్రజల జీవనసదుపాయాల్ని వృద్ధిపరచాలంటే, ఈ సంస్కరణలవల్ల ప్రయోజనం లేదని గ్రహించి, కాంగ్రెస్ ఉద్యమాన్ని కొనసాగించడానికే నిర్ణయించింది.

ఈమారు ఉద్యమంనిమిత్తం వివిధ సంస్థలు కాంగ్రెస్‌లో చేరాయి. భారతదేశానికి కాంగ్రెస్ ఆధ్వర్యక్రింద స్వాతంత్ర్యం లభించడంతో, నేపాల్ కాంగ్రెస్ ఉద్యమం నేపాల్ ప్రజల్లో బలపడింది. మైత్రికా ప్రసాద్ కోయిరాలా కాంగ్రెస్‌కి అధ్యక్షు డైనాడు.

బ్రిటిష్‌పరిపాలన ఉన్నంతకాలం నేపాల్ విదేశాంగ వ్యవహారాలు బ్రిటిష్ ప్రభుత్వం చెప్పుచేతల్లో ఉండేవి. భారతదేశానికి స్వాతంత్ర్యం లభించగానే, నేపాల్ సర్వస్వతంత్రమయింది. భారతదేశంలోని బ్రిటిష్ హైకమీషనర్, అమెరికన్ రాయబారులు నేపాల్‌లో రాయబారులుగా నియమితులైనారు. బ్రిటన్ అమెరికాలతో నేపాల్ మైత్రిఒడంబడికలు చేసుకుంది. ఒడంబడిక అనంతరం బ్రిటన్ మరింత చురుకుగా గూర్ఖాలను తన సైనికదళాలలోకి తీసుకోడం ఆరంభించింది.

తూర్పు టిబెట్‌పైకి చీనాసేనలు దండయాత్ర ప్రారంభించగానే నేపాల్‌లో సంచలనం బయలుదేరింది. తరతరాలుగా మహారాజాధిరాజులకూ ప్రధానమంత్రులకూ మధ్య కల వైరాలు విషమించాయి. ఉత్తరాన కమ్యూనిస్టుల ప్రభావం వృద్ధి అవుతున్నకొద్దీ నేపాల్‌లో శాంతిసంరక్షణగురించి ఉభయులమధ్యనూ అభిప్రాయభేదాలు తీవ్రతరమైనాయి. ప్రజాప్రాతినిధ్య ప్రభుత్వాన్ని స్థాపించి నేపాల్ ఆర్థికసమస్యల్ని పరిష్కరించాలని భారత ప్రభుత్వంఇచ్చిన సలహాను, తన క్షేమం తెలిసిన మహారాజాధిరాజు త్రిభువన వీరవిక్రమ్‌షా సముఖుడైనప్పటికీ, ప్రధానమంత్రి పెడచెవినిపెట్టాడు. ఎట్టి రాజకీయ సంస్కరణలను తావిచ్చినా, ఇప్పుడు రాణాల అధికార ప్రాబల్యం అంతరిస్తుందని మోహన్ షంషేర్ భీతి.

రాజకీయ బందీల విడుదలసమస్యపైన ఇద్దరికీ మధ్య వైరం శృతిమించిపోయిందని కొందరంటారు. ఏమైనప్పటికీ మహారాజు నేపాల్ కాంగ్రెస్‌కు మద్దతిస్తున్నాడనీ, కాంగ్రెస్ ఆధారంతో రాణాల అధికారాన్ని కూలదోయ్యడానికి మహారాజు యత్నిస్తున్నాడనీ ప్రధానమంత్రి అనుమానించాడు.

అందువల్లనే మహారాజాధిరాజుపైన దేశద్రోహం (ఇది రాజద్రోహం కాదు రాణాల రాజ్యంపట్ల ద్రోహం) ఆరోపించడానికి రాణా వెను దియ్యలేదు. ప్రధానమంత్రినీ, సర్వసైన్యాధిపతినీ హత్య చెయ్యడానికిజరిగిన కుట్రఒకటి బైడపడిందని ప్రభుత్వం ప్రకటించింది. ఈ కుట్రలో నేపాల్ కాంగ్రెస్ ముఖ్యంగా ఉన్నదని ఆరోపించబడింది. ఈ ప్రకటన వెలువడగానే అనేకమంది నాయకులు అరెస్టయినారు. మహారాజాధిరాజును కాపాడే భారం ప్రభుత్వంపైన ఉంచని చెప్తూ రాజాంతఃపురం చుట్టూ సైనికుల కాపలా ఉంచాడు. ఈ సంరక్షణకి అర్థం నిర్బంధమని తెలుసుకున్న మహారాజాధిరాజు కుటుంబంతో సహా భారత రాయబారకార్యాలయానికి పారిపోయి తలదాచుకున్నాడు. తరవాత భారతప్రభుత్వం అభ్యర్థనపైన రాజకుటుంబాన్ని ఢిల్లీకి రానిచ్చారు. వెంటనే కీలుబొమ్మ పార్లమెంటు సమావేశపరచబడింది. మహారాజాధిరాజు మనుమని సింహాసనం ఎక్కించారు. కాని ఈ పసిరాజును భారతప్రభుత్వం గుర్తించడానికి నిరాకరించింది. గుర్తించాలని బ్రిటన్ సూచించినప్పటికీ పండిట్ నెహ్రూ నిరాకరించారు.

నేపాల్ కాంగ్రెస్ మహారాజాధిరాజు పక్షాన దండయాత్ర ప్రారంభించింది. బీర్‌గంజ్, బిరాట్‌నగర్ కాంగ్రెస్ సైన్యాలవశమైనాయి. కాని భారతదేశంలోని ప్రభుత్వం కాని, కాంగ్రెస్ కాని, ప్రజలుకాని సహాయం చెయ్యకపోవడంవల్ల నేపాల్ కాంగ్రెస్ సాయుధవిప్లవం వీగిపోయింది. పదిహేనురోజుల్లో బీర్‌గంజ్ తిరిగి ప్రభుత్వసేనల వశమయింది. విప్లవం విఫలమవడానికి ముఖ్యకారణం నేపాల్ సైన్యాలు కలిసిరాకపోవడమే. కాని విప్లవం వీగిపోయినా ప్రజల్లో కలిగిన చైతన్యంవల్ల దేశంలో ఇంక శాంతి అసంభవమని ప్రధానమంత్రికి తెలిసివచ్చింది. తరువాత తాను సింహాసన మెక్కించిన పసిరాజును భారతప్రభుత్వం ఆమోదించనంతకాలం బ్రిటన్ అమెరికాలుకూడా గుర్తించవని తెలిసివచ్చింది. నేపాల్ కాంగ్రెస్ విప్లవంలో వీసమైనా సహాయం చెయ్యకపోవడంవల్ల, నేపాల్‌పైన భారతప్రభుత్వానికి ఎట్టి దురాశా లేదని నేపాల్ ప్రజలకి విశ్వాసం కలిగింది. దీనితో ప్రధానమంత్రి భారతప్రభుత్వంతోనూ, మహారాజాధిరాజుతోనూ రాజీకి దిగాడు.

రాయబారాల ఫలితంగా త్రిభువన వీరవిక్రమ్‌షాకు తిరిగి సింహాసనం లభించింది. రాజకీయ సంస్కరణలు ప్రవేశపెట్టడానికీ, రాజకీయబందీలను విడుదలచెయ్యడానికీ రాణా అంగీకరించాడు.

1948 లో పద్మషంషేర్ ప్రకటించిన సంస్కరణలకీ, ప్రస్తుతసంస్కరణలకీ ముఖ్యమైన వ్యత్యాసం మంత్రివర్గ నిర్మాణంలో ఉంది. ఇప్పుడు మొత్తం పదిమంది మంత్రుల మంత్రివర్గంలో అయిదుస్థానాలు రాణావంశస్థులకూ, అయిదుస్థానాలు ప్రజాసంస్థల ప్రతినిధులకూ ఇవ్వడానికి నిర్ణయమయింది. వంశపారంపర్య పుహక్కుతో సర్వాధికారాల ననుభవిస్తున్న రాణాల ప్రాబల్యం ఇప్పటితో అంతం కావచ్చును. ఇది రాజ్యాంగపరిషన్నిర్మాణంలోగా ఏర్పడుతున్న తాత్కాలిక మంత్రివర్గం నిర్వహణపైన ఆధారపడి ఉంటుంది. మంత్రివర్గం సమిష్టిబాధ్యతతో వ్యవహరిస్తుంది. ఇదివరలో మంత్రులైనవారు ప్రధానమంత్రికే బాధ్యులు. ఇప్పుడు మంత్రివర్గం మహారాజాధిరాజుతరఫున బాధ్యత వహించాలి.

ఈ మంత్రివర్గం ఒకవిధంగా చూస్తే హైదరాబాద్ మంత్రివర్గం మాదిరిగా కనిపిస్తుంది. హైదరాబాద్‌లో మంత్రివర్గంలో కాంగ్రెస్‌సభ్యులున్నారు, భారతప్రభుత్వంచేత నియమించబడినవారున్నారు. నేపాల్ మంత్రివర్గంలో మూడు ప్రజాసంస్థల ప్రతినిధులు అయిదుగురు, ప్రధానమంత్రి ఎంచినవారు అయిదుగురు ఉంటారు. కాబట్టి సమిష్టిబాధ్యత ఎలా కొనసాగుతుందో తెలియడంకష్టం. ఈ పరిస్థితిని వీలు చేసుకుని ప్రధానమంత్రి తన ప్రాబల్యాన్ని పునరుద్ధరించుకోడానికి యత్నించగల అవకాశం ఉంది. అయితే, ప్రధానమంత్రి ఇంకమీద మహారాజాధిరాజుపైన పెత్తనం చలాయించ లేడు. ప్రధానమంత్రికి 1876 లో ఇవ్వబడిన సన్నదును రద్దుపరిచే కర్తవ్యం రాజ్యాంగపరిషత్తుపైన పడుతుంది. త్వరలోనే నిరంకుశపాలనవిధానానికి స్వస్తి చెప్పగల అవకాశం లభిస్తున్నది.

[సూర్యనారాయణ]

అదీ-ఇదీ

రెండు బెర్లిన్‌లు

గ్రేటర్ బెర్లిన్‌లో మూడింట రెండు వంతుల భాగం పశ్చిమ రాజ్యాల అధీనంలోను, మిగతా భాగం రష్యా ఆక్రమణలోను ఉన్నది. పశ్చిమరాజ్యాల పాలనలో 21,26,000 మందీ, రష్యన్ ఆక్రమణక్రింద 16,00, 000 మందీ ఉన్నారు.

తూర్పు, పశ్చిమ బెర్లిన్‌లను విడదీసే విభజనరేఖ వంకరటింకరగా సందులమధ్యగా, రోడ్ల మధ్యగా పోతుంది.

నగరపరిపాలనలో ప్రతి హంశంలోను వైరుధ్యం, ద్వైవిధ్యం కనిపిస్తుంది. పశ్చిమ బెర్లిన్‌లో పాశ్చాత్యుల "ప్రజాస్వామ్యము," తూర్పు బెర్లిన్‌లో సోవియెట్ "ప్రజాస్వామ్యమూ" అమల్లో ఉన్నాయి.

రెండు రకాల పోలీసుశాఖలు (స్టాపో, (దిగోపో), న్యాయ విధానాలు, విద్యావిధానాలు, ఇన్సూరెన్సులు, బాంకింగ్, ఆరోగ్య, పత్రికా, రేడియో, తంతి, తపాలాసంస్థలు పనిచేస్తున్నాయి. ఈ రెండురకాలవాటికీ ఆదినుంచి తుదివరకూ చుక్కెదురే. అన్నిటికంటే ముఖ్యంగా రెండురకాల ఆర్థిక విధానాలూ, కరెన్సీలు ఉన్నాయి.

తూర్పు 'మార్క్' నాణెంకంటే పశ్చిమ 'మార్క్' నాణెం అయిదారు రెట్లు ఎక్కువ విలువైనది.

పశ్చిమబెర్లిన్ ఆర్థికజీవితం అమెరికా దగ్గా దాక్షిణ్యాలమీద ఆధారపడి వుంది. స్వంత పెట్టుబడివిధానం ముమ్మరంగా సాగుతోంది. అయినా నగరంలో బలిష్ఠమైన ఆర్థిక వ్యవస్థని నిర్మించటం అసాధ్యంగా వుంది. యుద్ధ శిథిలాలను మరమ్మతు చేయిస్తున్నారు. కాని ఈ విధంగా నిరుద్యోగ సమస్యను పరిష్కరించబూనటం కుండేటి కొమ్మును సాధించబోవటం లాంటిదే. $2\frac{1}{2}$ లక్షలకు పైగా నిరుద్యోగజనం పశ్చిమ బెర్లిన్‌లో ఉకలుకలాడుతున్నారు.

బెర్లిన్ చూడవచ్చినవారంతా తూర్పు బెర్లిన్‌కంటె పశ్చిమబెర్లిన్ అభివృద్ధి పొందుతోందని అభిప్రాయపడతారు. కాని విజస్థితి ఇందుకు పూర్తిగా విరుద్ధం. పశ్చిమ బెర్లిన్ ఎంత డాబుగా కనిపిస్తుందో అంత హీనస్థితిలో వుంది. తూర్పు బెర్లిన్ ఎంత పేదగా కనిపిస్తుందో అంత అభివృద్ధి పొందుతోంది. ముఖ్యంగా బెర్లిన్‌లో నాలుగు రోజులు గడిపి పోవటానికి వచ్చే పశ్చిమ రాజకీయవేత్తలంతా ఈ పొరపాటే చేస్తారు. నిజానికి ప్రస్తుతం పశ్చిమబెర్లిన్‌లో జీవనస్థాయి తూర్పు బెర్లిన్‌లో కంటే ఎక్కువగానే వుంది (పశ్చిమ బెర్లిన్‌లోని లక్షలాది నిరుద్యోగుల్ని, ఇతర నిర్ధనుల్ని లెక్క తీసుకోకపోతేనే సుమండీ!) అయినప్పటికీ తూర్పు బెర్లిన్‌లో జీవనస్థాయి క్రమేణా అభివృద్ధిలోకి వస్తూండటం గమనించాలి.

తూర్పు జర్మనీలోని "ప్లాన్" ఆర్థిక వ్యవస్థతో తూర్పు బెర్లిన్‌కు లంకె వుంది. అందుచేత తూర్పు బెర్లిన్‌లో నిరుద్యోగత కనిపించదు. విలాసవస్తువులు ఏమేమి అమ్మవచ్చో, ఏమేమి అమ్మగాదో ప్రభుత్వమే నిర్ణయిస్తుంది. అమ్మబడే వాటి ధరలమీద కంట్రోలు ఉంటుంది. వ్యాపారం ఎక్కువగా సహకార సంఘాలద్వారాను, ప్రభుత్వంద్వారాను జరుగుతుంది. స్వంత పెట్టుబడి విధానంమీద నిషేధం లేదు. కాని, దాన్ని ఎవరూ ప్రోత్సహించటం లేదు.

రెండు బెర్లిన్‌లమధ్య రాకపోకలు నిరాటంకంగా జరుగుతున్నాయి. ప్రత్యేక అనుమతి అక్కర్లేదు. అయినప్పటికీ దొంగ వ్యాపారం సాగకుండా అరికట్టేందుకు తూర్పు బెర్లిన్ పాలకవర్గం ఈ మధ్య సరిహద్దులోని వీధులు, వంతెనలు, సందులు చాలావాటిని మూసేసింది.

రాజకీయంగా నగరవిభజన ఎంత కఠినంగా అమలు జరుగుతున్నప్పటికి, నిత్యజీవితంలో ఈ విభజన ఉన్నట్టే ఎవరికీ అనిపించదు. 62, 000 మందికి పైగా ప్రజలు పశ్చిమ బెర్లిన్‌లో నివసిస్తూ, తూర్పు బెర్లిన్‌లో ఉద్యోగాలు చేసుకుంటూ వుంటారు. దాదాపు 45, 000 మంది తూర్పు బెర్లిన్‌లో వుంటూ పశ్చిమ బెర్లిన్‌లో పనిచేస్తూ వుంటారు.

బస్సులు, రైళ్లు, ట్రాములు మొదలైనవి నగరమంతటా మామూలుగానే సంచరిస్తూ వుంటాయి. అయితే ఒక విచిత్రం జరుగుతుంది. పశ్చిమ బెర్లిన్‌లో ఒకచోట ఒక ట్రామ్ బయల్దేరుతుంది. అందులోని కండక్టరు పశ్చిమ మార్క్ కరెన్సీ తీసుకుని టిక్కెట్లు అమ్ముతాడు. ట్రాము సరిహద్దుకు వచ్చేసరికి ఆ కండక్టరు తన డబ్బుసంచీ, టిక్కెట్టులు తీసుకుని దిగిపోతాడు. అక్కడ తూర్పు బెర్లిన్ కండక్టరు ఎక్కి మిగతా ప్రయాణానికి తూర్పు మార్క్ కరెన్సీ తీసుకుని టిక్కెట్లు అమ్ముతాడు. కండక్టర్లు మారినప్పటికీ, డ్రైవరు మాత్రం ఈ మూలనుంచి ఆ మూలదాకా ఒకడే నడుపుతాడు.

విద్యుచ్ఛక్తి తూర్పు బెర్లిన్‌నుంచి పశ్చిమ బెర్లిన్ కొనుక్కుంటుంది. నీళ్లు, గ్యాస్ మొదలైన నిత్యావసరాల విషయంలో రెండు ప్రాంతాలకూ వ్యాపార ఒడంబడికలు ఉన్నాయి.

ఏ విద్యుచ్ఛక్తి ఖరీదు దగ్గరో తేడా వచ్చేదాకా మామూలు మనిషికి తాను ఒక విభక్త నగరంలో ఉన్నానని జ్ఞాపకంరాదు. దైనందిన జీవితంలో సంఘర్షణకంటే సహకారమే ఎక్కువ. మొత్తంమీద చూస్తే పశ్చిమ బెర్లిన్ నిర్మాణం కృత్రిమమైనది; తన ఆర్థిక వ్యవస్థకు సంబంధించిన పశ్చిమ జర్మనీకి చాలా దూరంగా ఉన్నది. అందుచేత పశ్చిమబెర్లిన్ ఎక్కడ కష్టపడుతుందో అని నానా అవస్థాపడి దానికి సాకర్యాలు చేకూరుస్తూ ఉంటారు.

(లండన్ "టైమ్సు" పత్రికనుండి)

ఐక్యరాజ్యసమితి గుట్టులో

అమెరికా విదేశాంగవిధానం రచించనివారు అమెరికా విదేశాంగశాఖవారు ఐక్యరాజ్యసమితికి అమెరికా ఏజెంటు హోదా ఇచ్చారని ఆక్షేపిస్తున్నారు. ఈ ఆక్షేపణకు ఆధారం లేకపోలేదు. ఐక్యరాజ్య సర్వప్రతినిధిసభలోనూ దానికి అనుబంధంగా ఉన్న భద్రతా

మండలి వగైరా సంస్థలలోనూ అమెరికనులు 180 మందిదాకా ఉన్నారు. అమెరికా తన డాలరు ప్రభావాన్ని పూర్తిగా ఉపయోగించుకుంటున్నది. లాటిన్ అమెరికా ఉపగ్రహ రాజ్యాలేగాక అమెరికా నుంచి మార్షల్ సహాయంపొందే దేశాలు కూడా అమెరికా చెప్పుచేతలలో ఉంటాయి. ఐక్యరాజ్యసమితికి చెందిన అంతర్జాతీయ బాంకూ, ప్రపంచ ద్రవ్యనిధీ వాషింగ్టన్‌లో ఉంచటం అమెరికాకు మరింత బలమయింది. వాటిపై అధ్వర్యం అమెరికాదే. ఐక్యరాజ్యసమితి కార్యాలయం అమెరికాలో ఉండాలని నిర్ణయం కావటంవల్ల అమెరికా తన ప్రతినిధుల ద్వారా ఒత్తిడి తీసుకురావటానికి ఇంకా మంచి అవకాశం చిక్కింది.

ఐక్యరాజ్యసమితిలోని ప్రతినిధి వర్గాల మీదా, కార్యాలయంమీదా అమెరికా వాతావరణం ప్రభావం చాలా హెచ్చు. ఇక్కడ మాట్లాడే ఇంగ్లీషుభాష అమెరికాలో వాడే ప్రత్యేకభాష. అది మరెవరి మాతృభాషా కాదు. ప్రతినిధులు చదివే వార్తా పత్రికల్లోనూ, వినే రేడియో ప్రసంగాల్లోనూ వర్తమాన విషయాలు అమెరికా దృష్టిపథంనుంచి చర్చించబడతాయి. సాంఘిక వాతావరణంలోనూ, ఆటల్లోనూ, చర్చిలలోనూ అమెరికాత్వమే. జినీవాలో నానారాజ్యసమితి భవనంలోలాగ కాక లేక్ సక్సెస్‌లో ఎక్కడచూసినా అమెరికా వాతావరణమే కనిపిస్తుంది - ఎక్కడ చూసినా సోడాషాపులూ, కోకా కోలా ఇచ్చే యంత్రాలూ, లౌడ్ స్పీకర్లూ, పత్రికలమ్మేచోట శృంగార పత్రికలూనూ. కార్లు నడిపేవాళ్లూ, రక్షకభటులూ, ప్రేక్షకులూ, పత్రికా విలేఖరులూ తరుచు అమెరికనులే.

ఈ వాతావరణంలో ఉండి దీని ప్రభావానికి గురికాకుండా ఉండటం సాధ్యం కాదు. న్యూయార్కు మధ్యతరగతిలాగా జీవనం వెళ్లబుచ్చే నిమిత్తమై ప్రతినిధులు ఇతర దేశాలలో అవసరమైనదానికన్న హెచ్చుగా ఖర్చు చేయాలి. మోటారు కారూ, రిఫ్రిజిరేటరూ, మంగుల దుకాణాలూ, టెలివిజనూ జీవితావసరాలై పోతాయి. ఇదంతా వారి జాతీయ సంస్కృతిని నాశనం చేసేస్తుంది. క్రమంగా వారికి న్యూయార్కుపై మమకారం ఏర్పడి ఆ నగరాన్ని వదల బుద్ధి పుట్టదు.

ఐక్యరాజ్యసమితి కార్యాలయంలో కనీసం మూడింట రెండువంతుల ఉద్యోగులు అమెరికనులు. చిల్లర గుమాస్తాలందరూ స్థానికులే. ఉన్నతాధికారులలోకూడా 83 గురు అమెరికనులూ, 82 మంది కామన్వెల్తుకు చెందినవారూ, 76 మంది పశ్చిమ యూరపువారు, ఉత్తర యూరపు దేశాలవారు సుమారు 20 మందీ ఉన్నారు. ఈ ఇరవైమంది కూడా తూర్పు యూరపులో పుట్టినవ్వారే గాని అక్కడి ప్రస్తుత ప్రభుత్వాలకు వారంతా ప్రతినిధులు కారు.

కార్యాలయంలోని అమెరికనులందరూ విధ్వంసకవాదులనటానికి వీలు లేదు. వారిలో న్యూడీల్ వారూ, సోషలిస్టులూ, మితవాదులూ ఉన్నారు. అయితే వీరికి క్రమంగా ఉద్వాసన చెప్పబడుతున్నది.

పరిపాలనాశాఖను నిర్వహించడానికి ఉన్న సహాయకార్యదర్శి స్థానంలో బైరన్ ప్రైస్‌ను పెట్టటంలో ఆంతర్యం ఇదే. ఈయన యుద్ధకాలంలో సెన్సారు అధికారిగా పనిచేసినవాడు. ఉద్యోగస్థులను వేసేదీ, తీసేదీ వారివారి జీతాలూ, హోదాలూ, నిర్ణయించేదీ, వివిధశాఖలు చేసే ఖర్చు మంజూరు చేసేదీ ఈయన శాఖే. ఈయనకింద పనిచేసే ఒక ఉపశాఖకు డైరెక్టరు విషీప్రభుత్వానికి చెందిన ఫ్రెంచివాడు.

ప్రధానకార్యదర్శి, మరొక సహాయ

(41-వ పేజీ చూడండి)

వస్త్రపరిశ్రమ

★

భారత ప్రభుత్వ పరిశ్రమలశాఖా మంత్రి శ్రీహరికృష్ణ మెహతాబ్ గారు మంత్రిపదవి స్వీకరించగానే పారిశ్రామికులసభలో చేసిన ఉపన్యాసాన్ని బట్టి, ఇంక పరిశ్రమలయజమానుల ఆటలు సాగవని కొందరనుకున్నారు. అప్పటికి పంచదారపరిశ్రమల వ్యవహారంలో ప్రభుత్వం అప్రతిష్టపాలయింది. ఎంత జాగ్రత్తగా ఉన్నా, ఎంత కఠిన నియమాలు విధించినా పారిశ్రామికులచేత అనువర్తింప చెయ్యగల సమర్థత ప్రభుత్వానికి లేదని తేలిపోయింది. కొత్త మంత్రిగారు రాగానే ఇది సాగదన్నట్లు మాట్లాడారు.

కాని వస్త్రపరిశ్రమలో జరిగినదాన్ని బట్టి ఈ మంత్రిగారినికూడా పారిశ్రామికులు ఇట్టే బోల్తా కొట్టించారని తేలిపోయింది.

ముడిసరుకు ధర పెరిగిందనీ, కూలి పెరిగిందనీ, మరమ్మతుఖర్చులు, రవాణా ఖర్చులు పెరిగిపోయాయనీ, చెప్తూ ఇంతవరకూ ప్రభుత్వంపైన ఒత్తిడి తెచ్చి పారిశ్రామికులు అనేకసార్లు వస్త్రం అమ్మకపు ధరలు పెంచేశారు. ఇంక ఇంతతో ఆఖరు, ఇంక చస్తే ధర పెరగనివ్వమని మంత్రిగారు ఘట్టిగా చెప్పారు. కాని ఈ మారుకూడా ప్రభుత్వం ధరలు పెంచక తప్పనిసరి వచ్చిపడింది. జనవరి 20 వ తేదీని కొత్త ధరలు ప్రకటించారు. సన్న నూలుగుడ్డ ధర డిశంబరు ధరపైన నూటికి 6 మొదలు 15 వంతులవరకూ పెంచవలసి వచ్చింది. ముతక గుడ్డధర నూటికి పదిన్నరవంతులు పెంచారు. ఇది చాలదని మిల్లువారన్నారు. ప్రభుత్వం ఒప్పుకోలేదు. అందుకుగాను మిల్లు యజమానులు ప్రభుత్వానికి మంచిపాఠం చెప్పాలనుకునా ్ర. 1949 నవంబరులో మిల్లర్లుఉదారబుద్ధితో స్వయంగా నూటికి 4 వంతులు ధర తగ్గించిఉన్నారు. అది ఇప్పుడు మానుకుంటున్నామని చెప్పేసి, ఆప్రకారం ధర తమంతట తామే పెంచేశారు. ఆపైన కొన్ని చోట్ల పత్తిలేదనీ, నూలు లేదనీ మిల్లులు మూసేశారు. కొన్నిచోట్ల తయారుచేసిన వస్త్రాన్ని బేళ్లుకట్టకుండా ఉంచేశారు. కొంత వస్త్రాన్ని రవానా చెయ్యకుండా నిలిపేశారు. దాంతో మార్కెట్లో వస్త్రం తక్కువై బ్లాక్‌మార్కెట్లో ఎక్కువై ఎక్కువ ధరకి అమ్ముడుపోయింది. అంతే. ఈ దెబ్బతో ప్రభుత్వం మూడువారాల్లో మళ్లీ ధరలు పెంచడానికి అంగీకరిస్తూ ప్రకటించింది. ముతకగుడ్డ, ముతకనూలు ధర డిసెంబరుధరలమీద నూటికి 13 మొదలు $17\frac{1}{2}$ వంతులు వరకూ, మధ్యరకంగుడ్డ ధర 9 మొదలు $11\frac{1}{4}$ వంతులూ పెంచారు.

ధరలు అడిగినతరవాత పెంచక వేరే దిక్కు లేదు. ఎందువల్లనంటే మన విదేశ వ్యాపారంలో వస్త్రం విపరీతంగా డాలర్లు, పౌనులు గడించిపెడుతోంది. వస్త్రం ఎగుమతివ్యాపారంలో బ్రిటన్‌ని వెనక్కి నెట్టేసింది మనదేశం. జపాన్‌తో పోటీ చేస్తోంది. 1950 లో 120 కోట్ల గజాలగుడ్డ ఎగుమతి చేసిన జపాన్, ప్రపంచంలోకల్లా వస్త్రపు ఎగుమతివ్యాపారంలో మొట్టమొదటి మెట్టులోఉన్నట్లు ఈమధ్య ప్రకటించుకుంది. అలా కాదు, అగ్రతాంబూలం భారతదేశానిదే నని బొంబాయిలో టెక్స్‌టైల్ కమీషనర్ ఆఫీసులో ఒకరన్నారు. ఇటువంటి అగ్రతాంబూలం కావాలి అనుకుంటే, విదేశవ్యాపారంలో మనదేశం ఇంకా ఇంకా డాలర్లు వగైరా సంపాదించాలంటే, అదంతా మన మిల్లులపైన ఆధారపడిఉంటుంది.

(48-వ పేజీ చూడుడు)



వస్త్రాపహరణం! వస్త్రం ఉత్పత్తి 1949 లో కంటె 1950 లో తగ్గిపోయిందని మంత్రి మెహతాబ్ ప్రకటించారు. 'నేషనల్ హెరాల్డ్'

ధనమూలమిదంజగత్



మ్మా ఒక్క కబళం పెట్టించం డమ్మగారూ! చంటిపిల్లతల్లిని. మూడురోజులై పొట్టకు బుక్కెడు బువ్వ దొరకలేదు. చంటోడు, శోషొచ్చి పడిపోయాడు తల్లీ.' పెట్టిపుట్టిన రాజుతల్లులు పిడికెడు బువ్వ దయచేయండి తల్లీ" అని రెండంతస్థుల మేడముందు నిల్చుని ఒక చంటిపిల్లతల్లి అడుగుతూంది. ఎదురుగా హాల్లో వుయ్యాలబల్లమీద ఆయింటి ఇల్లాలు కూర్చుని ఆరోజే వచ్చిన 'గృహలక్ష్మి' చదువుకుంటూంది. ఉదయం పదిగంటలే అయినా అది వైశాఖమాసం అవటంవల్ల ఆ చెవిగాడ్పు ఈ చెవికి కొట్టుతూంది. ఎంతో అవసరమైన పనివుంటేతప్ప ఎవరూ రోడ్డుమీద నడవడానికి సాహసించడం లేదు.

ఆ యిల్లు ఒక పేరుపొందిన పెద్దవకీలు గారిది. మొదటిభార్యకు పిల్లలు కలగనందున ఆమెను పుట్టింట దిగవిడచి మళ్లీ రెండో పెళ్లి చేసుకున్నాడు. ఈమెకుకూడ ఇంకనూ పిల్లలు పుట్టలేదు. వకీలుగారి రెండోభార్య అన్నపూర్ణ వట్టివేళ్లపరదా వొత్తిగించుకుని అడుక్కుంటూన్న భిక్షుకిదగ్గరకు చరచరా వచ్చి "ఇందాకటినుంచి మాయగోల ఒక్కలాగ చేస్తున్నావు, అడుక్కుందుకు వేళా పాళా లేదూ? పదిగంటలకే నీకోసరం ఎవరు వండి ఒరగబోశారనుకున్నావు? పో, పో దుక్కలాగ వున్నావు. కూలిచేసుకో రాదూ!" అని అంది.

"పురిటికలాడి పదేను దినాలైంది అమ్మగారూ, ఏం కూలిచేయను రాజుతల్లీ. పచ్చిబాలింతరాలికి ఒక పాతవస్త్రం దయచేయించమ్మా. కరుణగల తల్లివి. కడుపు మాడి పోతూంది. మూడురోజులై ఒకమెతుకయినా దొరకలేదు. ఒక రొట్టెముక్కయినా ఇప్పించు తల్లీ" అని ఇక నిల్చోలేక ఆ యువతి కూలబడింది.

"సరి ఇక తిష్టకూడా వేశావూ? నీ కొకమారు చెప్పితే బుద్ధిలేదూ? ఈ రేపను రోజుల్లో నీకెవరు పెట్టుతారనుకున్నావు? ఇక బట్టలు కూడా కావాలి? నాప్రాణం అట్టే విసిగించక ఇంకొకచోటికి పో!" అని గృహిణి గద్దించింది.

"మీబోటి ధర్మతల్లులే ఇలాగంటే ఎలాగ తల్లీ? ప్రొద్దుటినుంచి తిరుగుతున్నాను, అందరూ పొమ్మన్నవారే.

ఏ తల్లికీ నామీద దయ కలుగలేదు. నాలిక పిడచగట్టిపోతూంది. కాస్త గంజినీళ్ళు పోయించు తల్లీ."

"ఏం ఒక్కమారు చెప్పితే నీకు కాదూ? పోతావా, పోవా? శనిగ్రహంలాగ పట్టుకున్నావు. బంట్రోతును పిలిచి గెంటించాలా?"

"బిడ్డలగల తల్లివి, చంటోడిమీదయినా దయవుంచి ఏమన్నా పెట్టు తల్లీ. మీబోటి అన్నపూర్ణ తల్లులు కనికరించకపోతే మే మెట్లాగ బతకాలమ్మా?"

'బిడ్డలుగలతల్లి' అని భిక్షుకి అన్నమాట అన్నపూర్ణకు చురుక్కున తగిలింది.

"నీబోటి దరిద్రురాలికి పిల్లలుకూడా ఎందుకూ? బతకలేకపోతే ఏ మోటారుక్రిందయినా పడి చావు." అనేసి, గిరుక్కున మళ్ళి, ధణాలున హాలుతలుపు బిడాయించింది. కోర్టులు మూసేయుటచే తీరుబాటుగా ఆఫీసురూములో కూర్చున్న వకీలుగారు ఈ సంభాషణంతా విన్నారు. 'మలి పెండ్లాము మామిడిపండన్నట్లు' రెండో భార్యను ఏమనలేక తన మనస్సు ఎంత బాధపడుతున్నా వూరుకున్నారు. కాని మనస్సులో చాలా జాలికలిగింది. లేచి భార్యకు శబ్దం వినబడనంత నెమ్మదిగా తన బీరువా తాళం తీయడంమొదలుపెట్టుతూండగా. ఎలాగ గ్రహించిందోకాని అన్నపూర్ణ గబగబ లేచి వెళ్ళి, "ఏంకావాలి మీకు? బీరువాతాళం ఎందుకు తీశారు?" అని పెనిమిటిని నిలవదీసి అడిగింది.

దాని కాయన తెలతెలపోతూ "ఆఁ ఏమీ లేదు. పాపం ఆ ముష్టిదాని ఒంటి మీద బొత్తిగా బట్ట లేదే! పాతధోవతి ఏమయినా వుందేమో చూచి పారేద్దామని తీశాను. దాన్నిచూస్తే జాలి వేస్తూంది," అని భార్యకు సమాధానం చెప్పేడు.

"బాగానే వుంది. ఇలాగ ధర్మాలుచేస్తే మనం కాపురంచేసినట్లే! గొప్ప ధర్మదాతలు బైలుదేరేరు. చాల్చాలు. ఈ ముష్టివాళ్ళసంగతి మీకు తెలియదు. ఇలాగ బట్టలు తీసుకుంటారు. అలాగ పక్కకు వెళ్ళి అమ్మేస్తారు. ఇంతకూ వీళ్ళకిస్తే పుణ్యమా పురుషార్థమా? ఇంక తమరు బీరువా తాళాలు వేసేసి తాళాలు నాకిచ్చెయ్యండి."

ఇక భార్యమాటకు ఎదురుచెప్పేశక్తి లేక ఆయన 'అర్థం ప్రాణం ఆచార్యాధీనం' అన్నట్లు తాళాలు సతీమణిచేతి కిచ్చేశాడు. కాని, 'ఏ మోటారుక్రిందయినా పడి చావు' అని భార్య అన్నమాట చెవులో మారుమోగుతోంది.

చూచి చూచి ప్రాణం విసికి భిక్షుకి "ఏమి కర్మం చేసుకున్నావు చిట్టితండ్రీ. గుక్కెడు పాలయినా నీ కివ్వలేని నాలాంటి దరిద్రురాలి కడుపున ఎందుకు పుట్టినావు నాయనా. ఆ యిల్లాలు చెప్పినట్లు ఏ మోటారుకిందయినా పడి చస్తేనో? అమ్మయ్యో! నా బుజ్జినాన్న గతేం కాను! నా బంగారుకొండను ఎవరు చూస్తారు?" అని గుండెల కద్దుకొని తడి ఆరిపోయిన పెదవులతో ముద్దుపెట్టుకుంది. పిల్లాడి ఆకలి బాధ చూస్తే ఆమె కళ్ళల్లో నీరు కాలవలై కారసాగింది. ఆమె గేటుదాటుతుండగా "హరే రామ హరే రామ, రామ రామ హరే హరే" అంటూ ఒక యాయవారపు బ్రాహ్మణుడు లోపల ప్రవేశించాడు.

"అమ్మా యీవాళ ద్వాదశి శుక్రవారం. ద్వాదశి పదకొండు గంటలతో వెళ్ళిపోతుంది. ఉత్తర నక్షత్రం. వర్జ్యం సాయంకాలం నాలుగు గంటలనుండి అయిదు గంటలన్నరదాకా వుంది. చతుర్దశి ఏష్యం. పౌర్ణమి ఆదివారం అయింది" అని చెప్పి ఎవరూపలకనందున సీతారామాభ్యాంనమః, అని గట్టిగా కేక పెట్టాడు. "గృహలక్ష్మి"లో శారదలేఖలు చదువుతూన్న అన్నపూర్ణ ఆ కేక విని వులికిపడి, గృహలక్ష్మి పుస్తకాన్ని కిందపెట్టి, వెనక వరండాలోకి వచ్చి, "రండి విస్సన్నశాస్త్రిగారూ, రండి కూర్చోండి," అని పీటతెచ్చి వేసింది. విస్సన్నశాస్త్రి బుజంమీదున్న భారమైన బియ్యపు మూటలు పక్కకు పెట్టి పీటమీద కూర్చుని 'అబ్బ, ఇవాళ ఎంత ఎండగా వుంది' అని అంటూ పై అంగోస్త్రం తీసి విసురుకోడం మొదలుపెట్టేడు. అది చూచి అన్నపూర్ణ విసనకర్ర పట్టుకొచ్చి విసరసాగింది. శాస్త్రులు ఆమెను వారించి, "అమ్మా కొంచెం శుద్ధదాహం ఇప్పించాలి. శ్రీనివాసరావు గారింట్లో సత్యనారాయణవ్రతం చేయించి వచ్చేసరికి ఇంత ఆలస్యమైంది," అన్నాడు.

"అయ్యో, నా మతి మండిపోనూ, మీకు పానకం కలిపివుంచి తెచ్చివ్వడం మరిచిపోయాను." అని వంటమనిషిని పిలిచి, "మర చెంబులో పానకం కలిపిపెట్టేను. అది తెచ్చి శాస్త్రుల గారి కియ్యి," అని చెప్పింది. వంటావిడ మరచెంబునిండా పోసిన పానకం తెచ్చి ఇచ్చింది. శాస్త్రులు ఒక గుక్కలో అంతా పుచ్చేసుకుని, "అమ్మయ్యా, ఇవాళ మీరు నాప్రాణం కాపాడేరు. మీకు కాశీ రామేశ్వర యాత్రాఫలం సిద్ధించింది. నాకంటికి మీరు సాక్షాత్ కాశీ అన్నపూర్ణాదేవిలాగ కనుపడుతూన్నారు. ఇప్పుడెక్కడ చూచినా గుడ్డి కుంటివాళ్లకు ధర్మం చెయ్యాలి అనేవారే గానీ నాబోటి సద్బ్రాహ్మల్లను చూచేవారే లేరు. ఏదో మీబోటి ఉత్తమఇల్లాండ్రు అంటూ వుండబట్టిమాబోటి వాళ్లం నెగ్గుకొస్తూన్నాము. లేకపోతే ఏ పునహా సతారాలకో పోవలసినదే."

"ఆఁ ఎంతమాటన్నారు? మేము చేసేదెంత చంద్రుడికో నూలుపోగు."

"ఉత్తములు అలాగే అంటారు. అమ్మా, ఎండ ఎక్కుతూంది నన్ను పంపిస్తారా?"

"ఆఁ! అలాగే! ఇవాళ ద్వాదశికదూ, మీకు స్వయంపాకం ఇవ్వాలి," అని లోపలికి వెళ్లి పెద్దపళ్ళెంలో రెండు సేర్లు బియ్యం, పావుసేరు పప్పు, రెండు కూరలు, పెరుగు, నెయ్యి మొదలైనవన్నీ, పెట్టి తెచ్చి శాస్త్రులుగారిముందు పెట్టి, నమస్కారము చేసింది. ఇంకొక పళ్ళెంలో పది బంగినపల్లి మామిడిపళ్లు వంటమనిషి తెచ్చిపెట్టింది. ఆ సంబారాలన్నీ చూచి శాస్త్రులు, "ఆహాహా! అన్నపూర్ణమ్మగారి చేతి కెముక లేదు. ఏమి దాతృత్వం! ఏమి యీవి! అమ్మా మీఎదుట మిమ్మల్ని చెప్పరాదు. కాని దైవబ్రాహ్మణభక్తికి మిమ్మల్ని మించినవారు ఇంకొకరు నాకెక్కడా కనపడరు," అని పొగడడం మొదలుపెట్టేసరికి అన్నపూర్ణ వుబ్బితబ్బిబ్బై ముసిముసినవ్వు నవ్వింది.

"అన్నట్లు శాస్త్రులుగారూ మిమ్మల్ని ఒక ప్రశ్న అడగాలనుకుంటున్నాను. మీకు ఎండెక్కుతుందేమో?"

"అయ్యో, అడగండి తల్లీ, అభ్యంతర

మేముంది? ఎప్పుడూ ఎండలో తిరిగేవాళ్లం మాకేం ఎండ? మరేం ఫరవాలేదు. మీరు అడగదలచిన దేదో అడగండి. చెప్పి వెళ్తాను."

"ఏమీ లేదు. ఈ మధ్య మా అమ్మవద్ద నుండి జాబు వచ్చింది. మా వదినెకు పెండ్లయి ఇరవై అయిదేళ్లు అయింది. ఇంత వరకూ పిల్లలు పుట్టలేదు. కనపడ్డ రాతికల్లా మొక్కేరు. ఎన్నో వ్రతాలు చేసేరు. ఇన్నాళ్ళకు దేవుడి దయవల్ల, మీబోటి పెద్దల ఆశీర్వాదఫలంవల్ల మా వదినెకు నెల తప్పిందట. రెండో మాసమట. వంశం నిలబెట్టేందుకు మగపిల్లవాడు పుట్టతాడా? లేదా? ఈ విషయం మీరు పంచాంగం చూసి చెప్పాలి"

"మీ అన్నగారి నక్షత్రం?"

"పూర్వాభాద్ర."

"మీ నక్షత్రం?"

"ఆరుద్ర"

'సరే ఇప్పుడు పదకొండుగంటలైందికదూ,' అని పంచాంగంవిప్పి వేళ్లు ముడిచి లెక్కలుపెట్టి ఆకాశంవేపు చూస్తూ తలఎగరవేశి పదినిముషాలు అయినతర్వాత, "ఒహోహో! అడిగవలశిన ప్రశ్న దివ్యమైన టైములో అడిగేరు. మీ అన్నయ్యగారి నక్షత్రానికి మీరు అడిగినటైముకు టక్కున సరిపోయింది చక్రవర్తిలాంటి కొడుకు పుట్టుతాడు. పుత్రస్థానం మహా గొప్పగా వుంది. కుమారుడు పుట్టిన దగ్గర నుండి మీ అన్నగారికి రాజయోగంవుంది. పట్టిందల్లా బంగారం అవుతుంది. ప్రస్తుతం కొంచెం రోజుల్లో వాహనయోగం కూడా వుంది," అని చెప్పేడు.

'మా అన్నయ్య మోటారు కొంటాడని' అన్నపూర్ణ చాలారోజులబట్టి అందరిదగ్గరా డబ్బా వాయిస్తూంది,) "అలాగా మా అన్నయ్య మోటారుకొనడానికి మద్రాసు వెళ్ళేడుటలేండి," అని వంటమనిషితో "మాదానా, వెంకటమ్మా? శాస్త్రులుగారు ఎంత దాఖలాగా ప్రశ్న చెప్పతారోను," అని అంది. మేనల్లుడు పుడుతాడన్న సంతోషంతో, శాస్త్రులుగారికి తాంబూలములో ఐదు రూపాయల నోటు పెట్టి, "ఇదిగో దక్షిణ తాంబూలం పుచ్చుకోండి," అని అర్పించి మళ్లా నమస్కారం చేసింది.

"అన్నట్టు, అమ్మా, అడగడం మర్చిపోయాను. పెద్దముండావాడిని బొత్తిగా జ్ఞాపకంవుండటంలేదు. మా ఆవిడ ఎన్నడో సత్యనారాయణవ్రతం చేస్తానని మొక్కుకుందిట. రేపు పౌర్ణమినాడు చెయ్యాలి అని అంటూంది. చక్కెర దొరకదే అంటే వినడంలేదు. నాలుగైదుచోట్ల విచారించాను. ఎక్కడా దొరకలేదు. ఇక అన్నపూర్ణమ్మగారే గతి అనుకున్నాను. వ్రతానికి కాస్త చక్కెరదయ చేయించగలరా? మీకు వ్రతం చేసిన పుణ్యం వస్తుంది."

"అయ్యో దానికేమిటి? మొన్న నే మా వారు స్పెషలు కూపనుమీద నాలుగు సేర్లు చక్కెర తెప్పించారు. దైవకార్యానికి లేదంటానా?" అని వెళ్ళి సంచీలో సేరుంపావు చక్కెర పోసి తెచ్చి ఇచ్చి,

"అయిదు పావుసేర్లు ఇచ్చాను, చాలా?" అని శాస్త్రులను అడిగింది.

"చాల కేమిటి తల్లీ, మహా సమృద్ధి. మీరుకాబట్టి ధారాళంగా యిచ్చారు. కాని, ఈ రోజుల్లో ఇలాగ ఎవరిస్తారు? మీలాంటి వుత్తము ఇల్లాండ్రు వుండబట్టే ఈ కలికాలంలో వానలంటూ పడి పంటలు పండుతూ ఉన్నాయి. ఎక్కడ చూచినా కలిప్రభావం మండిపోతూన్నది, వర్ణాశ్రమధర్మమన్న మాటే లేదు."

"నాకు ప్రసాదం తెచ్చిస్తారా?"

"అయ్యో, ఎంతమాటన్నారు! తప్పకుండా ప్రసాదం తెచ్చిఇస్తాను! అంతే కాదు. వచ్చే ఏడాది యీ రోజుల్లో మన లోగిట్లో బాలసారె, వ్రతం చేయించనా? అమ్మా ఇక నేను సెలవు పుచ్చుకుంటాను." అని ఆమె ఇచ్చిన వస్తువులన్నీ మూటలు కట్టుకుందుకు చోటు చాలకపోతే చూచి అన్నపూర్ణ, భర్తయొక్క ధోవతి నడిపాతది తెచ్చి యిచ్చింది. అందులో సామానులన్నీ శాస్త్రులు మూటలు కట్టాడు. అన్నపూర్ణ నౌకరు వెంకటసామిచేత కొన్ని మూటలు శాస్త్రి యింటికి పంపింది. టంగున 12 గంటలు కొట్టేయి.

"ఇదుగో చూడూ, నీ దైవబ్రాహ్మణ సేవ అయిందా ఇక; మనం త్రయోదశి పారణ చేదామా?" అని వకీలుగారు భార్యను అడిగేరు. బాత్ రూములో స్నానంచేస్తూ వకీలుగారు భార్యయొక్క మూఢ నమ్మకాలు గురించి ఎంతో బాధపడ్డారు. కాని, ఒక్క మాటంటే విరుచుకు మీద పడుతుందని ఏమనలేక వూరుకున్నారు.

"అన్నీ మీకు వేళాకోళమే! త్రయోదశి పారణ ఏమిటి నాముఖం?"

"అనగా ద్వాదశి వెళ్లిపోయిందన్నారుగా శాస్త్రుల్లు?"

"సరే రండి. ఇదుగో మీ పట్టుపంచె."

వంటింట్లోకి వెళ్లి భోజనంచేసి వస్తూన్న దంపతులకు 'పోస్టు' అన్న కేక వినపడింది. వెంకటసామి వుత్తరాలు తెచ్చి ఇచ్చాడు. అందులో కొన్ని సెలవు లాఖరులో కోర్టులో దాఖలు చేయవలసిన కేసులనుగురించి క్లయింట్సు వ్రాసినవి. అవి అన్నీ పక్కకు పెట్టి ఒక కార్డు తీసి చదివాడు వకీలు.

"వుత్తరం ఎవరు వ్రాశారు?"

"మీ అన్నయ్య."

"ఆఁ, ఏమని వ్రాశారు?"

"ఏమీ లేదు. తనూ, మీ వదినె ఈ మధ్య మదరాసు వెళ్లేరుట, అక్కడ పెద్ద డాక్టరు దొరసానికి మీ వదినెను చూపిస్తే కడుపు లేదు ఏమీ లేదు, ఏదో సుస్తీనించి బైట వుండలేదు, ఆపరేషను చెయ్యాలి అని అందట. మోటారు తను అనుకున్న ఖరీదులో కావలసిన మోడల్ దొరకలేదట. అందునించి ఇప్పట్లో మోటారుకొనే ప్రయత్నం విరమించుకున్నాడట. అన్నివిధాలా 'డిసప్పాయింటైనాను,' అని వ్రాశాడు."

"సరి, బాగానే వుంది!" అని అన్నపూర్ణ విశ్వేష్టురాలైంది.

* * * *

కాలచక్రంలో అయిదేళ్లు గిర్రున తిరిగాయి. ఆనాడు ఎచ్చట చూచినా సుప్రసిద్ధ గాయకి గానకోకిల' సూర్యప్రభ సంగీతకచ్చేరిగురించి ముచ్చటించేవారే! ఏగోడలమీద చూచినా పాటకచ్చేరీఎడ్వర్టైజుమెంటు వాల్ పోస్టర్లే, ఊరిలో చాలా హడావుడిగా వుంది. సాయంకాలం అయిదుగంటలకు పాటకచ్చేరీ ఆరంభమవుతుందంటే నాలుగ్గంటలనుండి టౌను హాలులో జనం కిటకిటలాడుతూన్నారు. టిక్కట్లు చాల హెచ్చు ఖరీదులో వుండుటచే ద్రవ్యాభావంచే కొనుక్కోలేని వారు మేడలెక్కి, గోడలెక్కి ఆమెను చూచి అయినా సంతృప్తిపడదామని వేచివున్నారు. సరిగా అయిదు గంటలకు సూర్యప్రభ మోటారు యెక్కివచ్చి స్టేజిమీదకు వచ్చింది. సభానమస్కారము చేసి కూర్చుంది. అంతముందే పక్కవాయిద్యపు వారు సిద్ధంగా వుండుటచే సూర్యప్రభ రాగానే 'వాతాపిగణపతిం భజే' అనే కీర్తనతో కచ్చేరీఆరంభమైంది. సభలో అందరూ కూడా చాలా నిశ్శబ్దంగా వుండి విన్నారు. 'అయిదు సంవత్సరాలలోపు పిల్లలను తీసుకు రాకూడదు' అని ప్రకటించుటచే ఎక్కడా చంటిపిల్లల ఏడ్పులుకాని, గోలకాని లేదు. అన్నపూర్ణ, ఆమెభర్తకూడా వచ్చి ముందరి వరుసకుర్చీలలో కూర్చున్నారు. అన్నపూర్ణకు సూర్యప్రభను ఎక్కడో చూచినట్లుంది. కాని, ఎక్కడచూచిందో అంతు చిక్కలేదు. గాయకురాలుకూడా ఆమెను తేరిపార చూస్తోంది. 'పవమానసుతుడు పట్టు పాదారవిందములకు' అని మంగళంపాడు వరకూ ఒక్కపిట్ట లేవలేదు.

మరునాడు సాయంకాలం సూర్యప్రభ తమఇంటికి వస్తానని కబురుపంపుటచేత అన్నపూర్ణ చాలా హడావుడిగా వుంది. ఇల్లంతా సర్దింది. తాను ముస్తాబై మూడు గంటలకే తయారుగా వుంది. చేయవలసిన ఫలహారాలేమిటో వంటలక్కకు పురమాయించింది. వెంకటసామిని బజారుకు పూవులు తమలపాకులు తెమ్మని పంపింది. నాలుగు గంటలకు సూర్యప్రభ అన్నపూర్ణ ఇంటికి వచ్చింది. అన్నపూర్ణ ఎదురుగా వెళ్లి ఆమెను ఆహ్వానించి తీసుకువచ్చి కుర్చీలో కూర్చోపెట్టింది. కొంచెంసేపు కుశల ప్రశ్నలు అయిన తరువాత

"నేనెవరో మీరు గుర్తుపట్టేరా" అన్నది సూర్యప్రభ.

"ఎక్కడో చూచినట్లుంది, సరిగా గుర్తు రావడంలేదు" అన్నది అన్నపూర్ణ.

ఎక్కడో కాదు అయిదేళ్ల క్రితం మీ గుమ్మంలో ఆడుక్కుందుకు వచ్చేను. శోషొచ్చి పడిపోతున్నాను, గుక్కెడు గంజినీళ్లు పొయ్యమంటే మీరు నిరాకరించి 'మోటారుక్రింద పడి చావు' అని అన్నారు. అర్ధగంటసేపు మీ వాకిట్లో కూర్చుని కూర్చుని ప్రాణం విసిగి లేచి వెళ్ళేను. మీ రన్నమాట తప్ప నా చెవికి ఏ శబ్దం వినబడడంలేదు. పరధ్యానంగా రోడ్డుమీద నడుస్తూన్నాను. ఇంతలో నా ప్రక్కనుంచి ఒక మోటారు దూసుకుపోయింది. నేను క్రిందపడిపోయాను. నా చేతిమీదనుంచి మోటారు వెళ్లిపోయింది. మీరు ఏ ముహూర్తాన అన్నారోకాని ఆ మాటప్రకారం మోటారుక్రింద పడ్డాను. అయితే ఇంకా భూమిమీద నూకలుండబట్టి బ్రతికాను. మోటారులోవున్న ధర్మరాజు నన్ను నా ఖర్మానికి వదిలేయక మోటారులో ధర్మాసుపత్రికి తీసుకు వెళ్లేరు. అక్కడ నాలుగురోజుల తరువాత నాకు స్పృహ వచ్చింది. నెల్లాళ్లకు నా చెయ్యిమానింది. ఒకనాడు డాక్టరు దొరసానమ్మ నన్ను పిలిచి 'ఇక నీవు పూర్తిగా ఆరోగ్యవంతురాలివైనావు. నీవు నీయింటికి పోవచ్చును. కాని కుడిచేతితోమాత్రం బలువైన పనులు ఇంకా నెలదాకా చెయ్యరాదు,' అని చెప్పింది.

"మళ్లీ ఆ దుర్భర దారిద్ర్యం, ఆ శిశుం అడుక్కోవడం, ఆ చింకిరిగుడిసె, ఆ శిశువు మూలుడు జ్ఞాపకానికి వచ్చింది. ఈ నెల్లాళ్లు పాలివ్వకపోవుటచే పాలెండిపోయినాయి. ఇన్ని గంజినీళ్లు పోయని తల్లులు పాలు పోస్తారా? నేను పస్తు లుండగలను కాని నా చిట్టిబాబు ఆకలికి ఏడుస్తూంటే నేను చూచి ఎల్లా సహించను? ఈ విషయం నా మనస్సుకు తట్టగానే నా కళ్లంట నీళ్లు కాలువలు గట్టాయి. నా స్థితిచూచి జాలిపడి దొరసానమ్మ నా పరిస్థితిఅంతా ఆదరంగా విని చాలా విచారించింది.

"నేనేమీ చెయ్యలేను. కాని మా అక్క మద్రాసులో కాలేజీప్రిన్సిపాల్ గా ఉంది.

ఆమెదగ్గరకు నిన్ను పంపుతాను. ఆమె ఏదయినా నీకు దోవ చూపెట్టుతుంది.' దొరసానమ్మమాటలు వింటే నామీద అమృతవర్షం కురిసినట్లయింది. ఇంతవరకూ నన్ను ఆవిధంగా ఆదరించి మాట్లాడినవారే లేరు. అందరూ మా రానాడు చీదరించుకున్నట్టు చీదరించుకొన్నవారే. ఆమె చెప్పినమాటకు సమ్మతించి ఒక్కమారు నా గుడిసెదగ్గరకువెళ్లి దగ్గు ఆయాసంతో బాధపడుతూన్న నా పెనిమిటిని చూచివస్తానని చెప్పి వెళ్లినాను. నా గుడిసె ఖాళీగా వుంది. ఎవరి నడిగినా నాభర్త ఏమైనాడో ఎవరూ చెప్పలేదు. కొంచెంసేపు ఏడ్చి చేసే దేమీలేక దొరసానమ్మదగ్గరకు వెళ్లిపోయినాను. ఆ ధర్మతల్లి నన్ను ఓదార్చి నాకొక జత చీరలు ఖర్చులకు ముప్ఫయి రూపాయి లిచ్చి అక్క అడ్రసు రాసిచ్చి నన్ను రైలెక్కించింది. ఆ తల్లికి నా చర్మంతో చెప్పులు కుట్టిచ్చినా నేను ఋణం తీర్చుకోలేను. వివరంగా 'పత్రా' రాసి ఇవ్వడంచేత మద్రాసులో దొరసానమ్మ అక్కగార్ని సులభంగానే కనుక్కున్నాను.

ఆమె ఈమెకన్నా కూడా చాలా మంచివారు. నన్ను ఎంతో ఆదరించి నాకోసరం ఎంతమంది దగ్గరకో వెళ్లి చివరకు నన్ను సేవాసదనంలో ప్రవేశపెట్టారు. రెండేళ్లల్లో నేను థర్డుఫారం పరీక్ష పాసయినాను. సంగీతంలో హైయర్ పరీక్ష పాసయి స్వంతంగా మరి ఒక సంవత్సరం బాగా కృషిచేశాను. సంగీతపరిషత్ సభవారు నాపాట విని నాకు 'గానకోకిల' అని బిరు దిచ్చారు. ఎక్కడచూచినా మద్రాసు ప్రాంతంలో నాపేరే చెప్పుకుంటూన్నారు. నాకు ఒక్కొక్క కచేరికి అయిదేసి, ఆరేసి, వందలు వస్తూంటాయి. గ్రుక్కెడు పాలకు గతిలేని నా కొడుకు వందల రూపాయల విలువగల ఆటసామానలతో ఆడుకుంటూన్నాడు. నా జీవితంలో రెండు ఆదర్శాలు పెట్టుకొన్నాను. ఒకటి నా చిట్టితండ్రికి మంచి ఆస్తి నిలవచేసివుంచాలి. రెండోది నా మొదటిస్థితిలో వున్న సోదర, సోదరీమణులకు నాకు శక్తివున్నంతలో సహాయం చేయాలి. వారానికి మూడురోజులు ఎంతమంది వచ్చినా లేదనకుండా అన్నదానం చేయిస్తాను. ఆరేసి నెలలకు ఆడవాళ్లకు జత చీరలు. మొగవాళ్లకు జత పంచెలు ఇస్తాను. ప్రతిచలికాలంలో ప్రతి ఒక్కరికి ఒక్కొక్క కంబళి దానంచేయిస్తాను. ప్రతివారూ బీద, గొప్పఅనే భేదంలేకుండా నన్ను పొగిడేవారే. ప్రపంచంలో అందరి ఆదరంపొంద గలుగుతున్నాను. ప్రపంచంలో డబ్బును మించిన వస్తువు మరొకటి లేదు. అందుకేపెద్దలు 'ధనమూలమిదం జగత్' అని అన్నారు. రానాడు నన్ను మీ అవిధంగా కసిరికొట్టకుండా ఇన్ని గంజినీళ్లు పోసి వుంటే నాలో ఈమార్పు రాకపోవును. నూరిని నూరిగానే వుండివుందును. సూర్యప్రభగా మారి గాయకురాలుగా మీ కంటి ఎదుటకు వచ్చివుండను. ఆనాడు మీరు నన్ను ఆవిధంగా పొమ్మన్నందున నేనీ ఔన్నత్యాన్ని పొందగలిగాను. దీనికి ప్రథమకారకులు మీరే. నిన్న కచ్చేరిలోనే మిమ్మల్ని గుర్తుపట్టేను, నా కథ మీకు వినిపించుదామని కుతూహలం కలిగి ఇవాళ మీ ఇంటికి వచ్చేను. అమ్మా! చాలా ఆలస్యమైంది. ఇక నేను వెళ్లుతాను. మీ అమూల్యమైన కాలాన్ని పాడుచేసినందుకు నన్ను క్షమించండి" అని చెప్పి సూర్యప్రభ లేవబోయింది.

అన్నపూర్ణ నిశ్చేష్టురాలై కథంతా వింది. అవమానంతో కుంగిపోయింది. తానుచేసిన పనికి, అన్నమాటలకు తనలో తను ఎంతో సిగ్గుపడింది. ఎంతయినా పశ్చాత్తాపపడింది. తలఎత్తి చూడలేక చూడలేక సూర్యప్రభకేసి చూచి, "జరిగిపోయినదానికి క్షమించండి. కొంచెం ఫలహారం, టీ పుచ్చుకుని మరీ వెళ్లాలి," అంది.

"ఎందుకమ్మా, నాకెప్పు డవసరమని నీ గుమ్మంముందుకు వచ్చానో అప్పుడిన్ని గంజినీళ్లయినా పోయించావు కావు. ఇప్పుడేమీ నా కవసరం లేదు, ఇకమీదయినా వాకిట్లోకి వచ్చిన బిచ్చగాళ్లనుకసిరి కొట్టక నీకు కలిగినంతలో వాళ్లకుపెట్టి ఆదరించు. 'మానవసేవే మాధవసేవ' అన్న వాక్యం మరువవద్దు." అనేసి సూర్యప్రభ మోటారెక్కి వెళ్లిపోయింది.

అసలే అవమానంతో బాధపడుతూన్న అన్నపూర్ణకు సూర్యప్రభమాటలు మరింత బాధించాయి. ఆమె వెళ్లినదిక్కుకు శూన్యంగా చూస్తూ నిల్చుంది అన్నపూర్ణ ★

ఇద్దరు స్నేహితులు ఒకనాటకానికి వెళ్లారు. వారిలో ఒకడు వివాహితుడు, మరొకడు ఇంకా బ్రహ్మచారి.

"హీరో వేసినవాడు హీరోయిన్ మీద తనకి గల ప్రేమని చాలా బాగా ప్రదర్శిస్తున్నాడని మెచ్చుకున్నాడు వివాహితుడు.

"అవును. కాని నీకు తెలుసోలేదో, ఆ హీరో, హీరోయిన్‌లు భార్యాభర్తలే. వాళ్లకి పెళ్లయి ఎనిమిదేళ్లయింది," అన్నాడు బ్రహ్మచారి.

"నిజంగా? వాళ్లిద్దరూ భార్యాభర్తలా? అబ్బ! ఏం గొప్ప యాక్టరోయ్ ఆ హీరో వేసినవాడు?" అని ఆశ్చర్య పడ్డాడు వివాహితుడు.

అసలు విషయం

"ఈ నూటపదహార్లు తీసుకోండి. మమ్మల్ని మళ్లీ భార్యాభర్తలుగ చేశారు. నా భర్త మనస్సు మార్చారు. మీరు చేసిన వుపకారానికి చంద్రుని కో నూలుపోగన్నట్లు, యిది సమర్పించుకొంటున్నాను. నా యావజ్జీవము మీదగ్గర దాసీగా వున్నా మీ ఋణము నేను తీర్చుకోలేను. కృతజ్ఞత వెళ్లబుచ్చుకునేందుకు నాదగ్గర మాటలు లేవు. డబ్బు లేదు. అయినా ఒక చిహ్నంగా యిది మీరు స్వీకరించాలని ప్రార్థిస్తున్నాను. మీపాదాలకు వెయ్యిదణ్ణాలు."

"ఇదేమిటి నాకు దణ్ణాలు పెడతారు? క్షమించండి. నాకేమి తెలియదు. ఈ డబ్బేమిటి? మీ భర్త మనస్సు మార్చట మేమిటి. మీభర్త యెవరో నా కసలు తెలియందే! నా కేమి అర్థంకావటంలేదు, మీరు చెప్పేది."

"ప్రాజ్ఞులు చేసిన వుపకారాన్ని గొప్పగా చెప్పకోరు. మీరూ అంతే. మీ గొప్పతనాన్ని, మీరే చెప్పకుంటే ఆత్మస్తుతి అవుతుందని వుపేక్షిస్తున్నట్లున్నారు. ఈ మేలును, మా వంశాలతరబడి జ్ఞాపకం వుంచుకుంటాము. ఇది స్వీకరించండి. నన్ను అనుమానించి, నా భర్త నన్ను వదిలేసి నాలుగేళ్లయింది. మళ్లీ నన్ను నా భర్తతో కలిపారు. నాభర్తమనస్సు మార్చారు. 'ప్రేమ అనే మాటకు అర్థం, తోటిమానవునిమీద చూపవలసిన దయతోకూడిన సౌహార్ద్రతే. అందులో భార్య. నిరపరాధి. అనుమానంతో వృథాగ మనస్సు పాడుచేసుకోకు. నీ జీవితసహచారిణిని వదిలిపెట్టి యేమి బాగుంటావు. వెళ్లు!' యీ మాటలు మా యావజ్జీవము జ్ఞాపకముంటాయి. ఈ మాటలవలన నా మనస్సు చలించిందని అన్నారు వారు నాతో. మీరు నాకు పతిభిక్ష పెట్టారు. ఇది స్వీకరించండి."

"మీ పతెవరో నాకు తెలీదమ్మా. మీ రెవరో చెప్పండి. అసలువిషయం చెప్పకుండానే డబ్బు యిస్తా రెందుకు? నేను యేమి చేశానని."

"మీరు అట్లా అనక అంతా నేనేచేశానని చెపుతారా! మీరు అన్నట్లుగానే, నా నవయవ్వనంలో, నాభర్తతో నా భావి జీవిత ఆశాహార్మ్యలలో చిలక గోరింకలాగ ఆ సంసారసుఖాన్ని యేడాదిపాటు గడిపా. ఆ చంద్రుణ్ని చూస్తున్నంతసేపు అమావాస్యమాట జ్ఞాపకం వస్తుందా! కాని అమావాస్య రాక మానుతుందా? నా హృదయంలో ఆనాడు అమావాస్యకు చోటు లేకపోయింది. తర్వాత ఆనాడు......ఇక మీకు తెలియని విషయము యేముంది. పూర్వాన్ని స్మరింపచేసి నన్ను కలతపెట్టకండి. ఈనాడు మేము మళ్లీ ఒకళ్లముఖం ఒకళ్లు చూసుకున్నామంటే, మీ దయవల్లనే. ఇది స్వీకరించండి."

"నాదయ యేమిటి? నేను చేసిం దేముందమ్మా? అసలు విషయం చెప్పండి నాకేమి తెలియదు."

రచన:
శ్రీ ఇసుకపల్లి
లక్ష్మీనరసింహశాస్త్రి

"ఏం చెప్పను, నాయనా. నా మేనత్త కొడుకు రఘు యిక్కడే చదువుకుంటున్నాడు. చిన్నప్పటినుంచి ఒకచోట పుట్టి పెరిగాము కాబట్టి, చొరవగా వున్నమాట నిజమే. నా పెళ్లి అయినతర్వాతకూడ ఆ చనువు చనువుగానే వుంది. మొదటినుంచీ నా పెళ్లి రఘుతోనే అవుతుందని అనుకున్నారు మేనరికం అవటంవలన. అనేక కారణాలవలన అది కాలేదు. తర్వాత నాకు మావారితో పెళ్లిఅయినదగ్గరనుంచి, రఘును నా సోదరునిగా ప్రేమిస్తూ వచ్చాను. అతను అంతే. మీరు చెప్పినట్లుగా నేను యేపాపం యెరుగనండి. చెప్పుడుమాటలవలన జరిగిన పని! పాపం, వారికీ అనుమానం లేదు మొదట. మా అన్యోన్యదాంపత్యాన్ని చూసి సంతోషించే ఓర్పుఆ రాజారావుకు లేకపోయింది రాజారావును అన్న పాపం యేమిటి. ఆ విధే మమ్మల్ని చూసి ఓర్చలేకపోయింది. విడదీసింది. మళ్లీ ఆ విధే మీద్వారా కలిపింది మమ్మల్ని. వెయ్యి నమస్కారాలు భగవంతునికి. మీకు కృతజ్ఞత. యిది తీసుకోండి. మమ్మల్ని ఆశీర్వదించండి."

"ఇదెక్కడి గోలమ్మా? నాకు మీ రెవ్వరో తెలియదు. మీరు చెపుతున్నది అసలు అర్థం కావటంలేదు. నేను విడతీశానా మిమ్మల్ని? మళ్ళీ నేను కలపటానికి!"

"మీరు విడదీయ లేదండీ. మీరు మమ్మల్ని కలిపారు. విడదీసింది ఆ తుచ్ఛమైన రాజారావు అసూయ, ద్వేషము. నా భర్త నన్ను నమ్మలేకపోయారు. చెప్పుడుమాటలకు తల వగ్గారు. పంపెంటి కాపరం బండలపాలయింది. యీ నాలుగేళ్లు తీరని వ్యథ అనుభవించాను. ఆనాడు సాయంత్రము, వారు రావటం ఆలస్యమైంది. రఘు రోజూకంటె తొందరగా వచ్చాడు ఆనాడు. నా ప్రారబ్ధానికి, మా అమ్మ, నాన్న బజారు కెళ్లారు అప్పుడే. వచ్చీరావటంతోడనే 'సుజాతా' అని పిలిచాడు మామూలుగానే. వస్తున్నా అంటూ యింట్లోంచి వచ్చాను. సుజాతా యివ్వాళ ఫొటో తెచ్చాను కాలేజిది అన్నాడు. ఆ ఫొటో దగ్గరపెట్టుకొని నా గదిలో కూర్చున్నాము యిద్దరం. ఫొటో బాగుందా అన్నాడు. ఫొటోకంటే నువ్వే చాల అందంగా వున్నావు అన్నాను. ఫొటో బాగాలేదని చెప్పాలని నా అభిప్రాయము. అయ్యో! నా దురదృష్టానికి వకళ్ళను నిందించి యేమి ప్రయోజనము! అప్పుడే వారింటికి వచ్చారు రాజారావుతో. గది దగ్గరకు వచ్చి...'నువ్వే చాల అందంగా వున్నావు. ఏం రఘు అంతేనా, యీ మేనరికం యెప్పుడో అవాల్సింది' అన్నారు. రాజారావు అవు నన్నట్లు తల వూపాడు. ఏం చెప్పను బాబు. రఘు కూలపడ్డాడు. నేను అవమానంతో కృశించి కృంగిపోయినా యీ నాలుగేళ్లు. మళ్ళీ మీ దయ వలన మాకు మంచి రోజులు వచ్చినాయి. నిజం అద్దం కంటికి కట్టినట్లు చూపించారు నా భర్తకు. బాబు మీ ఋణం మేము యెట్లా తీర్చుకోగలము! ఈ తుపాను రేగిన

సంసారసాగరంలోంచి ఒక దరికి చేర్చారు మీరు. యిది స్వీకరించండి."

"మళ్ళీ మొదలా? నేను మీ భర్తకు చేసిందేముంది? మానవజీవితం అన్న తర్వాత కష్టాలు రాక మానుతాయా? మళ్ళీ మీరు సుఖంగా వుంటున్నామన్నారు అదే నాకు చాల సంతోషం. నేను చేసిందేమీ లేదు. ఎవరో అనుకుని భ్రమపడుతున్నట్లున్నారు."

"నేను భ్రమపడటంలేదు. మీరు నన్ను భ్రమపడేటట్లు చేస్తున్నారు. నా పతిని మార్చింది మీరు. నా భావి జీవిత ఆశా సౌధాల్లో మళ్ళీ నన్ను నా పతిదగ్గర కూర్చోబెట్టారు. శేఖరంవలన అనుమానం చేత నిప్పులాంటి భార్యను వదిలేసి వ్యర్థమైన జీవితాన్ని గడుపుతున్నావు. కొంతమంది స్నేహితులు యింకొకళ్లు బాగుంటే చూసి ఓర్వలేరు. అలాంటి స్నేహితుడే నీకొకడు దాపరించాడు. వాడి మాటలు విని నీ పతివ్రతాశిరోమణిని వదలి వచ్చావు. ఆవిడ అక్కడ యెంత కృశిస్తోందో ఆలోచించావా? నిజానిజాలు తెలుసుకున్నావా? ఒక వ్యక్తి ఒక మాట చెప్పినంతమాత్రాన నువ్వు నమ్మి, యావజ్జీవము నీ సేవకై ఉర్రూతలూగుచున్న భార్యను వదిలేసి, మానవజీవితంలో ఒక వ్యక్తికి యింకొక వ్యక్తి చూపించవలసిన దయ, క్షమా, ప్రేమ, సౌహార్ద్రత, మొదలనే త్రుంచివేశావు. చనువుగా బావతో అన్న మాటలకు పెడఅర్థం కల్పించావు. సావిత్రి నిరపరాధి. ఆవిడ నీకోసం అహోరాత్రాలు కన్నీరు మున్నీరుగా తపస్సు చేస్తోంది. నీతోడిదే ఆవిడ జీవితం. ఆవిడ లేనిదే నీవు బ్రతకగలవని బైటకు వచ్చావు. నీ మనస్సుమాత్రం శాంతిగా వుందా? నీకుమాత్రం సుఖం వుందా? ఒక జీవిని కష్టపెట్టి, నువ్వూ కష్టాలను అనుభవించటంలో ఆంతర్యమేమిటి? ఆవిడ ప్రేమరాశి. పురాకృత సుకృతంవలన లభ్యంఅయ్యే అలాంటి పతివ్రతాశిరోమణులకోసం అనేకమంది కలలు కంటూ వుంటే, అనాయాచితంగా అలాంటిది, నీకు అర్థాంగి అయ్యే అదృష్టము పట్టితే, చిల్లిగవ్వకుకూడ కొరమాలినదానినిగా నీవు నిరాకరించావు. త్వరపడుము త్వరపడుము. నీకోసం పరితపిస్తున్న ఆ సౌందర్యరాశి యింకా యెక్కువకాలము యీ యెడబాటును సహించలేదు. క్షణం ఆలస్యమైతే మళ్లీ ఆ శరీరంతో నిన్ను కలుసుకోదు. శాశ్వతమైన అమరపురిలో నీకూ ఒక స్థానము యేర్పాటు చేస్తుందిలే' యీ మాటలు వారి మనస్సును కలవరపరిచినాయట. ఇక్కడ జరిగినట్లే నిజంగా చచ్చిపోదుగదా అనుకుంటూ అమిత ఆవేశంతో సుజాత సుజాత అని పిలుచుకుంటూ నా దగ్గరకు వచ్చారట. 'సుజాత' అనే వక్క పిలుపులో నా భగ్న జీవితంలో ఓ వెలుగును చూశాను. మబ్బులు విచ్చినాయి. మళ్ళీ చంద్రుడు కనిపించాడు. ఆయన బాహువుల్లోకి చేరాను. అమరసుఖాన్ని అనుభవిస్తున్నాను. ఇంత మార్పుకు కారణం నేను అడగకుండానే యీ కథంతా చెప్పారు. పిచ్చెక్కినవాళ్లమాదిరిగా మిమ్మల్ని వెతుక్కుంటూ తలోదిక్కు పోయినాము. ఇది స్వీకరించండి. మమ్మల్ని ఆశీర్వదించండి.... అరుగో వారు వస్తున్నారు."

"అయ్యో! రక్షించండి... !!"

"ఏమిటిరా వాసు యీయన యెవరు, యీ అమ్మ యెవరు?...అరె!...ఎందుకు కన్నీరు...ఏమిట్రా అసలు విషయం?..."

"ఆనందబాష్పాలు...వీళ్లిద్దరు భార్యాభర్తలు. ఇప్పుడు యీవిడ పలికిన మాటలు నేను 'అనుమానము' అనే శీర్షిక క్రింద వ్రాసిన కథలోనివి. ఆ కథ వీళ్ల జీవితానికి సరిపోయింది. నా కథలో సావిత్రే, యీ సుజాత. నా కథలో వెంకట్రావే, యీమె భర్త.........సావిత్రి చచ్చిపోయినట్టు వ్రాశాను. నన్ను క్షమించండి......! !"

"ఆ......!!!"

★

ఒక సినిమా తారని ఒక కోటీశ్వరుడు పెళ్లి చేసుకో గోరి, ఆమె ప్రవర్తన ఎలాంటిదో కనిపెట్టడానికి డిటెక్టివ్‌ని నియమించాడు. కొద్ది రోజుల తర్వాత డిటెక్టివ్ ఇలా ఉత్తరం వ్రాశాడు:


"ఆవిడ ప్రవర్తనని అంతా మెచ్చుకుంటున్నారు. ఆవిడ గత చరిత్ర నిష్కళంకమైనదట. ఈ మధ్యమాత్రం దుశ్శీలుడైన ఒక కోటీశ్వరుడితో ఆమె తరుచు కనిపిస్తున్నదని గుసగుసలు వినిపిస్తున్నాయి."

* * * *

కూతురు — అమ్మా! అక్కయ్యవి పిల్లికళ్లలేవుందే. చీకట్లో కూడా బలేగా చూడగలదు.

అమ్మ— ఏం? ఎందుకని?

కూతురు— నిన్న రాత్రి నేనూ అక్కయ్యా, బావా దొడ్లో కూర్చుని కబుర్లు చెప్పుకుంటున్నాం. కటికచీకటిగా వుంది అంతా. అక్కయ్యకి ఎల్లా కనిపించిందో మరి, "ఏమండీ! ఇవ్వాళ మీరు గడ్డం గీసుకోలేదేం?" అని అడిగింది. విచిత్రంగాలేదూ!



"ఒక దినం ఒంటిగంట బండికయినా వాళ్ళ ఊరు పోయి రారూ? ఎంతసేపూ నే నొక్కత్తె నే ఏడవాల్సివుంది. మీకు చీమ కుట్టినట్లయినా వుండా మరి. మీకేమి తెలుస్తుంది ఇంట్లో గొడవలు. నోట్లో చుట్ట, బల్లమీద కాఫీ వుంటే చాలు మహారాజులాగ కూర్చొని కాగితాలు తిరిగేస్తుంటారు. ఒక్క ఆఫీసు పని చేస్తే చాలా. ఇంట్లోపనులుమాత్రం చూసుకోవద్దూ? ఎదిగిన పిల్లలు ఇంట్లో తిరుగుతూవుంటే నామనసు ఎలా కొట్టుకుపోతూందో మీకేమన్నా తెలుసా. తెలిస్తే మీ రిట్లే వుంటారా. రాధమ్మకయినా యీ సంవత్సరము పెళ్లిచేస్తే కొంచము భారము తీరినట్లుంటుంది. అంతటితో అయిందా. ఇట్ల చేసి చూసేసరికి ఇంకో తల్లి తయారుగ వుంది. ఏదో కడుపుమంట పట్టలేక ఇలా వాగితే మీకేమో కస్సుమంటారు. మీరు సరిగ చేస్తే నే నెందుకు మాట్లాడాలి?" ఇంకా సాగిస్తూనే వుంది సుభద్రమ్మ శివరామయ్యగారికి వడ్డిస్తూ.

శివరామయ్యగారిది కొద్దో గొప్పో ఉన్న సంసారమే. తాసిలుదారుఉద్యోగము చేస్తున్నారు. సుభద్రమ్మకూడ ఎంతో పొదుపుగానే 'వాళ్లకేం' అన్నట్లు కాపురం చేసేది. నలుగురు ఆడపిల్లలు, ఇద్దరు మగపిల్లలు కలిగారు. ఏలోటూ లేకుండ పిల్లల్ని పెంచి పెద్దవాళ్లను చేశారు. రాధమ్మ స్కూలుఫైనలువరకు చదివింది. ఫిడేలు కూడ నేర్చుకొంది. 'మంచి చురుకైనపిల్ల' గానే పేరు పొందింది. అమ్మాయి ఏ ఏటా పరీక్షవుతూంటే తలిదండ్రుల సంతోషానికి అంతుండేది గాదు. అంతేగాని అమ్మాయికి ఏమాత్రం చనువిచ్చేవాళ్లు గాదు. స్కూలుఫైనలు పాసయేసరికి రాధమ్మకు పదహారో సంవత్సరం. కూతురి మార్కులు చూసేసరికి శివరామయ్య ఇంకా, చదివించాలని, పట్టుపట్టాడు. ఎంత పట్టుదలలైనా భార్యదగ్గర పటాపంచలు కావలసిందే' సుభద్రమ్మ 'ఆడపిల్లలకు చదువెందుకండి. అని, దానివలన, కలిగే అనర్థాలూ వాళ్లు ఎదుర్కోవలసిన కష్ట నిష్ఠురాలూ అన్నీ ఒక్కపెట్టున ఏ అక్రూరదండకమో ఏ నారాయణకవచమో వర్ణించినట్లు ఏకరువు పెట్టేసరికి శివరామయ్య గప్ చిప్ అయ్యాడు. ఆదినమే వరాన్వేషణకు గట్టి చెప్పుల జత కుట్టించి (ఏడుజతల చెప్పులు అరిగిపోతాయని సామెతగదండీ) స్వయంగానే తొడిగింది భర్తకు ఉత్తరీయం సవరించి.

ఎవడైనా చదువుకొన్న అబ్బాయి, ముక్కూ ముఖమూ తిన్నగా వుండే అబ్బాయి, భూమీ పుట్రా ఉండే కుర్రవాడు ఎక్కడైనా వున్నాడా అని తనకు తెలిసినవారి నందరిని అడిగాడు. చాలామందిని చూడడం గూడ తటస్థించింది. ఎవ్వరూ నచ్చలేదు.

(20-వ పేజీ చూడండి)



[స్థలం : వెంకటాచలం అనే క్రిమినల్ లాయరు ఇల్లు. కాలం : ప్రస్తుతకాలం. సమయం : ఆదివారం ప్రొద్దున.]

వెంక : వరదన్. వరదన్.

వరదన్ : సార్.

వెంక : కారు కడిగి సిద్ధం చేశావా?

వర : ఆ. ఎప్పుడో చేసి పెట్టి వుంచాను సార్.

వెంక : డాక్టరు మూర్తిగారి యింటికి వెళ్ళి వచ్చావా?

వర. వెళ్లి వస్తిని సార్.

వెంక : ఎన్నింటికి వస్తానన్నారు.

వర : నే వెళ్లిన టైంకి ఇంట్లో లేరు సార్. కాంపౌండరుతో అయ్యగారు రమ్మన్నారని చెప్పివస్తిని సార్.

వెంక : ఆయన ప్రాణంమీదకు వచ్చిందంటేకాని కదిలే ఘటం కాదే!

వర : శివ శివా, బాగా వుండేటప్పుడు ఎట్లా సార్ ఆ మాదిరి చెప్పేది?

వెంక : ప్రాణందగ్గర అబద్ధం ఆడొచ్చురా. ఖూనీ చేసినవాడు ఖూనీ చెయ్యడం లేదని నేను వాదించటంలా?

వర : అయ్యగారిలా నిజం చెప్పేవారు అరుదు సార్.

వెంక : నువ్వు నిజం చెప్పబట్టే ఆయన గంటసేపయినా రాలేదు. బండీమీద పోయి అయ్యగారు కడుపులో పోటుతో బాధ పడుతున్నారు, అర్జంటుగా రమ్మన్నారని పిలుచుకురా. అక్కడా యిక్కడా చక్కర్లు కొట్టకు.

వర : అట్లానే సార్. (బయట కారు బయలు దేరిన శబ్దం).

వెంక : ఈ కాయితాల్తో కడుపు నొప్పికి తోడు తలకాయ నొప్పికూడా వస్తోంది. మా ఆవిడ ఏం చేస్తోందో? ఏమే ...ఏమేవ్...పిలవంగానే పలికితే నాకు లేం దేముంది. ఇదిగో.

సూరాయమ్మ : ఎందుకల్లా రంకె లేస్తారు?

వెంక : పోనీ యికమీద కాలింగుబెల్ కొడతాలే.

సూరా : కాలింగుబెల్ కొట్టడానికి నేనేం జవాన్నుటండీ?

వెంక : భార్యను కార్యేషు దాసీ అన్నారు.

సూరా : ఊహూ. ఆ రోజులు పోయిన య్యాంహోయ్. స్త్రీలు దాసీలూ కారు నౌకర్లూ కారు. మొన్న మా మహిళా సంఘంతీర్మానాలు చదవండి తెలుస్తుంది.

వెం : నౌకర్లు స్త్రీలే కాదేమోగాని – దాసీలుమాత్రం తప్పకుండా స్త్రీలే. రికార్డులు చదవటానికి తీరుబడి లేక చస్తుంటే మహిళాసంఘంతీర్మానా లెక్కడ చదివేది. చదివితే కానీకూడా రాదు.

సూరా : పోనీలేండి రాకపోతే. డబ్బుదాహంతో నే నలభైఅయిదేళ్లు గడచినయి. ఎవరు తినను?

వెంక : మాలాంటివాళ్లకు డబ్బుదాహం లేకపోతే మీ మహిళామండలి కార్యకలాపాలకు డబ్బెవడిస్తాడు? గున్న ఏనుగువంటి భార్యారత్నం ఉండగా ఎవరు తింటారంటే ఏం చెప్పను?

సూరా : ఎంతసేపూ మా సంఘంమీద విరుచుకుపడేమేగా మీ పని. నేను గున్న యేనుగులా వుంటే మీరు బక్కపేనులా వున్నారు. మీ రొకటంటే నే నొకటంటాను.

వెంక : కాదు మరీ, స్త్రీ పురుషులు కేవలం సమానులు.

సూరా : సర్లే. పని మానుకు వచ్చాను. ఎందుకూ పిల్చేరు?

వెంక : ఆమధ్య నువ్వు కాన్ఫరెన్సుకు పోయిన మూడురోజులూ హోటల్లో భోంచేశానా...

సూరా : ఎప్పే మన కెప్పుడూ హోటల్లోనూ, క్లబ్బుల్లోనూ తినటం అలవాటే లేదు. వళ్లుపూర్కా తగలడిపోతుంది.

వెంక : నా కడుపులో నొప్పి ఊరికే పొర్లిపోతోంది. కాస్త వేన్నీళ్లసంచీ తెచ్చి ఇస్తావేమో నని పిల్చాను.

సూరా : దాని కిన్ని నొక్కుళ్లూ, సణుగుళ్లూ, కావాలటండీ! డాక్టరుగారికి కబురంపక పోయినారా.

వెంక : వరదణ్ణి పంపేను.

సూరా: ఇంకేం, ఆయన వచ్చినట్లే.

వెంక: పోనీ నువ్వు వెళ్లివస్తావా?

సూరా: ఇక అది వొక్కటే తక్కువ. (కారు హారన్ చప్పుడు) అదిగో డాక్టరుగారొస్తున్నారు. హాట్ వాటర్ బేగ్ తెస్తానుండండి. (లోపలికి పోతుంది)

మూర్తి: గుడ్ మార్నింగ్ సార్. వెంకటాచలంగారు కడుపునొప్పితో కలవరిగిపోతున్నారని గబగబా పరిగెత్తుకొచ్చేను. ఖులాసాగా రివాల్వింగు చెయిర్ మీద గిరగిర తిరుగుతున్నారే! చాలా ఆశాభంగంగా వుంది.

వెంక: ఆశాభంగమెందుకు లెండి? బిల్లు పంపితే సరిపోతుంది.

సూరా: (ప్రవేశించి) నమస్కారం డాక్టరుగారూ, మీకోసమే మా వారు కలవరిస్తున్నారు.

మూర్తి: నమస్కారం. మేలుకునే కలవరిస్తారా యేమిటి మీ వారు?

వెంక: మహిళాభ్యుదయం పెరిగిపోతున్నకొద్దీ మేలుకునే కలవరిస్తారు మొగవాళ్లు. డాక్టరుతో బాధ చెప్పుకునేటప్పుడు భార్యారత్నం ప్రక్కనే వుంటే మంచిది.

మూర్తి: అప్పుడందులో మూడు పాళ్లు నటనా చాతుర్యానికి చెందుతుందనుకో వలసివస్తుంది.

వెంక: అది మీ విషయంలో. ఆడవాళ్లంతా నరకకూపంలో వున్నారనీ, మొగవాళ్లంతా స్వర్గసుఖం అనుభవిస్తున్నారనీ అనుకుని, ఘోషిల్లే తిరుగుబాటు స్త్రీలకు వాళ్లయెదుట బాధపడితే కాస్త ఉపశాంతి కలుగుతుంది.

మూర్తి: తిరుగుబాటు మహిళలు అంత తేలిగ్గా ఉపశాంతి పొందరు. ఇంతకీ బాధ చెప్పలేదు.

వెంక: ఏం తొందరగా వెళ్లాలా?

మూర్తి: ఎబ్బె, మీ యింటికి తొందర పనులు పెట్టుకుని రాను. ఇక్కడ వైద్యానికంటే రిక్రియేషన్‌కు ఎక్కువగా వస్తాను.

సూరా: అదేమిటండీ రిక్రియేషనుకు మీ వాళ్లు లేరూ.

మూర్తి: ఆవిడ రిక్రియేషన్ క్లబ్బులో చేరింది లెండి!

వెంక: సరే లాయర్లూ, డాక్టర్లూ ఒక మాదిరిగానే వున్నారన్నమాట. రెండు రోజులుగా అజీర్ణబాధ ఏర్పడిందండీ.

మూర్తి: ఏం హోటలులో భోజనం చేశారా?

వెంక: చూశావా? నేను చెప్పకుండానే ఆయన కారణం కనిపెట్టేశారు.

సూరా: అదేమిటండీ. హోటల్లో భోంచేస్తే మీకూ కడుపులో నొప్పి వస్తుందా?

మూర్తి: తప్పనిసరిగా వస్తుంది.

సూరా: చూశారా, ఆయన కారణం కనిపెట్టేశారు.

వెంక: రోగానికి కారణాలు ఆర్థికాలూ, సాంఘికాలూ, దైహికాలూ ఎన్నో వుంటవి. ఫేమిలీ డాక్టరు క్షణంలో అన్నీ కనిపెట్టేస్తాడు...ఉండి వుండి కడుపులో నొప్పండి డాక్టరుగారూ.

మూర్తి: ఫరవాలేదు లెండి. మందిస్తాను. కాస్సేపు కడుపునొప్పి సంగతి మరిచిపోయి లోకాభిరామాయణం చెప్దాం. రేపు కార్పొరేషన్ ఎలక్షన్లలో చాలామంది లేడీస్ స్టాండ్ అవుతున్నారటగా. మిసెస్ వంకటాచలం కూడా నిలబడుతున్నారా?

వెంక: ఇంతవరకు నా యెదుట నిలబడే వుంటోంది.

సూరా: అయితే కూచుంటున్నాను చూడండి. ఏమండీ నేనంటే మీకూ చిత్తపోడుపుగా వున్నట్లుందే. ఎలెక్షన్లలో పోటీ చెయ్యడానికి మీ ఆవిడలాగా నేనేమయినా విదుషినా, టెన్నిస్ ఛాంపియన్నా.

మూర్తి: అల్లా అయితే టెన్నిస్ పోటీల్లో పాల్గొంటారు. ఇందుకు.

వెంక: ఏమండీ ఈమధ్య అడ్డమయిన వాళ్లూ అభ్యర్థులుగా నిలబడుతున్నారు. మీ వృత్తిలో మీకు తీరుబాటు ఉండదు. మా వంటివాళ్లకు నలుగురిలో పాప్యులారిటీ లేదు. అది లేకుండా దిగితే చేతి చమురు భాగవతమే.

మూర్తి: అయితే మట్టుకు మీ కేమండీ, గణించిపెట్టేరుగా.

వెంక: ఏం గణించడమండీ. ఈమధ్య కమ్యూనిస్టులతో క్రిమినల్ లాయర్ల పని కూనీ అయిపోతోంది.

మూర్తి: అదేమండీ. పాపం వాళ్లు లాయర్లని కూనీ చేయడం లేదే.

వెంక: ఆ పని చేసినా బాగుండును. క్రిమినల్ లాయరని పేరేగాని మేము బ్రతికేది కూనీ కేసుల మీదేగా.

మూర్తి: అయితే?

వెంక: కూనీ కేసుకు చంపినవాడూ, చంపబడ్డవాడూ, చంపుతున్నప్పుడు చూసినవాడూ, అధమపక్షం చూశానని చెప్పేవాడూ ఉండాలి. ఈమధ్య జరుగుతూన్న దుండగాలలో చచ్చినవాళ్లు తప్ప మిగతా వాళ్లు లోపంగా వున్నారు. ఇదిట్లా వుండగా, ఇనప్పెట్లో డబ్బుంచుకోడం మృత్యువు నాహ్వానించడంగా వుంది.

మూర్తి: అయితే వున్నదంతా ఖర్చు పెట్టెయ్యండి. లేకపోతే మీవారికిచ్చెయ్యండీ! క్షణంలో కరిగూరుకుంటుంది.

సూరా: అదేమిటండీ. మీ ఆవిడట్లాగే ఖర్చు చేస్తుందా?

మూర్తి: నా కష్టార్జితమంతా టెన్నిస్ ఛాంపియన్లకు ట్రోఫీల క్రింద అయిపోతోంది. రోగులతో సతమతమయ్యే నావల్ల ఏమీ సరదా లేకపోయినా, ఇతర రిక్రియేషన్లు కోరకుండా మా ఆవిడ టెన్నిస్‌తో తృప్తిపడుతోంది పాపం.

సూరా: ఆ, ఏం మాటలండి. మొన్న సింగిల్స్‌లో గెలిచారుటగా! ఫోటో పేపర్లో చూశాను. ఏదో ఒకటి, నలుగురికీ తెలియడానికి!

మూర్తి: నలుగురి నోళ్లలో పడ్డానికి అంతకన్నా దగ్గర దారులు చాలా వున్నవి.

సూరా: ఆ, ఊరుకోండి. (హారన్ చప్పుడు - వరదన్ ప్రవేశించి) డాక్టరుగారిని ఎవళ్లో కారులో వచ్చి పిలుస్తున్నారు సార్.

మూర్తి: భగవాన్, పోతున్నానండీ, నమస్తే, (వెళ్లిపోతాడు)

సూరా: ఏమండీ, నిజంగా మీ కజీర్ణం చేసిందా? నాతో చెప్పలేదేమండీ!

వెంక: నీకు వ్యక్తిత్వం ఏర్పడుతోంది. నువ్వు చాలా బిజీగా వున్నప్పుడు ఇవన్నీ చెపితే యీ యన కడుపునొప్పితో నా కార్యకలాపం ఎందుకు ఆపుకోవాలని విసుక్కోవచ్చును!

సూరా: అదేమిటండీ అన్యాయం, నాకొస్తే మీరూ అంతేనా?

వెంక: నీకొచ్చినప్పుడు నే నెన్ని మార్లో కోర్టుకు వేళ్లేను.

సూరా: దానికేమిటి? మీరు మొగవాళ్లు.

వెంక: అయితే ఆడవాళ్లకు లేని హక్కులు, అలవాటులు మొగవాళ్లకున్నయ్యంటావా?

సూరా: ఉండకేక్కడికి పోతయ్.

వెంక: మరి మీరు మహిళాసభల్లో అల్లా వాదిస్తారేం.

సూరా: మీటింగుల్లో కాకున్నవన్నీ చెయ్యడానికి వీలుంటుందాండీ! ఏదో అందరి ఆడవాళ్లకుమల్లే కూపస్థమండూకంలాగా యింట్లో పడివుండకుండా కాస్త నలుగురికీ తెలియాలని కోరిక ఉండడం తప్పా?

వెంక: అయితే నీ పేరు నలుగురికీ తెలియాలనే వాంఛ ఏర్పడిందన్నమాట.

సూరా: ఏర్పడ్డమేమిటి? వీలుంటే ప్రచారంలోకి రావాలని ఎవరికుండదేమిటి? ఆ మాటకొస్తే మీకు లేదా?

వెంక: ఉండేం ప్రయోజనం, ప్రాక్టీ

పెళ్లాగూ సన్నగిల్లుతోంది. ఇక పాలిటిక్సులో దిగడమే తరవాయి.

సూరా : సరే గానీండి... మీరు నవ్వ గూడదు మరి.

వెంక : నాకు నవ్వించడం చేతనవును గాని నవ్వడం చేతగాదు. ఏమిటో చెప్పు.

సూరా : మొన్న నాకో కలొచ్చిందండీ!

వెంక : కలే!

సూరా : మీరూ జడ్జీ అయినారుట. పెద్ద టీపార్టీ చేశారుట. మీకూ నాకూ పూల దండలు వేశారుట.

వెంక : సరేలే! నేను జడ్జీ కావాలంటే ఇప్పుడున్న వాళ్లు నలుగురు రిటైరన్నా కావాలి. ఏ కారో గుద్దుకొని చావనన్నా చావాలి. అప్పుడయినా నేను నాలుగోవాణ్ణి అవుతానేమో.

సూరా : ఛీ! వాళ్లెందుకలా కావాలి. ఔనుగాని ఇంతమంది శాసనసభ్యులూ, మంత్రులూ అయిపోతున్నారే, మీరూ వొక మంత్రి కాగూడదండీ!

వెంక : ఎట్లా కావడం? సత్యాగ్రహం రోజుల్లో 'నేనూ ఒక మూడు నెల్లు జైలుకు పోయొస్తాను. మేజస్ట్రీటు తెలిసినవాడు. ఏక్లాసు వేయించుకుంటాను. చెక్కు చెదరకుండా యింటికి తిరిగి వస్తా'నంటే విన్నావా? ఇప్పుడేడిస్తే యేమిటి ప్రయోజనం?

సూరా : నిజమేనండి! క్రిష్ణన్నాయుడు గారి భార్య పొమ్మని మొగుణ్ణి పోరింది. తనూ వెళ్లింది. ఆవిడ శాసనసభ్యురాలు, ఆమె మొగుడు మంత్రి. ఏ రోజు పేపర్లో చూసినా ఏదో ఒకటి వాళ్లను గురించి పడుతూనే వుంటుంది.

వెంక : పోనీ ఇప్పుడేడ్చి ఏం లాభం? నా గుమాస్తా బావమరిది పేపర్లకు రిపోర్టరు. తృణమో, ఫణమో యిచ్చి నీ పేరూ పేపర్లో వేయించనా?

సూరా : ఏమని వేయిస్తారు?

వెంక : సూరాయమ్మగారు సంఘసేవా తత్పరురాలు. భర్తభోజనాదులు కూడా గమనించకుండా మీటింగులు పెట్టి సంఘసేవ చేసిన త్యాగమూర్తి, అని వేయిస్తాను.

సూరా : చాల్లెండి మరీని. నిజంగా పోయిన తుపానుసందర్భంలో ఊరు ఊరు తిరిగి నిధి వసూలు చేద్దామనుకున్నాను. మీరిలా అంటారనే మానేశాను.

వెంక : ఈ రోజుల్లో తుపాన్లకూ, క్షామాలకూ ఏం కరువు. ఈ సంవత్సరాంతంలో తుపాను వస్తుందని పంచాంగంలో వుందిలే! ఆ ఛాన్సు వదలబోకు! అయినా యీ కాలంలో మొగవాళ్లకంటె ఆడవాళ్లు త్వరగా బయటికొస్తారు. డబ్బున్నవాళ్ల భార్యలు మరీ దబ్బున వస్తారు! ఇన్నాళ్లూ నీ చీరల దాహం తీర్చానా? ఇక నీ కీర్తి దాహం తీరుస్తాను.

సూరా : మీ రెంతన్నా ఎత్తిపొడవండి. నాకుమాత్రం పైకి రావాలని కోరిక పూర్తిగా కలిగింది.

వెంక : ఎవరిపైకొస్తే ఎవరూరుకొంటారు? వస్తే నాపైకే రావాలి.

సూరా : ఎద్దేవాలేగాని, ఎంతమంది పలుకుబడి వినియోగించి, భార్యల్ని పైకి తీసుకొస్తున్నారు.

వెంక : నీకు వెంకటాచలంగారి భార్య అనిపించుకోడంకంటె, సూరాయమ్మగారి భర్త అనిపించుకోడం మేలల్లేవుంది నాకు. నలుగురికీ తెలియడానికి అనేక మార్గాలున్నాయి. సంగీతం మేష్టర్ని పెడతాను. నేర్చుకుని బెనిఫిట్ పాటకచ్చేరీలు పెడతావూ?

సూరా : సరే, నేను పాటకచ్చేరీలు పెడితే గాడిదలు కూడా వినవు.

వెంక : పోనీ ఇద్దరు ముగ్గురు డైరెక్టర్లు నాకు క్లయింటులు. సినిమాలో వేషం వేస్తావూ?

సూరా : సరే, ఇంత లావు శరీరం పెట్టుకుని నేను సినీమాతారను కూడా కావలసిందే.

వెంక : ఏం, బొండా భర్త అని కామెడీ రాస్తే నువ్వూ నేనూ కూడా వేషం వేసి పేరు పొందొచ్చు.

సూరా : ఊరుకోండి, నేను వెళ్లిపోతున్నాను.

వెంక : నేను తీవ్రంగా మాట్లాడుతూంటే కోపగించుకొంటే యెట్లా?

సూరా : మరేమిటి కొంటెమాటలు. తారమొగుడు కావాలనుంటే ఏ తారనో, చూసి కట్టుకోండి.

వెంక : అది కావాలన్నా సాధ్యం కాదు. బహుభార్యాత్వం నిషేధిస్తూ ఒకాయన బిల్లు పెట్టేడు. పోనీ నాతో విడాకులకు వ్యాజ్యం వెయ్యి. ఆ కేసు సంవత్సరం నడిపించి నీ పేరుగోజా పేపర్లో వేయిస్తాను. ప్రచారం వచ్చిం తరువాత కేసు కొట్టేయించుకుందాం.

సూరా : ఏమిటీ అఘాయిత్యం మాటలు. విడాకు లివ్వాలని వుందా? ఉంటే దాఖలు చెయ్యండి.

వెంక: ఆ తరవాతనన్నెవ్వతే కట్టుకోకపోతే!

సూరా : ఆ భయమున్నవాళ్లు అల్లా ఎందుకు మాట్లాడ్డం?

వెంక : మరి నీ కీర్తిదాహం తీరడానికి మార్గం కనబడ్డంలేదు.

సూరా : చెప్పనా?

వెంక : ఊఁ.

సూరా : మా మహిళాసంఘంవాళ్ళు కాలేజీ పెట్టబోతున్నారు. పదివేలిస్తే ఓ బ్లాకు నాపేర కట్టిస్తామన్నారు. ఇక గూడదూ?

వెంక : ఓస్ ఇంతేనా. పోనీ పదివేలు పెద్ద పని కాదు. ఇచ్చి సూరాయమ్మగారి బ్లాకు కట్టిస్తాననుకో, ఒకమారు డబ్బా వాయిస్తారు. పేపర్లో ఏదో ఒకమూల నీ పేరు పడుతుంది. దాంతో చెల్లు. పదికాలాలపాటు పేరు పడాలిగాని, దాంతో ఏం ప్రయోజనం?

సూరా : ఏమోనండి. సభ సమావేశంలో ఏ ఘనతా లేని దద్దమ్మలాగా కూర్చోడం కష్టంగా వుంది.

వెంక : ఏ ఘనతా లేని ఘనపదార్థం మొగుడుమాత్రుడుగా వుంటం నాకూ కష్టంగానే వుంది.

సూరా : డాక్టరుగారేదో చెప్పేరే. కార్పొరేషన్ ఎలెక్షన్లొస్తున్నయ్యని. స్త్రీలతరఫున నన్ను మెంబరుగా వేయించకూడదూ?

వెంక : ఓ టెవడిస్తాడు?

సూరా : డబ్బుంటే వోట్లకేం భాగ్యం?

వెంక : ఆత్మశాంతికీ గృహశాంతికీ పదివేలు ఖర్చుపెడతాను. ఆడవోటర్ల కాళ్లు నువ్వుచ్చుకో, మొగవోటర్ల కాళ్లు నేను పుచ్చుకుంటాను. నీ కా గీత వుంటే పని జరుగుతుంది.

సూరా : ప్రయత్నం చేస్తేగా గీత వుందీ లేందీ తెలిసేది. అక్కడ కూర్చున్న అమ్మలక్కలంతా నాకన్నా మొలిచారా? వెలిశారా? మీరు తలుచుకుంటే అయిదు నిమిషాల్లో అయిపోతాను.

వెంక : మరి నాకు ఓటివ్వండని ఉపన్యాసా లివ్వాలే అదెట్లా?

సూరా : మీరు రాసివ్వండి, అది నేను చదువుతాను.

వెంక : అంతకంటే బట్టే పట్టి అప్పగిస్తే బాగుంటుంది. ఎరిగినవాళ్ల నందర్నీ హాజరై చప్పట్లు కొట్టమంటాను.

సూరా : ఇవన్నీ నిజంగా చెబుతున్నారా. వేళాకోళమా?

వెంక : నీమీద ఒట్టుబెట్టి చెపుతున్నాను. నిజంగానే.

సూరా : అయితే, ఎలెక్షన్ కమిటీ వాళ్ళని కలుసుకుని మాట్లాడండి మరి.

వెంక : సరే.

పదిరోజులతరువాత రామాశాయమ్మ

(44-వ పేజీ చూడండి)

సంసారం

(-16వ పేజీ తరువాయి)

వుంటే చదువు లేదు. చదువుంటే పూజ్యం. లేకపోతే అబ్బాయి మనుషతమో వరాహమో కావడం. దీనితోనే రెండు సంవత్సరాలు గడిచాయి. సుభద్రమ్మకు పిల్లల పెండ్లిదే దిగులయింది. పిల్లలకు పెళ్లి చేయలేమేమో ననుకొన్నారు. శివరామయ్య లోపల లేని దిగులుపడేవాడో కాని పైకిమాత్రం బాగానే కనిపించేవాడు. ఎంతసేపైనా సుభద్రమ్మకు ఆయనేమీ ప్రయత్నించడం లేదని కోపం. ఇంతకు ముందంతా ఇంట్లో ఎప్పుడూ కళకళలాడుతూ నవ్వుతూ పేలుతూ వుండే వాళ్లు. ఇప్పు డెప్పుడయినా శివరామయ్య తీరికగా తన పై ఆఫీసరు సంగతో ఆఫీసులో సంగతో చెప్పవస్తే కొద్దిసేపుమాత్రం ఊకొట్టేది. ఇక ఉండబట్టలేక తనేమో ఇంత దిగులుపడిచస్తుంటే యీయనకు చింతాకంతయినా దిగులు లేదే అని పిల్లల పెండ్లిమాటెత్తి ఎత్తిపొడిచేది. దీనితో ఇద్దరికీ ఎడమొహమూ పెడమొహమూను. ఆయన చక్కా లేచి కాగితాల కట్టముందు కూర్చునేవాడు. వీళ్ల తగవులూ వీళ్ల దిగుళ్లూ చూస్తుంటే రాధమ్మకూ విసుగేసేది. తనవల నేగదా యీ కలతలు యీ కష్టాలని చాటుమాటుగా కళ్లనీళ్లు పెట్టుకొనేది.

శివరామయ్యకు ఒక్కతే చెల్లెలు. ఆమెకు రామం ఒక్కడే కొడుకు. వాడికి చిన్నప్పటినుంచి చదువు ఒంటబట్టేది కాదు. మెల్లిగా స్కూలుఫైనలువరకు వచ్చాడేగాని పరీక్ష తప్పాడు. వాళ్ల నాయనకరణీకం వాడికే వచ్చింది. చిన్నప్పటినుండి రాధమ్మను కోడలును చేసికోవాలని వుబలాటపడుతూండే దావిడ. రాముని కివ్వడం సుభద్రమ్మకేమీ ఇష్టంలేదు. మంచి సంబంధం చేయాలని ఎంతో ముచ్చటపడుతూండేది. ఒకవైపేమో ఆడబడుచును త్రోసెయ్యడ మెట్లనా యని తికమక పడుతూండేది. ఆవిడను ఊరిలో పెద్దల్ని నలుగురిని వెంటబెట్టుకొని శివరామయ్యగారి చెల్లెలూ, ఆమెభర్త ఏవిషయమూ నిశ్చయము చేసుకోవాలని వచ్చారు. అప్పుడే శివరామయ్య గుండె గతుక్కుమంది. అయినా 'ఇదేమయినా బొమ్మలాటసంగతా నీళ్లు నమలడానికని, ఎట్లో ధైర్యం చిక్కబట్టి తన మనసులో మాట మెల్లగా వెళ్లగక్కాడు. చెల్లెలు కళ్లనీళ్లు పెట్టుకొంది. తనని ఆ నలుగురిలో అవమానపరిచా వనింది. ఇక నీ గడప తొక్కితే నేను సుబ్బమ్మను కాను అని మంగమ్మ శపథంలాంటిదానిని విసరి 'పిన్నీ భోంచేసి పో' అని సుభద్రమ్మ అడ్డువచ్చినా నిలువకుండ వెళ్లిపోయింది.

ఎవరో అబ్బాయి బి. ఏ. రెండవసంవత్సరము, ఆ వూరి కాలేజీలోనే చదువుతున్నా డని, ఒక పెద్దమనిషి కబురు చెప్పాడు. అప్పుడే కొండెక్కినంత సంతోషమయింది. ఈ సంబంధమన్నా కుదిరేటట్లు చేయమని రాముని కో టెంకాయ, ఈశ్వరుని కో టెంకాయ కొట్టి భక్తిశ్రద్ధలతో మ్రొక్కారిద్దరూ. అబ్బాయిని చూడాలని కాలేజిదగ్గర హాజరయాడు. కాలేజి క్లర్కు తనకు తెలిసినవాడే కావడం మూలాన అతనిగదిలో కూర్చున్నాడు. పది గంటలయేసరికి గుంపులు గుంపులుగా వస్తున్నారు స్టూడెంట్సు. కాలేజిఎదురుగా చెట్టుక్రింద అంతా సైకిల్సు కొనుకొని పాంట్ మడతలు సరిచేసుకొంటూ, క్రాపింగ్ సరిదిద్దుకొంటూ, మందహాసాలను చలాకీగా విసురుతూ ఏ నారాయణరావు పోజో, నాగేశ్వరరావు పోజో పెట్టి నిలుచున్నారు; ఇక దిగబోయే స్త్రీజనాన్ని, కకటాహూతులయి వేంచేసే వనితాలోకాన్ని వీక్షించి తన్మయులవడానికి. మరి పావుగంటలో ఆ అబ్బాయి–పేరు నారాయణరావు లెండి–గూడ వచ్చాడు. చూడడానికి బాగానే వున్నాడు. కళ్ల కద్దాలూ, చేతికి వాచీ,... అంతా నవపంథాలోనే వుంది వేషం. ఇక నేం. ఇంటికి నేరుగా వెళ్లి ఈ వార్త చెప్పాడు భార్యకు–ఆ రాత్రంతా భార్యాభర్త లిద్దరూ ఆలోచించారు ఎవరిని పంపుదామా అని. మొదట శివరామయ్యగారే వాళ్ల ఊరు పోవాలనుకొన్నారు. కాని బాగా ఆలోచిస్తే తాను పోవడ మేమంత సబబుగా కనిపించలేదు! 'వాళ్లేమైనా తెలిసినవారా—కూతురి నిస్తా నమ్మా అని వాళ్ల వాకిటికి, అందులో మొగ మెరుగనివాళ్లింటికి ఎట్లా పోవడం? ఎంత నామోషీగా వుంటుంది. సుబ్బయ్యగారిని పంపి సంగతి సందర్భాలు కనుక్కొని ఆ తరువాత పోవడమైనా బాగుంటుంది.' తెల్లారే లేచి సుబ్బయ్యగారిని వాళ్ల ఊరు పంపించారు.

నారాయణరావుకు తండ్రి చిన్ననాడే చనిపోయాడు. తల్లిమాత్రం వుంది. తండ్రి దినాల్లో చాలా పెద్దకాపురం. ఆయన చనిపోయాక తల్లివైపుచుట్టాలు ఆమె అన్నదమ్ములు, అక్కచెల్లెళ్లు వాళ్లవాళ్ల ఆస్తులు చీట్లాటలకో ఇంక దేనికో అర్పణ చేసికొని అక్కగారిల్లు చేరుకున్నారు. ఆమెకు ఊరటగ వున్నట్లు ఆమె ఆస్తి హూనం చేసేటందుకు పెత్తనమంతా ఆమె అన్నదమ్ముడే చేతికి చిక్కించుకొన్నాడు. చెల్లెళ్లకు పెళ్లిళ్లు చేయడం, వాళ్లకు సారెలూ చీరలూ అన్నీ ఆమె నెత్తినే పడ్డాయి. పండిన వడ్లు కళ్ళముదగ్గరే వాళ్లంతా చాటుమాటుగా అమ్మి యాదర కట్టుకొనేవారు. ఏవో మిగిలిన ధాన్యం ఇంటికి తోలుకొస్తే అవికూడ తెచ్చినవి తెచ్చినట్టుండేవి కావు. ఆ యమ్మ ఈ యమ్మ పక్కింటివాళ్లకో సేద్యగాళ్లకో దొంగతనంగా వడ్లు కొలిచి ఆ డబ్బుతో చీరెలో, రిబ్బన్లో, గాజులో కొనుక్కునేవాళ్లు. ఇలాగయితే ఆ కాపురం బాగుపడే దేముంది?

సుబ్బయ్యగారు వాళ్లకు ఎక్కడో దూరపుబంధువు. ఆయన వాళ్ల ఇంట్లో చాల చనువుగానే మసులుతూంటాడు. పిచ్చాపాటి మాట్లాడిన తరువాత సుబ్బయ్యగారన్నారు. "అయితే అబ్బాయి పెండ్లిమాటేమనుకొన్నారు. ఈముహూర్తానికయినా చేయండి బాబూ. ఇంతకూ మంచి సంబంధం ఎక్కడా దొరకలేదా?"

"మంచిసంబంధాలు లేకేం? వాడికి చదువుకొన్న పిల్ల కావాలని వుంది. అందుకే చూస్తున్నాం. ఎవరయినా ఉన్నారా మీకు తెలిసినవాళ్లు?"

ఇప్పుడు సుబ్బయ్యగారికి వీలయింది తాను వచ్చిన సమాచారము జారవేయడానికి. అన్ని సంగతులు వున్నవి వున్నట్లు చెప్పి 'తరువాత మీ యిష్టం.' అన్నాడు. 'సరే ఆలోచించి ఏ సంగతీ చెప్తాం. అబ్బాయికేమో ఐదు వేలు కట్నమివ్వాలి. మిగత మర్యాదలు అందరికీ తెలిసిన వేగదా,' అని సాగనంపారు.

ఈ సంగతి చెప్పేసరికి శివరామయ్యగారికి గుండెల్లో రాయిపడ్డట్టయింది. 'అబ్బాయి మంచివాడే. చదువుకొంటున్నాడుకూడాను. కాపురము చూస్తే మంచిదే. అయినా ఐదువే లెక్కడనుండి తెచ్చేది. నాకింతకు ఉండేది ఐదు ఎకరాలాయె. రాధమ్మ కిచ్చినట్లే మిగత ముగ్గురికీ ఇవ్వాలిగదా. వీళ్లకే ఉన్నదికాస్త దోచి

పెడితే మగపిల్లల కేమిచ్చేది? పెద్దవాడికి నెల నెలకు డెబ్బై రూపాయలు పంపాలి. ఏం చేసేది?' అని చుట్ట కాలుస్తూ వాలుకుర్చీలో ఉండుకొని శూన్యాని కేసి చూస్తున్నాడు. ఇంతలో సుభద్రమ్మ గూడ భోజనాలయి తాంబూలము వేసు కొంటూ వచ్చి ప్రక్కనే చతికిలబడింది.

'ఏమే విన్నావుగదా సుబ్బయ్యగారు చెప్పింది. ఇంతకూ ఏమాలోచించావు?'

'ఏమి ఆలోచించేదుంది. మీరేమో చిల్లి గవ్వకూడ ముట్టకుండ నౌకరిచేస్తిరి. నేను నెత్తిన నోరు పెట్టుకొని చెప్పాను. ఇప్పుడు తెలివొచ్చిందిగాబోలు.'

నాదగ్గర కెంత మంది డబ్బు తెచ్చి యిచ్చారు! అయితే నేను చేయగలిగిం దేముంది? తీసుకొంటే బ్రతుకనిస్తారా?

'మీకందరికంటె ఏం ప్రమోషను లయాయి. అన్ని వేలూ లంచం తీసుకొన్న రామచంద్రరావు డిప్యూటీ కలెక్టరయాడు గదా. ఇప్పుడు కావలసింది రాధమ్మపెళ్లే. రెండెకరాలయినా అమ్మితే ఎట్లో ఒకవిధముగ సరిపోతుంది. నామెళ్లో దండ పెట్టితే సరిపోతుంది. ఇక నేను మొండి మెడతో తిరగాలిగాబోలు. అమ్మాయికి గాజులున్నాయి లెండి.'

'అయినా ఐదువేలెలా యిస్తామే. వెయ్యన్నాట పదహార్లయినా యిస్తామని చెప్తాము.'

'సరే ప్రయత్నిస్తాము. సుబ్బయ్యగారిని తీసికొని మీరే పోయిరండి'

శివరామయ్య. ఆఫీసుకు రెండురోజులు సెలవు పెట్టి వాళ్లవూరు పోయాడు. వియ్యంకులు బాగానే మర్యాదలు చేశారు. భోజనాలయాక అన్నివిషయాలు తీరుబడిగా మాట్లాడారు. కట్నాలవిషయంలో పేచీపడ్డారు.

"ఐదువేలిస్తేగాని చేసుకోమండి. నిన్ననే ఒకాయన వచ్చిపోయాడు పదివేలిచ్చి పిల్లనిస్తానని. వాళ్లేమో పెద్ద ఆస్తిమంతులట."

ప్రయాణమయి వచ్చేటప్పుడు పిల్లవాని మేనమామ "అబ్బాయికి చదువు పూర్తయిన తరువాత చూస్తాములెండి" అన్నాడు.

భార్యాభర్తలు మళ్ళీ తెగని ఆలోచనలో పడ్డారు. 'వాళ్లు మాట్లాడడం చూస్తే అంత కట్నం ఇవ్వకపోతే చేసుకొనేటట్లు లేరు. సరే. కాలము మారినప్పుడు మనమేం చేస్తాము." ఐదువేలూ కట్నమిస్తామని సుబ్బయ్యగారిని మళ్లీ పైకెక్కించారు. తరువాత రెండు నెలలకిగాని వాళ్లు అమ్మాయిని చూడడానికి రాలేదు. ఎన్నో రాయబారాలూ సంధులు జరిగినతరువాత మాఘమాసంలో పెండ్లిచేయడానికి నిశ్చయించారు. శివరామయ్యగారు రెండెకరాలు అమ్మి రెండువేలవరకూ అప్పుచేసి పెండ్లిచేశారు.

నారాయణరావు ఇంకా చదువుతూనే వున్నందున రాధమ్మ అమ్మగారింట్లోనే వుండిపోయింది. పక్కింటి ఇన్‌స్పెక్టరు గారి అల్లుడు అప్పుడే డెప్యూటీ తాసిల్దారంటే తన అల్లుడెప్పుడు బి. ఏ. పాసవుతాడా ఎప్పుడు పెద్దఉద్యోగస్థుడవుతాడా అని పాపం సుభద్రమ్మ వువ్విళ్లూరుతుండేది. నారాయణరావు నెలకు నాలుగు రోజులయినా అత్తగారింట్లో మకాం వేసేవాడు. ఆ సంవత్సరము ఇంతకూ ఒక్క పార్టులోనే పాసయాడు. అత్తగారు అల్లుడికంటె ఎక్కువగా దుఃఖపడ్డారు. సెప్టెంబరు మార్చిలకు తిరిగి తిరిగి ఆశ వదలుకొన్నాడు. సరే ఆస్తి ఉందిగదా అదయినా పెట్టుకొని కాలక్షేపం చేస్తారుగదా అని ఊరటచెందింది సుభద్రమ్మ. ఏమి చెడుకాలమో ఏమోగాని నారాయణరావుకు ఎవరో ఇద్దరు ముగ్గురు స్నేహితులు బాగా నూరిపోశారు 'వ్యాపారము చేస్తే చిటికలో లక్షాధికారులవుతాం. ఈ వెధవ ముండ ఉద్యోగాలు చేసి పైఆఫీసర్లదగ్గర చీవాట్లుతినడమూ ఇంతేగాని మనకుస్వతంత్రజీవన మెక్కడుంటుంది' అని. మామగారు తన ఆఫీసులోనే గుమాస్తాగా చేర్పిస్తానని చెప్పారు. అయినా వినలేదు; గుమాస్తా పని తన అర్హతకు తగనిదని. తమ పిల్లవాడయితే వాలుగు తిట్లో తిమ్మో చెప్పేస్తారు. పరాయివాడిని బలవంతపెట్టడం బాగుంటుందా? 'సరే నీ యిష్టం' అన్నారు. ఎవ్వరికీ చెప్పకుండా స్నేహితులతో ఆలోచించాడు ఏ వ్యాపారం చేస్తే త్వరలో కోటికి పడగలెత్తుతామని. ఏ మనుకొన్నారో ఏమో సినిమాప్రొడ్యూసర్లుగా తయారయ్యారు. ఇద్దరూకలిసి 50 వేలయినా పెట్టుబడి పెట్టాలనుకొన్నారు. తనకేమో భూములమ్మితే గాని డబ్బురాదు. అమ్మదగ్గర మెల్లిగా యీ మాట చెప్పేసరికి ఆమె మండిపడింది. కళ్లనీళ్ళు పెట్టుకొంది కొంప నాశనము చెయ్యవద్దని. మేనమామలుగూడ ఎగిరిపడ్డారు. నిరాహారదీక్షపట్టేసరికి కోపంగానో తాపంగానో నీ తలపాడు ఎట్లయినా చేసికోమన్నారు. ఒక్కసారిగ పదెకరాలమ్మి ఇరవై వేలూ మూటగట్టి స్నేహితుడితో పట్నం చేరుకొన్నాడు. ఇది సుభద్రమ్మ శివరామయ్యలకు తెలిసేసరికి నిలువునా నీరయ్యారు. 'ఇంత కష్టపడి పెళ్లిచేసిందీ ఇందుకేనా? ఏదో మంచివాడనుకొంటే ఇంతపని చేశాడే. వాళ్లంతా అత్తా మామ బోధించారనుకోరూ?' అని వాపోయారు. పిల్లవాడి చుట్టాలంతా వీళ్లనే తిట్టిపోశారు మంచిసంబంధమే చేశామని.

కవి, డైరెక్టరూ వచ్చారు. ఇక కథ వ్రాయను మొదలుపెట్టారు. డైరెక్టరుకు ముందుగానే పదివేలిచ్చారు. మొదట్లోనే ప్రొడ్యూసర్లకూ డైరెక్టరుకూ మనస్పర్థ లేర్పడ్డాయి. డైరెక్టరు చక్కా తనదారి చూచుకొన్నాడు. పదివేలూ సమర్పించుకొని గుడ్లు మిటకరించారు. అంతకంటె ఇంకేం చేస్తారూ? కోర్టు కెక్కితే సినిమా అంతటితో ఆగిపోవలసిందే. మళ్ళీ ఇంకో డైరెక్టరును తీసుకొచ్చారు. ఆయన కథ చదివి చప్పరించాడు. మళ్లీ 'రెడ్ క్రెస్ మొదలాడు' బేరానికి దిగింది. కవికి బలేకోప మొచ్చింది. ఎన్నాళ్లూ మళ్లీ కథ రాస్తూ కూర్చుంటే తనకు జరగదని డైరెక్టరు త్రొక్కినదారే త్రొక్కాడు. మళ్లీ ఇంకొక కవి; ఆయనకు కట్నం. ఈవిధంగా ఒకప్రక్క డబ్బు ఖర్చయిపోతూవుంటే ఈ పిల్లకారంతా చేరి ఇక నలుగురి స్నేహితుల్ని వెంటేసుకొని ప్రొద్దున లేచింది మొదలు సాయంత్రం వరకూ కార్లలో తిరగడం, సినిమాలకు పోవడం, ఆ టాయిలెట్స్, ఆ డ్రెస్సులు చెప్పడానికే వీలు లేకుండా వుండేది. దీంతో డబ్బంతా దుబారా చేశారు. మెల్లిగా షూటింగు మొదలుపెట్టేసరికి చేతిలో డబ్బంతా ఖాళీ అయింది. ఆ వాటాదారు నారాయణరావును డబ్బు తెమ్మని తొందర సాగించాడు. స్నేహితుడి బాధ పడలేక అత్తగారింటికి వచ్చి కూర్చున్నాడు.

మెల్లిగా భార్యచెవిలో ఊదాడు డబ్బు కావాలని. పైగా భార్యతో 'నిన్నింత కష్టపెట్టాను అంత కష్టపెట్టా' నని రెండు బొట్లు కన్నీరు కార్చాడు. రాధమ్మ వంటింట్లోకి పోయి కూర్చుంది అమ్మ దగ్గర. 'అమ్మా! మీ అల్లుడికి డబ్బు కావాలటనే. ఇప్పుడు డబ్బు పెట్టకపోతే ఇరవై వేలూ పోతాయని చెప్పారమ్మా'

'పోతే పోనీ. మనతో ఒక్క మాటయినా చెప్పాడా? మా కుండే కష్టాలు ఎవరితో చెప్పుకోనూ? సుబ్బు ఒక్కటే కొని క్లోని దగుతూంది. పిల్ల ఏమైనా ఉందా. మందుల కిప్పుడు నూరురూపాయలు కావాల. మా కెవ రిస్తారు.'

'...............'

'మనకుమాత్రం అప్పెవరిస్తారు. పెండ్లి నాడు చేసిన అప్పు ఇంకా తీరనే లేదు. మంచి అల్లుణ్ణే దొరికాడు మన కర్మ కొద్దీ.'

ఎట్లో వెయ్యిరూపాయలు అప్పు చేసి అల్లుడికిచ్చి పంపారు. ఈసారి భార్యనుగూడ తీసుకపోయాడు పట్నం కాపురానికి. వాళ్ల ఆఫీసు మేడపైన ఒక గదిలో కాపురం పెట్టాడు. ఇంట్లో దర్జాగా జరుగుతూవుంది. కాఫీలు, ఫలహారాలూ, - అంతా పైపందాలోనే జరుగుతున్నాయి. వెయ్యిరూపాయిలు ఎలా పోయాయో తనకే తెలీదు. గట్టిగా అడిగితే స్నేహితుడు 'ఏం బ్రదర్. అంత నమ్మలేకుండా ఉన్నావే' అని వీపు చరుస్తాడు. ఒకటి రెండుసార్లు ఉండబట్టలేక అడిగేసరికి భగ్గుమన్నాడు. నారాయణరావు అసలే నోరులేని పెద్దమ౹. కక్కారు మనలేదంతటితో. అతని మాటంతే సుగ్రీవాజ్ఞ అయింది. డబ్బు డబ్బని వేధించుక తినసాగాడు. ఏమీ చేయలేక భార్య నగలన్నీ అమ్మివేశాడు.

కొన్నాళ్ళకు నారాయణరావుకే తెలివొచ్చింది. తన కప్పుడు ఇద్దరు పిల్లలు. ఎంతకాల 'మత్తగారిని బాధపెట్టడం? 'ఏదో గుమాస్తాపనిఅయినా చూచుకొందాం. వీళ్లేమో మీనమేషాలు లెక్కపెడుతూ కూర్చున్నారే కాని సినిమా మొదలుపెట్టేటట్లు లేదు. లాభ మివ్వకపోతే పోయాడు. నా అసలయినా ఇస్తాడో లేదో' అని ఒకటే కలవరపడజొచ్చాడు. తెల్లారే మామగారికి జాబు వ్రాశాడు ఏదో నౌకరి చూడమని. అదృష్టంకొద్దీ రెవిన్యూ ఇన్స్పెక్టరయ్యాడు. స్నేహితులంతా పోవద్దని చెప్పారు. వాటాదారు అసలే మాట్లాడలేదు. ఎవ రేమన్నా లెక్కచేయకుండ ఉద్యోగంలో చేరాడు. సినిమా ఇంకా పూర్తి కానేలేదు.

★

★ విచిత్రవిజయం ★

లాసాకి 300 మైళ్లలో తూర్పు టిబెట్‌లో ఉన్న చాండో దుర్గాన్ని చీనా కమ్యూనిస్టులు కేవలం దీపావళి బాణ సంచాతో జయించిన విచిత్ర యుద్ధాన్ని ఒక టిబెట్ ప్రభుత్వోద్యోగి వివరించాడు. ఈ విచిత్ర యుద్ధంలో ఒక్క ప్రాణికూడా నష్టపడలేదు.

ఈ కోటను దలైలామా సైన్యంలోకెల్ల సమర్థులైనవారు మూడు వేలమంది కాపాడుతున్నారు. ఒకనాడు అర్ధరాత్రి వేళ చాండో దుర్గంలోనివారికి పెద్దశబ్దం వినపడింది. ఆకాశమంతా రంగుల రాకెట్లతో, బాణసంచాతో వెలిగింది. నగరవాసులంతా మేలుకున్నారు. కోళ్లుకూశాయి. కుక్కలు మొరిగాయి. చాండోదుర్గాన్ని కమ్యూనిస్టులు చుట్టుముట్టారని పుకారు పుట్టింది. కాని వాస్తవంగా కమ్యూనిస్టులు దుర్గానికి కొంతదూరంలో దాక్కున్నారు.

దుర్గాన్ని రక్షిస్తున్న జనరల్ నగాబూ భయపడ్డాడు. పెద్ద సైనికసమూహం ముట్టడించిందని ప్రకటించి, పొట్టి గుర్రాలకు జీనులు వేసి పశ్చిమ దిశగా పారిపోయాడు.

నాయకుడు లేని టిబెటన్ సేనలు ఆయుధాల్ని విసిరేసి, కనిపించని శత్రువుకు దూరంగా పారిపోయారు.

తెల్లవారేసరికి ముట్టడి చేసినది గుప్పెడు మందిలేరనీ, వారైనా రాత్రివేళ బాణసంచా కాల్చి వెళ్ళిపోయారనీ తెలిసింది. ఈవార్త తెలియగానే జనరల్ నగాబూ తిరిగివచ్చి తన సైనికుల్ని చేర్చుకున్నాడు. కాని ఈ లోగా కమ్యూనిస్టు సైనికులు ఒక్క తుపాకి పేల్చకుండా, ఒక్క ప్రాణిని చంపకుండా దుర్గంప్రవేశించి, లోపల బురుజుల చాటున దాగారు. టిబెటన్ సైనికులు దుర్గంప్రవేశించగానే, కమ్యూనిస్టులు పోరాడ నవసరం లేకుండానే బంధించారు. జనరల్ నగాబూకూడా చిక్కాడు.

కాని ఖైదీల్ని దగ్గర కత్తులుంచుకోవద్దని కమ్యూనిస్టులు చెప్పారు. ఇంతే కాదు. చీనా కమ్యూనిస్టు సైనికులతో సమానంగా జీతాలు ఇస్తారని కూడా చెప్పారు. తిన్నంత ఆహారం పెట్టారు. ఇళ్ళకు తిరిగిపోవాలనుకున్న వాళ్ళని వెళ్ళవచ్చన్నారు. ప్రజాసైన్యంలో చేరదల్చినట్లయితే ఆహ్వానిస్తామన్నారు.

"కమ్యూనిస్టుల్ని జయించడం అసాధ్యం" అని జనరల్ నగాబూ లాసా ప్రభుత్వానికి తెలియపరిచాడు. రాయబారాలకి సమ్మతమే నని టిబెట్ ప్రభుత్వం పెకింగ్ నగరానికి తెలియపరిచింది. ★

రోహిణీ పిక్చర్సు వారి

★ "నిర్దోషి" ★

[తెలుగు సాంఘికచిత్రం]

★

సంభాషణలు : కే. జి. శర్మ, శ్రీ శ్రీ, సదాశివబ్రహ్మం, ఆత్రేయ.
పాటలు : శ్రీ శ్రీ, కే. జి. శర్మ.
ఫొటోగ్రఫీ : పి. ఎల్. రాయ్.
ఆర్టు : సి. హెచ్. ప్రసాద్.
సంగీతం : ఘంటసాల, పద్మనాభం.
ప్రొడక్షన్, డైరెక్షన్ : హెచ్. ఎం. రెడ్డి.
స్టూడియో : నెప్ట్యూన్.
తారాగణం : అంజలి, ముక్కామల, జి. వరలక్ష్మి, ప్రభాకర్, లక్ష్మీకాంతం, దొరస్వామి, చంద్రశేఖర్, మధు, పండిట్ రావ్, చంద్రశేఖర్ వగైరా.

విజయ (ముక్కామల) అనే బారిష్టరును అతని మేనత్తకూతురు తార (జి. వరలక్ష్మి) పెళ్లాడాలని తహతహ లాడుతూ ఉంటుంది. తార విజయను ప్రేమించలేదు గాని అతని సంపాదననూ, కీర్తినీ ప్రేమించింది. ఆమె హృదయంమాత్రం మరొక యువకుణ్ణి (చంద్రశేఖర్) ప్రేమించింది. విజయకు కూడా తారమీద ఏ మాత్రమూ ప్రేమ లేదు. అతను తన పరిచారకుడైన మధు అనే కుర్రాణ్ణి వెంటబెట్టుకుని పల్లెపట్టుకు వెళ్లి అక్కడ నిర్మల (అంజలీదేవి) అనే పిల్లను చూసి ప్రేమించి, ఆమె ప్రేమను చూరగొంటాడు. విజయ బారిష్టరని తెలియకనే నిర్మల అతనిని పెళ్ళాడేస్తుంది. ఇద్దరూ కలిసి తిరిగి వచ్చిన తరవాత తాను చాలా ధనికుణ్ణీ, పేరు ప్రతిష్టలు గలవాణ్ణీ పెళ్ళాడానని నిర్మల తెలుసుకుంటుంది.

నిర్మలా విజయల వివాహం ఒకవంక తారకూ, మరొకవంక చంద్రయ్య (ప్రభాకర్) అనే వాడికీ కూడా ఆశాభంగం కలిగిస్తుంది. చంద్రయ్య నిర్మల ఉండిన గ్రామంవాడే. ఆమెను పెళ్లాడటానికి వ్యర్థ ప్రయత్నాలు చేశాడు. నిర్మలను చూడటానికి ఆమె తలిదండ్రులు పట్నం వచ్చినప్పుడు చంద్రయ్యకూడా వారి వెంట వస్తాడు.

నిర్మలా విజయుల అన్యోన్య దాంపత్యానికి ఏ విధంగానైనా చిచ్చు పెట్టటానికి కంకణం కట్టుకున్న తార ఈ పనికి గాను చంద్రయ్యను వినియోగించు కుంటుంది. ఇద్దరూ చేరి ఒక పన్నాగం పన్నుతారు. ఆ ఫూళ్లో ఉండే ఒక నాట్యగత్తె (అంజలీ చేయబడిన నాటకాన్ని. ఏట్లాగైనా విజయ చూసేలాగున తార పన్నుగడ పన్నుతుంది. తన భార్య నిర్మల చంద్రయ్య ఒళ్లో వాలి సరసాలాడడం చూసే సరికి విజయకు మతి పోతుంది. అతను ఇంటికి వచ్చి గర్భవతిగా ఉన్న నిర్మలను ఇంటినుంచి బయటకి గెంటేస్తాడు.

నిర్మల ఖాళీ జేసిన స్థలంలో తాను గట్టిగా తిష్ట వెయ్యటానికని తార చంద్రయ్యనౌకరు చేత నిర్మల తలిదండ్రులున్న ఊళ్లో నిర్మల మొగుణ్ణి వదిలేసి లేచిపోయిందని పుకారు వేయిస్తుంది. పట్నంలో తానే స్వయంగా ఈ ప్రచారం చేస్తుంది.

తన కుమార్తె అటువంటి పని చేస్తుందని కలలోకూడా నమ్మలేని నిర్మల తండ్రి (దొరస్వామి) నిజం తెలుసుకోవటానికి తన అల్లుడింటికి వచ్చి అక్కడ తారద్వారా "నిజం" తెలుసుకుని. స్వగ్రామానికి తిరిగి పోతాడు. పరువు మర్యాదలను ప్రాణప్రదంగా భావించుకునే నిర్మల తల్లిదండ్రులు ఉన్న ఊళ్లో పరువు పోగొట్టుకుని ప్రాణత్యాగం చేస్తారు. తాను చేసిన అపరాధం ఎటువంటిదో ఎరగని అమాయిక నిర్మల తన తండ్రి ఇంటికివచ్చి తల్లిశవాన్నీ, దూలానికి వేళ్లాడే తండ్రిశవాన్నీ చూస్తుంది.

దేవి నిర్మలనుపోలిఉంటుంది. తనభర్త నిః అనే దానిని మరిగి తనను సరిగా చూడ లేదనీ, నాట్యగత్తె నిర్మలలాగే వేషం కుని చంద్రయ్యతో ప్రణయంనటిస్తే తనః బుద్ధిమారి నిర్మలను వదిలేసి తనతో సరి ఉంటాడని తార నాట్యగత్తెతో బొ తుంది. నాట్యగత్తె ఈ నాటకం ఆడటా అంగీకరిస్తుంది. పబ్లిక్ పార్కులో విర్పా ఆ తరవాత తండ్రి రాసిపెట్టిన ఉత్త చూసుకుని తన కీ అగచాట్లన్నీ తె- పెడుతూ పైకి సానుభూతి నటిస్తున్న మా లమారి తారేనని తెలుసుకుంటుంది.

నిర్మల ఒక కుమారుణ్ణి కని ఆ బిడ్డ కూడా భర్త దగ్గిరికి తిరిగివచ్చి తాను నిః రాధి నని చెప్పుకొన ప్రయత్నిస్తుం అయితే అప్పటికే తార ఉచ్చు విజ మనస్సుమీద బాగా బిగిసి ఉండటంవ నిర్మల ప్రయత్నాలు విఫలమౌతాయి.

ఈ సమయానికి చంద్రయ్యకు జ్ఞా దయం కాస్త అవుతుంది. తన మని అవుతుం దనుకొని ఇంత దుర్మార్గా ఒడిగట్టిన అమాయకుడు చంద్రయ్య తా తనను పెళ్లాడదనీ, విజయను పెళ్లాడుతు దనీ తెలుసుకోవటమే కాక తను చేసి దుర్మార్గం నిర్మల జీవితాన్ని తాను అః కొన్నదానికంటె చాలాదూరం నాశన చేసిందనికూడా తెలుసుకుంటాడు. తా మీద తిరగబడాలని యత్నిస్తాడు. కా "సాక్ష్యం" తన మీద లేదనీ, అంత చంద్రయ్యమీదనే ఉన్నదనీ తార అత తెలియజెప్పుతుంది. చంద్రయ్య కుక్క పేను అవుతాడు. అయితే, తనగుట్టు నిర్మ లకు తెలిసిపోయిందని తెలుసుకోగానే తార ఆమె మీద కపట సానుభూతి చూపటం మాని ఆమెను కొడుతుంది. ఇది చూసి చంద్రయ్య పూర్తిగా తారను ద్వేషిస్తాడు.

నిర్మల తన భర్తను ఆఖరుసారి ప్రార్థించి విఫలురాలై నీటిలోపడి ఆత్మహత్య చేసుకొన యత్నిస్తుంది. అది విజయ చూసి కూడా పైకి చలించడు. అతను నేరుగా ఇంటికివచ్చి అక్కడ తన భార్య—అంతకు మునుపే ఆత్మహత్య చేసుకున్న నిర్మల— ఉండటం చూసి నిర్ఘాంతపోతాడు. కాని ఆమె నిర్మల కాదు, నాట్యగత్తె. నిర్మల తన మూలంగా ప్రాణాలు తీసుకున్నదని తెలిసి నాట్యగత్తె తాను ఆడిన నాటకం కాస్తా బయటపెడుతుంది. తార తనకు చేసిన అపచారమూ, తాను నిర్మలకు చేసిన అపచారమూ కూడా విజయ

లిసివస్తాయి. అతను వాళ్లు తెలిని ఆగ్రహంలో వెళ్లి తారను గొంతుపిసి నేరుగా పోలీసుల వద్దకు వెళ్ళి తాను భార్యను చంపాననీ, తారను గొంతుపిసిననీ చెబుతాడు. అయితే తార చావదు. ఆమె కొంచెం కోలుకుని విజయద రిపోర్టు చేస్తూ పోలీసులకు టెలిఫోనుస్తుంది. విజయ చెయ్యాని పనిని చంద్రయ్య నౌకరు చేస్తాడు—అతడామెను పిస్తోతో కాల్చి చంపుతాడు.

ఇంతకూ నిర్మల చావలేదు. ఆమెను వెనుంచి ఎవరో రక్షించి భర్తవద్దకు స్తారు. అవసాన దశలో ఉన్న నిర్మల ర్త ఆక్రోశానికీ, బిడ్డ ఏడుపుకూ తెప్పరిల్లి మ్య ప్రపంచంలో పడుతుంది. విజయ ర్యా బిడ్డలతో సుఖంగా ఉంటాడు.

ఇది సాంఘిక వ్యవస్థమీద కన్న వ్యక్తుల మనస్తత్వాల మీదా, మంచి చెడ్డల మీదా ఆధారపడి రచించిన కథ. హిందీ చిత్రాల కథలు సగానికిపైగా ఈ ధోరణిలోనే ఉంటాయి. ఇటువంటి కథలలోని పాత్రలు వాస్తవ ప్రమాణాలలో గాక భూతద్దంతో చూపినట్టుగా కనిపిస్తారు. అందుచేత జీవితం కలిగించే భావాలనే ఇటువంటి చిత్రాలు మరింత ఘాటుగా కలిగించి మరవరాని అనుభవాల కింద లెక్కకు వస్తాయి. "నిర్దోషి" కథ జానపద చిత్రాలన్నిటికన్నా వెయ్యిరెట్లు మెరుగు కావటమేగాక, సామాన్య సాంఘిక చిత్రాల కథలలోకూడా చాలావాటికంటె ఎంతో మెరుగైనది. తెరమీద మనం చూసే కథలో అక్కడక్కడా కప్పదాటున్నాయి. చంద్రయ్యనౌకరు కర్రతో కొట్టిన తరవాత మొదలుకొని పిల్లవాణ్ణి ఎత్తుకుని భర్తకోసం వచ్చేవరకూ గల నిర్మల అనుభవాలు మనం చూడం. ఆమె నీటిలోపడి మునిగిపోయిన తరువాత రిక్షాలో ఆమెను భర్తదగ్గిరికి తెచ్చేవరకూ ఆమె అనుభవం కూడా మనం చూడం. నిర్మల బతికిన తరవాత చంద్రయ్యా, అతని నౌకరూ ఏమైనారన్నది కూడా మన ఊహకే వదలబడింది.

చిత్రం ముగింపులో దర్శకుడికి చెయ్యీ, కాలూ ఆడలేదని స్పష్టంగా కనిపిస్తుంది. నిర్మల నిర్దోషిత్వం రుజువు కావటమూ, తార పాత్రకు ఉద్వాసన చెప్పటమూ, భార్యాభర్తలను కలపటమూ కొద్దిసేపట్లో చూపవలసి రావటంవల్ల కొంతవరకు ఈచిక్కు ఏర్పడింది. ఆఖరుదాకా నిర్మల



రోహిణీవారి "నిర్దోషి"లో ప్రధాన పాత్రలు: బారిస్టరు విజయ (ముక్కామల), అతని భార్య నిర్మల (అంజలీదేవి)



"నిర్దోషిలో" నాట్యగత్తెగాకూడా నటించిన

ం గురించి సస్పెన్సు ఉంచి మన టు ఆమెను బతికించాలని ప్రయత్నిం చేత ఈ చిక్కు మరింత జాస్తి ది. ఈ తొక్కులాటలో నిర్మ ఎవరో నీటినుంచి బయటికి తీసినట్టు టానికీ, తార హత్యను గురించి టానికీ అవకాశం లేదు. అయితే చేత తారగొంతు పిసికించటమూ, పోలీసులకు టెలిఫోన్ చెయ్యటమూ, పోలీసుల దగ్గిరికి వెళ్లి తాను రెండు లు చేసినట్టు చెప్పటమూ మొదలైనవి సి, విజయకు తన రహస్యం తెలియ తార అతనిమీద, నిర్మలను హత్య న్న ఆరోపణచెయ్య ప్రయత్నించి . ఆమెను పోలీసులు పట్టుకున్నట్టూ తే డైరెక్టరుకు ఆఖరు భాగంలో పని త సుకరమయ్యే దేమో.

త్ర రచన:

థలోకల్లా చెప్పుకోదగినది పాత్రరచన. పాత్రలకన్నా అతి తెలివిగా రచించ ర పాత్ర, అతి సమగ్రమైన పాత్రకూడా, రది. ఈమె తన దుర్మార్గాన్ని ఎవరి ర ఎంత ఉపజ్ఞతో కప్పి పెట్టినదీ, ఇతరు గోతిలోకి తోసేటప్పుడు తన క్షేమాన్ని త భద్రంగా రక్షించుకున్నదీ ఎంతో ప్రణ్యంతో చూపబడింది.

నిర్మల యొక్క నిష్కల్మషహృద యమూ, ప్రగాఢ విశ్వాసమూ చాలా క్కగా చిత్రించబడ్డాయి. విజయ సహజ ార్యమూ, భ్రమకులోనై అతను పడిన ంతర్గంగిక వేదనా కూడా నిర్దుష్టంగా త్రించబడ్డాయి.

ఈ చిత్రంలోగల పాత్ర రచనను గురించి లంగా ఒక్కముక్క చెప్పవచ్చు. ందులో అన్ని పాత్రలూకూడా రక్త ంసాలు కలిగినవి. ఇందులో చచ్చు దు. అన్నిటిలోనూ చావ ఉన్నది. ఇటు ంటి చావా, పటిమా గల పాత్రలు తెలుగు సినిమా చిత్రాలలో అరుదు. అయితే ఇందు నే ఒక లోపంకూడా ఇమిడి ఉన్న దేమో. పాత్రలన్నీ దేవతలుగానూ, రాక్షసులుగానూ విభజించబడ్డాయి. నిర్మలా, విజయా, మధూ మొదలైన పాత్రలు దేవతలు. తారా, చంద్రయ్యా రాక్షసులు. ఆఖరుకు అల్ప పాత్రలలో కూడా ఈ దేవత్వం, రాక్షసత్వం నిరూపించబడింది. తారదగ్గిర పనిచేసేది రాక్షసి, చంద్రయ్య నౌకరు రాక్షసుడు, ఆఖరుకు విజయతండ్రి కూడా రాక్షసగణంలోవాడే. పాత్రల తారతమ్యాన్ని ఇంతమారం తీసుకుపోవలసిన అవసరం లేదు. ఇంకొక టేమంటే ఏ పాత్రలోనూ సహజ దౌర్బల్యం - పరిస్థితుల ప్రభావానికి ఇష్టంలేకుండా తల ఒగ్గే లక్షణం - లేదు. పరిస్థితులవల్ల మారే పాత్రలు ఈ చిత్రంలో విజయా, చంద్రయ్య నౌకరూ, నిర్మల తండ్రీ. వీరిలో ఒక్క విజయ పాత్రకే ఈ చివర నుంచి ఆచివరకు ఊగే అవసరం ఉన్నది. మిగిలిన రెండు పాత్రలకూ అటువంటి అవసరం కనిపెంచదు. అయినా అవి ఊగుతాయి— నిర్మల తండ్రి తార మాటలు నమ్మి ఆత్మహత్య చేసుకుంటాడు. చంద్రయ్యనౌకరు తారను హత్యచేస్తాడు.

పాత్రపోషణ-నటన:

మంచి స్క్రిప్టూ, పాత్రోచితమైన సంభాషణలూ, దర్శకత్వంలో సిద్ధహస్తతా తోడ్పడటంవల్ల "నిర్దోషి" చిత్రంలో పాత్రలన్నీ చక్కగా పోషించబడ్డాయి. అందులోనూ ప్రత్యేకించి నటనా సామర్థ్యం చూపినవారు జి. వరలక్ష్మి, అంజలీదేవీ, ముక్కామలా, ప్రభాకర్. జి. వరలక్ష్మి ఎంతో కష్టమైన పాత్రను అతిసహజంగానూ, సునాయాసంగానూ, సమగ్రంగానూ నటించింది. ఈమె నటనా సామర్థ్యానికి ఈమె పూర్వం ధరించిన పాత్రలన్నిటికన్నా ఇది మంచి నమూనాగా చాలా కాలం నిలబడగలదు. అంజలీదేవిని గురించి కూడా అమాటే చెప్పవచ్చు. ఒకటో, అరో చిత్రాలు మినహాయిస్తే మిగిలిన చిత్రాలలో ఆమె తన తళుకుతోనూ, నృత్యంతోనూ మాత్రమే ఇంతవరకు ప్రేక్షకులను బలంగా ఆకర్షిస్తూ వచ్చింది. ఇప్పుడామె ధరించిన పాత్ర కేవలమూ మూర్తీభవించిన అమాయికత్వం, మంచితనం. ఈ పాత్ర యొక్క అనుభూతికూడా అటు స్వర్గసౌఖ్యమూ, ఇటు నరకజ్వాలలూ. ఇది ఎంత మంచి నటికైనా రెండు ఊపులు ఊగించే పాత్ర. అటువంటి పాత్రను అంజలి చాలా సమర్థతతో నిర్వహించింది.

నాయక పాత్ర ధరించటం ముక్కామలకు ఇదే ప్రథమం. అందులోనూ ఇది నవ రసాలనూ ఒప్పించవలసిన పాత్ర. ఈ పాత్రను ముక్కామల విజయవంతంగా నిర్వహించాడు. అతను ఈ పాత్ర పోషణలో హాస్యమూ, ప్రణయమూ, కోపమూ, పశ్చాత్తాపమూ, విహ్వలత్వమూ మొదలైనవని నటించటంలో సంప్రదాయసిద్ధంగా చేసే నటనను మాత్రమే ప్రదర్శించక అందులో వ్యక్తిత్వంకూడా ప్రదర్శించి విజయ పాత్రకు జీవం కలిగించాడు. అయితే స్క్రిప్టులో ఆఖరు భాగాలు తికమక అయిన కారణంగా ఆ భాగాలలో ముక్కామల నటన తగినంతగా రక్తి కట్టలేదు. అది అతని తప్పుకాదు.

చంద్రయ్యపాత్ర దుష్టపాత్రఅయినప్పటికీ హాస్యపాత్ర ఈపాత్రనునిర్వహించటంలో ప్రభాకర్ మూడు మూర్ఖులా పల్లెటూరివాడల్లే రాణించనప్పటికీ చివరదాకా తన పాత్రను రక్తికట్టించుకుంటూనే వచ్చాడు. నిర్మల తండ్రిగా దొరస్వామి చేసిన నటన ఎంతో నిండుగా ఉన్నది.

మధు కుర్రవాడే గాని హాస్యమూ, కరుణా బాగా ఒప్పించాడు.

మొత్తంమీద అందరి పాత్ర పోషణలోనూ సమంగా కనిపించేది సహజత్వం. చాలావరకు పాత్రల అన్యోన్యం కూడా స్వాభావికంగా ఉంది. కథలో వాస్తవికత లేని లోపాన్ని ఈ స్వాభావికత్వం చాలా వరకు కప్పేసి, చూసేది యథార్థమనే విశ్వాసం ప్రేక్షకులకు కలిగిస్తుంది. ఇది హెచ్. ఎం. రెడ్డి దర్శకత్వంలో గల ప్రతిభ. సరి అయిన సంభాషణలు కూడా దీనికి తోడ్పడ్డాయి.

"నిర్దోషి"లోని పాటలుకూడా మాటల్లాగే సహజరగానూ, అందరికీ అర్థమయేవిగానూ, భావాలు కలిగీఉన్నాయి. మన సినిమా పాటలు వినిపించటంగాని, అర్థం కావటంగాని ఆచారం లేదు.

పాటల సంగీతంలో చెప్పుకోదగిన ప్రత్యేకత లేదు. మట్లు చాలాభాగం అనుకరణాలు. కాకపోయినా "నిర్దోషి" ప్రజాదరణకొరకు పాటలమీద ఆధారపడే చిత్రం కాదు. చిత్రం యొక్క జీవానికి ఆధారభూతమైన బాక్ గ్రౌండ్ సంగీతం మటుకు బాగున్నది.

హెచ్. ఎం. రెడ్డి చిత్రనిర్మాణానికి దూరమై పూర్తిగా ఒక దశాబ్దం గడిచి ఉంది. తిరిగి ఆయన "నిర్దోషి" వంటి ఉత్తమ చిత్రంతో తిరిగి రావటం తెలుగు చిత్రపరిశ్రమకు శుభసూచకం. జానపద చిత్రాలకన్న, సరిగా తయారుచేసిన సాంఘికచిత్రాలే బాగా ప్రజల ఆదరం సంపాదించగలవని "సంసారం" లాగే "నిర్దోషి" కూడా రుజువు చేస్తుందని ఆశించవచ్చు. ఇటీవల వెలువడిన కొన్ని జానపద చిత్రాలతో సినిమా మీదనే విరక్తిపుట్టినవారు తప్పక చూడదగిన చిత్రం "నిర్దోషి". ★

సినిమా:

పటేల్ శాంతారాంల దుమ్ములాట

★

ఇండియానుంచి వెలువడే సినిమాపత్రికలలో మొట్టమొదటిదిగా భావించదగిన "ఫిల్మిండియా" సంపాదకుడు బాబూరావుపటేల్ తన పత్రికయొక్క ఫిబ్రవరి సంచికలో, సుప్రసిద్ధ చిత్రనిర్మాతా, దర్శకుడూ, ఫిలిమ్ సలహాసంఘ సభ్యుడూ వగైరా అయిన వి. శాంతారాంను తూర్పారబట్టాడు. కారణం: బాబూరావుపటేల్ "బ్లాక్ మెయిల్" చేశాడని శాంతారాం మరో సినిమాపత్రికలో బహిరంగంగా ప్రకటించాడు.

అవతలివాడి రహస్యం ఏదైనా బయటపెడతానని బెదిరించి వాడిదగ్గిర డబ్బు గుంజటం "బ్లాక్ మెయిల్".

చిత్రనిర్మాతలకూ సినిమాపరిశ్రమలకూ మధ్య ఎల్లప్పుడూ ప్రచ్ఛన్నంగా సాగే సంఘర్షణ శాంతారాం, పటేల్‌ల విషయంలో ఒక నూతనపరిణామదశను అందుకున్నది.

బాబూరావుపటేల్ చిత్రనిర్మాతలను "బ్లాక్ మెయిల్" చేశాడా అన్నది అసలు ముఖ్యవిషయం కాదు. తాను బ్లాక్ మెయిల్ చేసినట్టు ఎవరన్నా రుజువుచేస్తే 10 వేల రూపాయలు బహుమాన మిస్తానని అదివరకే బాబూరావుపటేల్ బహిరంగంగా ప్రకటించిఉన్నాడు; ఇప్పుడా మొత్తాన్ని 25 వేలు చేశాడు. బాబూరావుపటేల్ "బ్లాక్ మెయిల్" చేసినట్టు బహుశా ఎవరూ నిరూపించలేరు. బాబూరావుపటేల్ ఉట్టి పుణ్యానికి 25 వేలు పోగొట్టుకునేవాడు కాడు. అదీ కాక బాబూరావుపటేల్ చాలా పెద్దమనిషి అని 41 మంది చిత్రనిర్మాతలు వగైరా అదివరకే రాసిఇచ్చారట.

ఆఖరుకు శాంతారాంకూడా ఈ 25 వేలు సంపాదించుకునేట్టు కనపడదు. శాంతారాం ఆరోపణల్లో బాబూరావుమీద నాలుగు రాళ్లు వేద్దామనే ఆవేదనే తప్ప ఆత్మవిమర్శ ఏమీ ఉన్నట్టు కనపడదు. శాంతారాంమీద బాబూరావు నల్లేరుమీద బండి నడిచినట్టు నడిచాడు.

మన దేశంలో చిత్రనిర్మాతలకూ సినిమాపత్రికలకూ గల సంఘర్షణే మనం ముఖ్యంగా గమనించదగినది. బ్రహ్మని తిమ్మని, తిమ్మని బ్రహ్మ చేసే శక్తి ప్రతి సినిమాపత్రికకూ—ఎంతో ఎచ్చు పత్రికకుకూడ అంతో ఇంతో ఉంటుంది. "ఫిల్మిండియా" వంటి పత్రికకు ఈ శక్తి చాలా హెచ్చుగా ఉంటుంది. బాబూరావు "బ్లాక్ మెయిల్" చేసినట్టు ఎవరూ నిరూపించకపోయినప్పటికీ, అతన్ని మనస్ఫూర్తిగా ద్వేషించే చిత్రనిర్మాతలు చాలామంది ఉన్నట్లయితే ఆశ్చర్యం లేదు. "ఫిల్మిండియా" చాలా మందికి లేని కీర్తిని తెచ్చింది. ఉన్న కీర్తిని ధ్వంసం చేసింది. దీనికి శాంతారామే ఉదాహరణ. శాంతారాంకు "చదువూ, సంస్కారమూ, వికాసమూ, విచక్షణా" లేవని ఇప్పుడు మనకు తెలియజెప్పే ఈ "ఫిల్మిండియా" పత్రికే 1935 లో ప్రారంభమయిన నాటినుండీ శాంతారాం "ప్రభాత్"లో ఉన్నంతకాలమూ ఆకాశాని కెత్తేసింది. ఆటుతరవాత క్రమంగా ఈ పత్రిక శాంతారాంను విమర్శించటం, వెటకారం చెయ్యటం, "బయటపెట్టటం" మొదలైనవి చేస్తూవస్తున్నది.

సినిమాపత్రికలు ఎవరినీ "బ్లాక్ మెయిల్" చెయ్యనక్కర్లేదు. ఎవరి రహస్యాలూ తెలుసుకోనక్కర్లేదు. సినిమా పత్రికా సంపాదకుడు విమర్శించటంలోనూ, ప్రచారంలోనూ నేర్పరి అయి పరితలను ఆకర్షించగలిగితే ప్రకటనలద్వారా "సక్రమంగా"నే బోలెడంత ఆర్జించుకుంటూ, పైపెచ్చు సినిమారంగంలో నాలుగురాళ్లు సంపాదించుకునే వ్యక్తులపై అదృశ్యంగా కొరడా ఝుళిపించవచ్చు. సినిమా చిత్రనిర్మాణం ఎంత సక్రమ వ్యాపారమో, సినిమా పత్రికలు నడపటంకూడా అంత సక్రమ వ్యాపారమే. ప్రపంచాన్నీ, ప్రజలనీ ఉద్ధరించే పరమాశయం సినిమాచిత్రాల కెంత ఉన్నదో, సినిమాపత్రికలకూ అంతే ఉంటుంది. కాకపోతే సినిమాపరిశ్రమలో గల అంతులేని లాభాలు ప్రజలకు గల "భ్రమ"లమీద పూర్తిగా ఆధారపడి ఉంటున్నది. ఈ భ్రమలను పెంపొందించటానికి తెలివైన ప్రచారం ఎంత బాగా ఉపయోగపడుతుందో, కటువైన విమర్శ అంత బాగా ఆ "భ్రమ"లను తొలగించగలదు. అందుచేత, కడవంత గుమ్మడికాయా కత్తిపీటకు లోకువైనట్టు, ఇంత పెద్ద సినిమాపరిశ్రమ బతుకూ సినిమాపత్రికలను నడిపేవారి చేతిలో ఉన్నది.

సినిమాచిత్రాలు నిజంగా ప్రజలను ఉత్తేజపరచటానికే తీయటం జరిగితే, అవి మన సాంఘికచరిత్రలో ఒక విశిష్టస్థానం ఆక్రమించటానికి కృషి జరిగితే, ప్రజలే వాటికి నిజమైన విమర్శకులనే పరిస్థితి ఏర్పడితే సినిమాపత్రికలు ఈ "కత్తిపీట" ధర్మం నెరవేర్చలేకపోను. కాని మన పరిశ్రమలో అటువంటి వాంఛనీయపరిస్థితులు లేవు. ప్రస్తుతం మన చిత్రనిర్మాతలూ, నటులూ కేవల సంస్కారశూన్యులు కావటమో, సంస్కారమాన్యులవలె నటిస్తూ చిత్రాలు తీయటమో జరుగుతున్నది. సినిమాచిత్రనిర్మాణానికి మార్గదర్శకంగా ఉండి ఒరవడి దిద్దుతున్నది ప్రజలలో గల క్షుద్రాతిక్షుద్రమైన అభిరుచులు. కాస్త సంస్కారం గల నిర్మాతలూ, నటులూ పొరపాటున ఈ పరిశ్రమలోకి అడుగుపెడితే వారు అడుగడుగునా తమ సంస్కారంతో సంఘర్షణపడుతున్నారుగాని ఆ సంస్కారాన్ని ఊతగా మాత్రం తీసుకోవటం లేదు. ఎక్కడన్నా ఒకరు దారితప్పి తమ సంస్కారాన్ని నమ్ముతూఉంటే వారు త్వరలోనే అడుగుకు దిగిపోతున్నారు. బలీయమైన సాంఘిక నియమం ఒకటి ఈ పరిస్థితులకు ఆధారభూతంగా ఉన్నది. ఈ నియమాన్ని ధ్వంసం చెయ్యగల ప్రయత్నం ఎక్కడా కనబడదు.

ఇటువంటి పరిస్థితిలో సినిమా పత్రికలు రబ్బరుబెలూనులవంటి తారలకు గాలి కొట్టి ఆకర్షవంతంగా చెయ్యటానికీ, వాటికి చిల్లి పొడిచి వికృతంగా చెయ్యటానికీ, స్వయంగా చిత్రాలనుగురించి మంచిచెడ్డలు తెలుసుకోలేని అసంఖ్యాకులైన సినిమా ప్రేక్షకులకు అభిరుచులూ, అభిప్రాయాలూ అందించటానికి మాత్రమే పనికివస్తున్నాయి. (ఒక్క ఉదాహరణ చాలు. "ఫిల్మిండియా" పత్రిక ఖరీదు

మూడు రూపాయలు. అందులో నాలుగైదు చిత్రాలను గురించి విమర్శ ఉంటుంది. ఈ డబ్బు ఖర్చుపెట్టి ఎవరైనా ఆ చిత్రాలను చూసి తమ స్వంత అభిప్రాయాలు ఏర్పరచుకోవచ్చు. కాని "ఫిల్మిండియా"లో వెలువడే విమర్శలనుబట్టి చిత్రాలు చూసే వాళ్లు దేశంలో అనేక వేలమంది ఉన్నారు!)

సినిమా పత్రికలు అచ్చగా సినిమా కళాభివృద్ధికోసమే కృషిచేస్తాయనీ, నటులను గురించి, చిత్రాలనుగురించీ పచ్చి సత్యమే రాస్తాయనీ సినిమాపత్రికలు కొనేవారు భ్రమపడరు. ఏ సినిమాపత్రిక అయినా కొన్ని నెలలపాటు విడవకుండా చదివినట్టయితే ఆ పత్రిక కొన్ని నెలలపాటు కొందరు కొందర్ని అభిమానించటం, ఆవరించటం, ఆకాశానికెత్తటం కనిపిస్తుంది. మామూలు పత్రికలు దీనికి అభ్యంతరం చెప్పరు. తెరమీద సినిమా కామెరా ఎవరిని క్లోజప్‌లో చూపితే ప్రేక్షకులు వారినే చూస్తారు. సినిమా పత్రికాధిపతులూ అంతే. ఎవరినిగురించిన ప్రచారం తమ బుర్రల్లో కెక్కితే వారికే అగ్రస్థానం ఇస్తారు. సినిమాపత్రికల ఈ అలవాటు గురించి కోపతాపాలెవరికంటే ఆ పత్రిక చేత తాత్కాలికంగా దూరంగా ఉంచబడినవారికి.

"ఫిల్మిండియా"వంటి పదునైన పత్రికలో కూడా ఇదే కనిపిస్తుంది. ఈ పత్రిక విడవకుండా చదివేవారి అభిమానాలు ఒక్కొక్క కాలమందు కొందరు తారలపైనా, చిత్రాలపైనా కేంద్రీకరించబడి ఉంటాయి. అదే సమయంలో వారికి మరి కొందరు తారలమీదా, చిత్ర నిర్మాతల మీదా, చిత్రాలమీదా ఏవగింపు కూడా పెరుగుతూ ఉంటుంది.

సినిమా పత్రికలకు గల ఈ అద్భుత శక్తిని నిందించాలంటే ముందుగా సినిమా పరిశ్రమను నిందించాలి. సినిమాపరిశ్రమ ప్రజలను బాగుపరచటానికి కాక, మభ్యపరచటానికి సాగుతున్నది. అందుకనే సినిమా పత్రికలకింత శక్తి. అందుకనే సినిమా పత్రికలను మనస్ఫూర్తిగా ద్వేషించే నిర్మాతలే వాటి ఆదరంకోసం పోటీ చేస్తారు. వీళ్లు గత్యంతరం లేని పరిస్థితులలో ఒకటి రెండు ప్రబలమైన పత్రికలకు అడుగులకు మడుగులొత్తుతున్న సమయంలో ఆ పత్రికలను తిడుతూ కొత్తపత్రిక ఏదైనా వెలిసినట్టయితే చిత్ర నిర్మాతలు కొందరు గబగబా వెళ్ళి దాన్ని ఆశ్రయించటంకూడా జరుగుతుంది. ఆ పత్రికది పైచేయి అయిందా దాని బారినుండి తప్పించుకోవటానికి బహుశా మరో పత్రిక కోసం ఎదురు చూస్తారు. అది పైకి రాలేక పోతుందా, మళ్లీ వెనకటి పత్రికదగ్గిరికే మొహాలు వేలవేసుకుపోతారు. గడిచిన 15, 16 ఏళ్లకాలంలో బొంబాయి సినిమా ప్రొడ్యూసర్లు 'ఫిల్మిండియా' మీద పోటీగా వచ్చిన ఎన్నో పత్రికలపై అభిమానం చూపయత్నించిన సంగతి అందరూ ఎరిగినదే. కాని ఏ పత్రికా "ఫిల్మిండియా"ను దిగలాగలేదు.

సినిమాపత్రికలకూ సినిమా చిత్ర నిర్మాతలకూ మధ్య నిత్యమూ గోప్యంగా జరిగే గింజులాట శాంతారాం బాబూరావుల మధ్య దుమ్ములాటగా పరిణమించింది. ఇందులో శాంతారాం చాలా నష్టపడవచ్చు. 'శాంతారాం విద్యాసంస్కారాలతో గాక, అనుభవంతో పైకి వచ్చినవాడు. చిత్ర నిర్మాతగా అతడు గడించిన గొప్ప పేరుకు తగినంత సరుకు అతనిలో గాని అతని చిత్రాలలోగాని ఎన్నడూ లేదు. ప్రచారమూ, పత్రికలూ అతన్ని పైకి నెట్టాయి. భావాలంటే ఏమిటో, ఉన్నత భావాలంటే ఏమిటో తెలియని అమాయిక ప్రజలకు అతని చిత్రాలలో మహోన్నత భావాలు కనిపించాయి. అతను కష్టించి ఆర్జించిన శిల్పసౌష్ఠవం వారికి కళాసృష్టిగా గోచరించింది. పత్రికలద్వారానూ, ప్రచారంద్వారానూ తెచ్చుకున్న కీర్తిని వాటిద్వారానే పోగొట్టుకోవటం అసాధ్యం కాదు.

అనామకులను సినిమా ఆకాశానికెత్తటం ఈ దేశంలోనే కాక అమెరికావంటి దేశాలలోకూడా ఉన్నదే. హాలీవుడ్ చిత్రనిర్మాతల మట్టిబుర్రలనూ, నిరక్షరతనూ వేళాకోళం చేస్తూ ఎన్నో నాటకాలూ, కథలూ, అంతులేని టుమ్రీలూ ప్రకటితమైనాయి. ప్రస్తుతం మన దేశంలో ఉన్నటువంటి చిత్ర నిర్మాణంలో – అనగా చిత్రవ్యాపారంలో —— మేధావులకు ఎటువంటి స్థానమూ ఉండదనుకో నవసరం లేదు. ఒకప్పుడు నాటకాలూ ఇట్లాగే ఉండేవి. అయితే నాటక ప్రదర్శనం ఒక పెద్ద పరిశ్రమగా పరిణామం చెందని కారణంచేత అది ప్రజల అభిరుచులను అభివృద్ధిచేస్తూ తానుకూడా పైకి వచ్చింది. నాటకాలలోకి పెద్ద కళాపిపాసువులూ, మేధావులూ ప్రవేశించే అవకాశం కలిగింది. సినిమా పరిశ్రమ పుడుతూనే పారిశ్రామికుల చేతిలోకీ, ధనికులైన పెట్టుబడిదారుల చేతిలోకీ పాకింది. ఇతర వ్యాపార సరుకులలాగే చిత్రనిర్మాతలూ, నటులూ, చిత్రాలుకూడా ప్రచారంద్వారా గిరాకీ సంపాదించుకున్నాయి. ఈ ప్రచారంకోసమే సినిమాపత్రికలు పుట్టాయి. ఇవి తమకు ఉపయోగించాలని ఆశించే చిత్ర నిర్మాతలు అవి తమకు అపకారం చెయ్యగలవని కూడా గుర్తించాలి. లేదా, ఇటువంటి పరిస్థితులనుంచి సినిమా పరిశ్రమను తప్పించి సినిమా-చిత్రాలు కేవలం ప్రజలను మభ్యపెట్టేటందుకూ, వారి డబ్బు దోచేటందుకూ కాక, వారిలో సాంఘిక చైతన్యం పెంచేటందుకూ, వారికి ఉత్తేజం కలిగించేటందుకూ నిర్మాణమయేటట్టు చూడాలి. శాంతారాం బాబూరావుల తర్జన భర్జనవల్ల బయటపడే కుళ్లు ఆ యీ వ్యక్తులకు చెందినది కానే కాదు. సినిమా చిత్ర నిర్మాణంలో అంతర్వ్యాప్తమై ఉన్నటువంటిదే.

కె. కె.

చర్మవ్యాధులను కుదర్చడంలో నిపుణుడని పేరుపడ్డ ఒక డాక్టర్ని స్నేహితుడడిగాడు :

"మీరు చర్మవ్యాధుల వైద్యాన్నే ఎందుకెంచుకున్నారు ?"

"దానికి మూడు కారణాలున్నాయి. రోగులు నన్ను ఎప్పుడు పడితే అప్పుడు అర్జంటుగా పిలుచుకువెళ్ళరు ; రెండు — వాళ్లు మన చేతిమీదుగా మరణిస్తారనే భయంలేదు ; మూడు — అసలు వాళ్ల వ్యాధి నయం కావటమంటూ వుండదు."

సీరియల్ నవల:

కౌంట్ ఆఫ్ మాంట్ క్రిస్టో

అలెగ్జాండర్ డ్యూమా

9

డాంటీ విచారణ ముగియగానే విల్ ఫర్ట్ విందు జరుగుతున్న భవనానికి తిరిగి వెళ్లాడు. ఆత్రంతో నిరీక్షిస్తున్న అతిథులు అతడు రాగానే ప్రశ్నల వర్షం కురిపించారు.

"ఏమయిందోయ్, విల్ ఫర్ట్? ప్రభుత్వ సంరక్షకుడవ్. తలలు తీయించగల వాడవ్. ఏం చేశావ్? ఇంకొకసారి భయంకర పరిపాలన మనకోసం కనిపెట్టుకుని వుందా? లేక కార్సికన్ రాక్షసి (నెపోలియన్) బోనులోనుంచి బైట పడిందా? ఏమిటి విశేషం?"

విల్ ఫర్ట్ ఎవరికీ సమాధాన మివ్వకుండా, తన కాబోయే అత్తగారిని సమీపించి "అమ్మా! నన్ను క్షమించాలి. నేను వెంటనే వెళ్ళిపోవలసిన అవసరం వచ్చింది." అంటూ, మార్క్విస్ వంక తిరిగి "మీతో ఒకమాట చెప్పాలి. ఇటు వస్తారా?" అన్నాడు.

"ఏం? అంత ప్రమాదమైన విషయమా?" అన్నాడు మార్క్విస్.

"అవును. చాలా ప్రమాదమైనది. నేను కొన్ని రోజుల పాటు ఒకచోటికి వెళ్లాలి."

రినీ ఆవేగంతో "ఏమిటి? వెళ్ళిపోతున్నావా?" అంది.

"ఏం చెయ్యను రినీ? చాలా అవసరం" అన్నాడు విల్ ఫర్ట్.

"ఎక్కడికి?" అని అడిగింది మార్క్విస్ భార్య.

"అది రాజరికానికి సంబంధించిన రహస్యం. ఎవరికైనా పారిస్‌లో కబురందించవలసిన పని ఉంటే చెప్పండి. ఇవాళ సాయంకాలం నా మిత్రుడొకడు పారిస్ వెడుతున్నాడు."

"నాతో మాట్లాడాలన్నావు?" అన్నాడు మార్క్విస్.

ఇద్దరూ కలిసి మరొక గదిలోకి వెళ్లారు. అక్కడ కుర్చీలో కూర్చున్నాక మార్క్విస్ అన్నాడు: "ఏమిటి సంగతి?"

"కొన్ని విశేష సంఘటనలు జరిగినందువల్ల నేను వెంటనే బయలుదేరి పారిస్ వెళ్ళవలసిన అవసరం వచ్చింది. అడగరానిది అడుగుతున్నాననుకోకుండా ఉంటే, చెప్పండి; మీకు సర్కారు వాటాల్లో ధనమేమైనా ఉందా?"

"నా కున్న ఆరేడు లక్షల ఫ్రాంకులూ సర్కారునిధిలోనే ఉంది."

"అయితే వెంటనే మీ వాటాలు అమ్మెయ్యండి. లేదా సర్వనాశనం తప్పదు. అమ్మెయ్యాలని చెప్తూ వెంటనే మీ బ్రోకర్‌కి ఉత్తరం వ్రాసి నాచేతి కివ్వండి. అసలు నేను అక్కడికి చేరేసరికే ఆలస్యమై అంతా అఖరౌతుందేమో చెప్పలేను."

"అరి దేవుడా!" అన్నాడు మార్క్విస్ "మరైతే ఒక్క క్షణం జాప్యం వద్దు."

మార్క్విస్ గబగబా బ్రోకర్‌కి ఉత్తరం వ్రాసి ఇచ్చాడు.

"ఈ ఉత్తరం సరే, మహారాజుకి ఒక ఉత్తరం కావాలి."

"అదెల్లాగ? నేను మహారాజుకి స్వయంగా ఉత్తరం వ్రాయలేనే!"

"అది కాదు, మహారాజుని నేను వెంటనే దర్శించాలి. ఆటంకాలేవీ రాకూడదు. అటువంటి ఏర్పాటుకోసం కౌంట్ సాల్వోని ఉత్తరం వ్రాసిఇమ్మని మీరు చెప్పండి. నేను ఎంత త్వరలో ట్వెలరీ (మహారాజు నివాసం) చేరితే నా కంత మంచి భవిష్యత్తుంటుంది. మహారాజు ఎన్నడూ మరువలేని సహాయం చేసినవాడి నౌతాను."

"అలాగయితే నువ్వు త్వరగా సామాన్లు సర్దుకో. సాల్వోని పిలిచి ఈ లోగా ఉత్తరం వ్రాయిస్తాను."

"నేను వెళ్లిపోతున్నట్లు అత్తగారికీ, రినీకీ చెప్పలేకపోయాను. క్షమించమని చెప్పండి."

"నువ్వు చెప్పే వెళ్లు"

"అయితే సరే. సాల్వో ఉత్తరం పంపుతారుగా?"

మార్క్విస్ పరిచారకుని పిలిచి, సాల్వోకు కబురు పంపాడు. "ఇంక నువ్వు వెళ్లు" అన్నాడు.

విల్ ఫర్ట్ బయలుదేరాడు. వీధి ప్రవేశించగానే వేగం తగ్గించేశాడు. న్యాయశాసనాధికారి పరుగుతియ్యడం చూస్తే వీధిలో జనం ఏమైనా భావించగలరు. అందువల్ల తన అధికారానికి తగిన ఠీవితో మెల్లిగా నడిచాడు.

స్వగృహం సమీపించగానే ద్వారంవద్ద తెల్లని నీడ ఒకటి కనిపించింది. అక్కడ నిరీక్షిస్తున్నది మర్సిదా. ప్రియుని అరెస్టుకి హేతువు తెలుసుకోవాలనే ఆశతో, విల్ ఫర్ట్ కోసం రాత్రి చీకటిలో వచ్చి అక్కడ వేచిఉంది. పేరు చెప్పకముందే ఆమె ఎవరో విల్ ఫర్ట్ గ్రహించాడు. ఆమె సౌందర్యం, నిశ్చలభావం చూశి చకితుడైనాడు. ఆమె ప్రశ్నించినప్పుడు తాను నేరస్థుడైనట్లు, ఆమె న్యాయాధికారి అయినట్లు అనిపించిం దతనికి.

కరుకుగా జవా బిచ్చాడు: "నువ్వు ఎవర్ని గురించి అడుగుతున్నావో, అతను నేరస్థుడు. నే నే సహాయం చెయ్యలేను."

మర్సిదా కంఠంనుంచి సన్నని ఏడ్పు వెలువడింది. విల్ ఫర్ట్ వెళ్లిపోబోతుండగా చెయ్యి అడ్డుపెట్టి ఆపింది: "పోనివ్వండి, ఎక్కడున్నాడో చెప్పండి. అసలు బ్రతికిఉన్నాడో లేదో చెప్పండి."

"నాకు తెలియదు. అతనిప్పుడే నా చేతులు దాటిపోయాడు."

ఆమె దీన వదనం, ఆర్తనాదం అతన్ని లొంగదీస్తున్నాయని భయపడ్డాడు. ఆమెను తప్పించుకొని విల్ ఫర్ట్ లోనికి ప్రవేశించాడు. ద్వారం బంధించాడు. కాని చిత్తక్షోభను నివారించుకోలేకపోయాడు. విషలిప్త శరాఘాతంవలె చిత్తక్షోభ మానని గాయం చేస్తున్నది. గది చేరగానే అతనికి సత్తువ పూర్తిగా ఉడిగిపోయిన

అనువాదం: సీతారామ్

ట్లయింది. పడకకుర్చీలో చేరి దీర్ఘనిశ్వాసం విడిచాడు. తన తండ్రి చేసిన తప్పిదానికిగాను తానే అమాయక యువకుని బలిచేస్తున్నాడో, అతని రూపం విల్‌ఫర్ట్‌కి మనోగోచర మయింది. పక్కనే నిలబడినట్లున్న డాంటెరూపాన్ని విల్‌ఫర్ట్ తన మనోకాశం నుండి చెరిపివెయ్యలేకపోయినాడు. అది అతని హృదయాన్ని వేయి శూలాలతో పొడిచినట్లుంది. ఆమరణాంతం యాతన పెట్టగల గాయం అతని హృదయాన్ని పీడిస్తున్నది. క్షణకాలంపాటు అతని అంతరాత్మ అతన్ని వారించింది. అనేకమంది రాజకీయఖైదీల కతడు మరణశిక్ష విధింపచేశాడు. తన వక్తృత్వప్రభావంవల్ల వారు ఉరిపాల్పడినప్పుడు అతడావంతైనా చలించలేదు. వారు దోషులని అతనికి తెలుసును. తెలియకపోయినా దోషులని తాను తృప్తిపడ్డాడు. కాని ప్రస్తుత పరిస్థితి వేరు. జీవితాశలన్నిటిలోకీ ఉచ్చమైనదానిని పరితృప్తి పొందించుకోనబోతున్న యువకుని, ఏ దోషం ఎరగనివానిని, ఆజన్మాంతం అనుభవించడానికి కఠోర కారాగారవాసశిక్ష విధిస్తున్నాడు. అతని స్వేచ్ఛను, యౌవనసౌఖ్యాన్ని తన చేతులారా అంతమొందిస్తున్నాడు. ఈమారు తాను న్యాయ నిర్ణయాధికారి కాడు. కేవలం శిక్షాశాసకుడు. ఈ యోచనతో ఏదో తెలియరాని భీతి కలిగి విల్‌ఫర్ట్ తల్లడిల్లిపోయాడు.

ఆ క్షణంలో రినీ వచ్చి కరుణ చూపాలని అతన్ని వేడుకున్నా, లేక అపురూపసుందరి అయిన మర్సిదా అతని సముఖంలోకి వచ్చినా, మెత్తబడి లొంగిపోయేవాడే. తనకే ముప్పు రానున్నప్పటికీ డాంటె విడుదలకు ఆజ్ఞ ఇచ్చేసేవాడే. కాని ఆ నిశ్శబ్ద నిశీథిలో అతనికే మధుర విజ్ఞప్తి వినరాలేదు. ఏ సుందరీ సాక్షాత్కరించలేదు. గుర్రాలబండి సిద్ధంగా ఉందని చెప్పడానికి పరిచారకుడుమాత్రం వచ్చాడు.

ఆత్మసంక్షోభాన్ని జయించినవానివలె విల్‌ఫర్ట్ లేచి నిలబడ్డాడు. మేజావద్దకు వెళ్లి సొరుగు తీసి బంగారునాణ్యాలు తీసి జేబులు నింపుకున్నాడు. గబగబా వెళ్లి బండీలో కూర్చున్నాడు. సెంట్‌మిరాన్ గృహానికి బండి దారితీసింది. భాగ్యహీనుడైన డాంటె ప్రారబ్ధం మూడింది.

విల్‌ఫర్ట్ గృహం ప్రవేశించి స్త్రీలున్న చోటికి వెళ్లాడు. రినీ కనిపించగానే కంపించిపోయాడు. డాంటెని విడుదల చెయ్యాలని ఆమె అడుగుతుందని భయపడ్డాడు. కాని ఆమె కా ధ్యాసే లేదు. విల్‌ఫర్ట్ నిష్క్రమణసురించే ఆ అమాయిక చింతిస్తున్నది. అతన్ని ఆమె నిర్మలాంతఃకరణతో ప్రేమించింది. అతడు భర్త కానున్న ఘడియల్లో బయలుదేరి వెళ్ళిపోతున్నాడు. తన ప్రియుని ఈ సమయంలో తనవద్ద లేకుండా పంపివెయ్యడానికి కారకుడైన వ్యక్తిపైన ఆమెకు కోపం వచ్చింది.

* * *

మర్సిదా విల్‌ఫర్ట్ గృహంనుంచి తన నివాసానికి కాళ్లీడ్చుకుంటూ నడిచి వెళ్ళింది. ఆమెకోసం అక్కడ ఫెర్నాండో వేచి ఉన్నాడు. నిరాశ, నిస్పృహ ఆమెను పెనగొన్నాయి. తన ఇల్లు ప్రవేశించి పట్టరాని దుఃఖంతో పడకపై వాలిపోయింది. హృదయభారం తీరేవరకు ఏడ్చింది. ఆమె పక్కనే మోకాళ్లపై ఆని ఫెర్నాండో కూర్చున్నాడు. మాటిమాటికీ ఆమె చేయి ముద్దుపెట్టుకుని ఓదార్చుతున్నాడు. ఆమె ఒంటిపై స్పృహలేక అతని అనునయాన్ని సహించింది. అపార దుఃఖం ఆమె దృష్టినుంచి సర్వరూపాల్నీ చెరిపి వేసింది. డాంటె స్వరూప మొక్కటే ఆమెకు గోచరిస్తున్నది.

ఈలోగా మారెల్ తన యత్నాలు మానలేదు. ఓటమి నంగీకరించలేదు. డాంటె నిర్బంధితుడైనాడని తెలుసుకున్నాడు. తనకు తెలిసిన మిత్రులందరి సహాయం తీసుకున్నాడు. నగరంలో పరపతి కలవారి నందరినీ కలుసుకున్నాడు.

ఇంతలో డాంటె బోనపార్టిస్ట్ ఏజంటైనందువల్ల అరెస్టు చేయబడినట్లు నగర మంతా తెలిసిపోయింది. నెపోలియన్ తిరిగి అధికారంలోకి రావడం కలలోని మాట అని అప్పుడు సర్వవ్యాప్తంగా ఉన్న అభిప్రాయం. అందువల్ల మారెల్ ఎక్కడికి వెళ్ళినా నిరసన ఎదురయింది. అందరూ సహాయం నిరాకరించారు. నిరాశతో ఓడయజమాని ఇల్లు చేరాడు.

కాడరూస్‌కి కూడా మనశ్శాంతి లేదు. రెండు సీసాలు ద్రాక్షసారాయం ముందు పెట్టుకుని గదిలో తలుపులు బిగించి కూర్చున్నాడు. విచారాన్ని మద్యానికి మాటుపెట్టి దిగమింగాలని ప్రయత్నించాడు. కాని ప్రస్తుత మన స్థితిలో రెండు సీసాలు చాలలేదు. అయితే, లేచివెళ్లి మరో రెండు సీసాలు తెచ్చుకునే స్థితిలో కూడా లేడు. అందువల్ల కాళ్లు చెసికిన కర్రకుర్చీలో కూర్చుని, క్రొవ్వొత్తి దీపం వ్యాపింపచేస్తున్న చంచలచ్ఛాయల్ని గమనిస్తూ ఉండిపోయాడు.

డాంగ్లర్ ఒక్కడే నిశ్చింతగా ఉండగలిగాడు. శత్రువుపై పగ సాధించి, అతని ఉన్నతోద్యోగాన్ని ఆక్రమించిన ఆనందం అతన్ని పరవశుని చేసింది. తన పడక చేరి ప్రశాంతంగా నిద్రపోయాడు.

కౌంట్ సాల్వో ఉత్తరాన్ని తీసుకుని, రినీవద్ద సెలవు పుచ్చుకుని విల్‌ఫర్ట్ పారిస్‌కు ప్రయాణమైనాడు.

10

పారిస్‌లో, మహారాజు నివాసమైన ట్వీలరీలో ఒక చక్కని గది ఉంది. కిటికీలు పైభాగం అర్ధచంద్రాకారంలో నిర్మించబడినాయి. నెపోలియన్, పద్దెనిమిదో లూయీ, ఆతరవాత లూయీ ఫిలిప్ ఈ గదిలోనే ఏకాంతంగా గడిపేవారు. గదిలో అందమైన ఒక మేజావద్ద మహారాజు పద్దెనిమిదో లూయీ కూర్చుని ఉన్నాడు. ఒకవంక తల పండిన ఒక వృద్ధుని మాటలకు ఊంకొడుతూ, మరొకవంక ఒక ఉద్గ్రంథం చదువుతూ, అప్పుడప్పుడు గ్రంథంలో పక్క జాగాలో గీలుకుతున్నాడు మహారాజు. వృద్ధునికి ఏభై ఏళ్లుంటాయి. ఉన్నత వంశానికి చెందినవాడు.

"ఏమిటంటున్నారిప్పుడు?" అని ప్రశ్నించాడు మహారాజు.

"నేను పడుతున్న బాధ, ఆందోళన అంతా ఇంతా కాదు ప్రభూ!"

"ఏమొచ్చింది బ్లాకా?"

"దక్షిణాదిని పెద్ద తుపాను చెలరేగుతున్నదని నాకు గట్టిగా అనుమానం, భయం కలుగుతున్నదండి"

"నా ఉద్దేశం ఏమిటంటే, మీకు తెలిసిన సమాచారం సరి కాదని. అసలు దక్షిణాదిని ఇప్పుడు వాతావరణం అహ్లాదకరంగా ఉంటుంది."

ఎంత విద్వాంసుడైనా, మహారాజుకి పరిహాసమంటే ఇష్టం.

"అయ్యా! పోనీ, నాకోసమైనా విశ్వాసపాత్రులైనవారిని పంపి అక్కడి ప్రజల అభిప్రాయాలెలా ఉన్నాయో తెలుసుకోండి."

"కానిమా సుర్దీ! ఇదేం మాట!" అంటూ మహారాజు గ్రంథంలో ఒక మాట చదివి, పెన్సిల్ కొరికాడు.

"మీపట్ల ఫ్రెంచిప్రజలకు భక్తివిశ్వాసాలు అధికమన్న విషయం తెలుసును. అయినా బోనపార్టీ (నెపోలియన్) కాని, అతని అనుచరులు కాని దుస్సాహసం చేస్తారని నా భయం. నా భయం బొత్తిగా పొరపాటు కాదండి."

"మీరు మీ అనవసరభయాలతో నా పనికి అంతరాయం కలిగిస్తున్నారు బ్లాకా."

"తమ అజాగ్రత్తవల్ల నాకు నిద్రపట్టటంలేదు మహారాజా."

"అయితే ఒక్క క్షణం ఉండండి. ఇక్కడ ఒక చక్కని ప్రయోగం వేశాడు కవి. ఈప్రక్క నొక మాట వ్రాస్తాను. అదయిన తరవాత మీరు చెప్పవచ్చును."

మహారాజు వ్రాస్తున్నంతసేపు గది నిశ్శబ్దంగా ఉంది. మహారాజు దస్తూరీ అతి సున్నితంగా ఉంటుంది. బహు చిన్నని అక్షరాలు వ్రాస్తారు.

"ఊఁ! ఇప్పుడు చెప్పండి. వింటాను."

విల్‌ఫర్ట్‌ని తన అవసరానికి వినియోగించుకోడానికి ఇప్పుడు వీలుపడుతుందని బ్లాకా ఆశపడ్డాడు. ఇలా అన్నాడు: "అయ్యా! అవి కేవలం నిరాధారమైన వందంతులు కాని, కాలం గడపక చెప్పుకునే కబుర్లు కాని కావని నేను మనవి చెయ్యాలి. వాస్తవంగా..." అంటూ ఆగి, ఒక్క క్షణం యోచించి, అన్నాడు: "ఒక వ్యక్తి అత్యంత ఆందోళనతో దక్షిణాదినుంచి ఇక్కడికి పని కట్టుకుని వచ్చాడు. అతన్ని నమ్మడానికి నాకు తగినంత ఆధారం ఉంది. దక్షిణాదిని పరిస్థితుల్ని ఒకకంట కనిపెట్టాలని అతన్ని నేనే నియోగించాను. 'మహారాజుకు పెద్ద ఆపత్తు ఆసన్నమయింది' అంటూ వచ్చి చెప్పాడు. అందువల్ల నేను వెంటనే తమ దర్శనానికి రావలసి వచ్చింది."

లూయీ ఇంకా గ్రంథం చదువుతూ, కొన్ని మాటలు పైకి గొణిగాడు.

"నేను చెప్తున్నది ఆపివెయ్యమంటారా?"

"అబ్బెబ్బె! ఆపకు బ్లాకా. కాని ఒక్కసారి ఆ కాగితాలు చూడండి?"

"ఏ కాగితాలు?"

"అదిగో! ఎడమప్రక్క నున్న దస్త్రం. అందులో నిన్న పోలీసుశాఖామంత్రి పంపిన నివేదిక ఉంటుంది చూడండి. ఆగండి. ఇదుగో మంత్రిగారే స్వయంగా వస్తున్నారు. ఆయనే మీకు బోనపార్టీని గురించిన సమాచారమంతా చెప్తాడు. మంత్రిగారూ! ఈయనకి చెప్పండి, ఎంత ప్రమాదంగా ఉన్నా సరే, దాచనక్కర్లేదు. ఎల్బాద్వీపం అగ్నిపర్వతప్రాంతం కామా? అది బద్దలై, త్వరలోనే యుద్ధం, రక్తపాతం సంభవించవచ్చులెండి."

పోలీసుశాఖా మంత్రి డాండెర్ కుర్చీలో కూర్చున్నాడు. "నిన్నటి నివేదికను చూడమన్నారా మహారాజా?"

"అవును. చూసి ఆ సమాచారం ఆయనకి వినిపించండి. ఆయనికి మీ నివేదిక కనిపించలేదు."

డాండెర్, బ్లాకా వంక తిరిగి అన్నాడు: "మహారాజు పాలనలో ప్రజలంతా క్షేమంగా ఉన్నారు. ఎల్బాద్వీపంనుంచి వస్తున్న సమాచారాన్ని బట్టి, అందరూ నిశ్చింతగా ఉన్నారు. బోనపార్టీకి చికాకుతో ప్రాణం కడంటుతోంది. గనుల్లో కార్మికుల్ని చూస్తూ ఆయన రోజులికి రోజులు గడుపుతున్నారు."

"అప్పుడప్పుడు బుర్ర గోక్కుంటారు కూడా" అన్నాడు లూయీ. "నేను నిజమే చెప్తున్నాను బ్లాకా! ఈ మహాపురుషుడు, మహావీరుడు, దేవేంద్రుడు, కొంచెం చర్మవ్యాధితో బాధపడుతున్నారన్న సంగతి మీరు మరిచిపోయారా?"

"అంతే కాదండి" అన్నాడు డాండెర్. "ఆయనకి పిచ్చెత్తుతుందని కూడా మాకు గట్టి నమ్మకం ఉందండి. క్రమక్రమంగా ఆయన హేతుజ్ఞానం క్షీణిస్తోంది. ఒక్కొక్కప్పుడు వేడికన్నీరు కారుస్తుంటాడు. ఒక్కొక్కప్పుడు అతిగా నవ్వుతుంటాడు. ఒకోసారి తీరందగ్గర గంటలకొద్దీ కూర్చుని నీళ్ళలో బొమ్మ... విసురుతూ ఉంటాడు. రాళ్లు గురికి సమానంగా వెళ్లాయంటే, మళ్లీ ఆస్టర్లిజ్ యుద్ధం గెలిచినంత ఆనందిస్తున్నాడు. ఇది తప్పకుండా పిచ్చియెత్తే లక్షణాలంటారా కాదంటారా?"

"ఇవి జ్ఞానసంపదకికూడా లక్షణాలే" అన్నాడు లూయీ నవ్వుతూ. "పూర్వకాలంలో మహానాయకులు సముద్రంలోకి బెడ్డలు విసురుతూ కాలక్షేపం చేసేవారు. సిపియో ఆఫ్రికానస్ గురించి ప్లూటార్క్ ఏం రాశాడో చూడండి!"

నిర్లక్ష్యపరులైన ఇద్దరి మధ్యనూ నిలబడిన బ్లాకా దీర్ఘాలోచనలో పడ్డాడు. విల్‌ఫర్ట్ తనకి సమాచారమంతా పూర్తిగా తెలపక పోయినా, తెలిపినదాన్ని బట్టి తాను చాలా కంగారుపడ్డాడు.

"బ్లాకా ఇంకా నమ్మడంలేదు డాండెర్! నెపోలియన్ మంచి అలవాట్లు ఎలా నేర్చుకుంటున్నాడో ఆయనకి చెప్పండి."

"ఉన్న సంగతిదండి" అన్నాడు డాండెర్. "కిందటిమారు ముసలి సిపాయిలు నెపోలియన్‌ని చూసినప్పుడు, తిరిగి ఆయన ఫ్రాన్స్ వస్తే బాగుండునని వాళ్లన్నారుట. అల్లా కాదు మీ మహారాజుకి విధేయులై సేవచెయ్యండని బోధించి వాళ్ళని నెపోలియన్ పంపివేశాడు. అది నిజమని నాకు గట్టిగా తెలుసును."

"ఇప్పు డేమంటారు?" అన్నాడు మహారాజు విజయగర్వంతో.

బ్లాకా అన్నాడు: "అయ్యా! ఒక్కటి మనవి చేస్తాను. నేనైనా పొరబడిఉండాలి. పోలీసు మంత్రిగారైనా పొరపడి ఉండాలి. అయితే, మీ రాజరికసంరక్షణ భారాన్ని మోస్తున్న పోలీసుమంత్రిగారు పొరపడ్డం అసంభవం. కాబట్టి, ఇంక నేనే పొరపడిఉండాలి. అయినా సరే, వచ్చిన వ్యక్తిని మీరే అడిగి చూడాలని నా ప్రార్థన. ఆయనకి మీరు దర్శనం ఇవ్వడం మంచిదని నా అభిప్రాయం."

"ఓ. తప్పకుండా. మీ సమక్షంలోనే. మీ రెవరిని తీసుకొచ్చినాసరే దర్శన మివ్వడానికి నేను సిద్ధమే. అయితే, నేను చేతుల్లో ఆయుధాలతో మాత్రం ఉంటాను. డాండెర్! దీని తరవాత మళ్లీ కొత్త నివేదికేదీ రాలేదా? ఇది ఫిబ్రవరి 20 వ తేదీ నివేదిక. ఇవాళ మార్చి 3."

"లేదండి. కాని గంటలోనో, రెండుగంటల్లోనో వస్తుందని చూస్తున్నానండి. నే నివాళ ఇంటివద్దనుంచి పెందరాళే బయలుదేరాను. బహుశా నేను వచ్చేసినతరవాత ఏదైనా వచ్చిందేమో."


"అయితే వెంటనే వెళ్లి చూసిరండి. లేకపోతే పోయిం దేమిటి? ఒకటి సృష్టించండి! మామూలుగా చేసేది అదేగా! నేను మీకోసం చూస్తూఉంటాను" అన్నాడు లూయీ, పకపకనవ్వుతూ.

"అయితే ఈలోగా నేను అతన్ని తీసుకువస్తానండి" అన్నాడు బ్లాకా.

"అలాగే. కాని ఉండండి. ఒక్క క్షణం ఉండండి. ఇక్కడీ వాక్యాలేమో నాకు పూర్తిగా బోధపడ్డంలేదు. కొంచెం చెప్పండి. తోడేలు బారినుంచి లేడి పారిపోతోంది. మీకు తోడేళ్ల వేటలో మంచి నేర్పుంది కూడా. 'మోలీ ఆంహ లితా' అన్నాడు. ఇ దేమిటో చెప్పండి."

"ఓ! అద్భుతంగా అన్నాడు మహారాజా! కాని మీరు అనుకున్న లేడిలా గున్నాడు, నాకిప్పుడు సందేశం తెచ్చిన వ్యక్తి. చెరువందల ఆరవై మైళ్లు మూడు రోజుల్లో ప్రయాణం చేసివచ్చాడండి."

(45-వ పేజీ చూడండి)




బాలగేయం:

"పిసినారి"

రచన: శ్రీ బత్తిని శేషగిరీంద్ర యశోవీర్

అన్నవరమ్మను నొక వూళ్లో
కన్న య్యనియెడి వ్యాపారి
కలడు ధనికుడే—
పిసినారి.
చక్కని యుక్తులు
టక్కరి మాటలు
పెక్కులు నేర్చి
బొక్కసొన్ని నించాడు.
ఖర్చు పెట్టడొక కానీ యైనా,
పర్సు విప్పడు ప్రాణం పోయిన,
చర్చ జేయడు మంచీ చెడ్డా,
కూరుటయే మినహా—
వైశాఖమాసపు రోజుల్లో,
ఎండాకాలపు యెండల్లో,
మండే పడమర గాడ్పుల్లో,
కొండమీది తిరునాళ్లకునై,
కొబ్బరిబోండా
లమ్ముట కొరకై,
కొడుకు తానూ
మోసుక వెళ్తున్నారు.
ఎండవేడిమికి తాళజాలక
పన్నెండేళ్ల కన్నకుమారుడు
"నాన్నా! దాహం"-అంటూనే
చిన్నకాయ ఒక టిమ్మన్నాడు.
బేరం జేసే కన్నయ సెట్టీ
బేడకాయనూ వీడజాలక,
ఎండమావులను వ్రేలితో చూపి
"అదిగో బాబూ! చెరు" వన్నాడు.
ఇంకా కొంచెం దూరం పోగా,
బింకము వీడీ కన్న కొమారుడు
"చెవులు దిమ్ములుకొన్నవి, నాన్నా!
కొబ్బరి కాయను కొట్టి నీల్లు—
—ఇ మ్మన్నాడు.
అప్పటికైనా జ్ఞానం లేక,
బేడకాయనే చూచే 'తండ్రి'
"ఇదిగో దగ్గర కొచ్చేశాము
నడువు నడువు వెల్దా" మన్నాడు
ఎండవేడిమికి తాళజాలక,
ఎండిన నాలుక పెకల్కుపోగా,
పండువంటి చిన్న కుమారుడు
నిండు ప్రాణమును వీడాడు.
అసువులు బాసిన కన్న కొమారుని
అక్కున జేర్చి తండ్రి యేడ్చెను.
"అన్నా! నీవు బ్రతికెదవటరా,
కొండమీద గల దేవుని కెన్నో
కొట్టెదనో యీ కొబ్బరికాయల్"
"బ్రతికినప్పు డొక కాయ నివ్వక
చచ్చినపిమ్మట సర్వ మిచ్చుటకు
సమ్మతించునా నీ లోభత్వం" బని
యాత్రికు లంతా కన్నయసెట్టిని
పరిపరి విధాల తిట్టారు.



బాలామణి దక్షిణ దేశం అంతటా పేరుమోసిన నాట్యకర్త్రి; అంత కొద్ది వయస్సులో అంత గొప్ప పేరు మోసిందంటే— ఆమెకు నాట్యంలో ఎంత పాండిత్యం వున్నదీ వ్యక్తం కాగలదు; ఆమె గొప్ప అందకత్తె కూడాను.

బాలామణి తండ్రి ప్రోత్సాహం మీద ధనసంపాదనార్థం ప్రసిద్ధపట్టణాలకి వెళ్లి, ప్రభువులసద్ద తన శక్తిని చూపించి బహుమానాలు పొందటానికి దండయాత్రకి బయలుదేరింది. ముందుగా విజయనగరం వచ్చి, విద్యావ్యసనం గల విజయరామప్రభువు దర్శనం కోరింది. తాను నాట్యంలో అద్వితీయానంటూ తన శక్తి ప్రభువులకు తెలియజేయ కోరింది.

ఎప్పుడూ పండితులతో చర్చలు సాగిస్తూ వున్న విజయరామగజపతి ప్రభువుకు కవులంటేనే గౌరవం తక్కువ సాధారణంగా కవులకి దర్శనం దొరికేది కాదు. నాట్యమంటే మరీ ఈసడింపు! అలాంటి ప్రభువు ఆమె నాట్యం చూడ్డానికి అనుమతిస్తాడా ?

తన నాట్యం చూడ్డానికి జనం తండోపతండాలుగా తహతహమంటూ వస్తారు! అట్టి తాను ఈ ప్రభువు దగ్గర చిల్లిగవ్వకు పనికిరాకపోయానని బాలామణికి కష్టం అనిపించింది. అయినా అధైర్యపడలేదు. ఆ ప్రభువు దర్శనం దొరికితే అతనిని అంగీకరింపచేయగలనని ఆమె విశ్వాసం!

చాలా దూరంనుంచి వచ్చాననీ, ప్రభువువారు దర్శనం యిప్పిస్తే చూచి, వెళ్లిపోతాననీ, ఆమాత్రం అనుగ్రహించాలనీ వర్తమానం పంపింది. విధిలేక విజయరామగజపతిప్రభువు బాలామణికి దర్శనం యిచ్చాడు.

ప్రభువు బాలామణిని చూచీ చూడడంతోనే ముగ్ధుడయిపోయాడు! పిదప ప్రశ్నించి, సంగీత సాహిత్యాల్లోనూ, నాట్యశాస్త్రంలోనూ ఆమెకు గట్టి పాండిత్యం వున్నదనీ, నాట్యమంటే ఎక్కువ అభిమానమనీ తెలుసుకొన్నాడు.

ఆమె కోరికను కాదనలేక మరునాడు నాట్యప్రదర్శనానికి ఆయన అనుమతించాడు.

2

మహారాజులుంగారు తక్తుమీద అధిష్ఠించి ఉన్నారు. సభ్యులంతా వారివారికి తగిన స్థానాల్లో కూర్చుని ఉన్నారు. బాలామణి అత్యద్భుతంగా నాట్యం సాగిస్తున్నది. ఆమె సౌందర్యమూ, పోషకూ, నాట్య భంగిమలూ, కోకిల స్వరమూ అందరినీ ముగ్ధులను చేసివేస్తున్నాయి. ఆమె ప్రత్యేకంగా శ్రీ విజయరామగజపతి మహారాజులుంగారి మీద రచించబడిన ఒక జావళీని అభినయిస్తూవుంటే ఆయన పరవశులైపోయారు. నాట్యం అంటే చాలా చులకనగా చూసే ఆ ప్రభువుకి 'నాట్యం ఇంత గొప్పదా?' అని అనిపించింది; ఆమెకు ఎంతన్నా బహుమానం ఇవ్వవచ్చునని ఆయన అభిప్రాయపడ్డాడు.

నాట్యం ముగిసింది. బాలామణి తలవంచి, చేతులు ముకుళించి సవినయంగా మహారాజులుంగారికి నమస్కారం చేసింది.

'నేటి యీ అద్భుత నాట్యప్రదర్శనానికి చాలా ఆనందం కలిగింది మాకు. నిన్ను ఎలా సత్కరిం

(42-వ పేజీ చూడండి)



టామ్ సాయర్... మార్క్ ట్వేన్

ఇక టామ్, బెకీల పరిస్థితిని కాస్త పరిశీలిద్దాం. మిగతా యాత్రికులతో పాటు వాళ్లు కూడా గుహ లోని చీకటి దారుల్లో నడుస్తూ, అక్కడి వింతల్ని చూసి ఆశ్చర్య పోతూ గడిపారు.

"ఇదిహాలు," "ఇది చర్చి," "ఇది అల్లాడిన్ భవనం" అని ఒక్కొక్క చోట ఒక్కొక్క "ముద్దుపేరు" పెట్టుకుంటూ తిరిగారు.

ఇంతలోకే దాగుడుమూతలు ప్రారంభమయ్యాయి. అందరితో పాటు టామ్, బెకీలు కూడా దాగుడుమూత లాడారు. బాగా అలిసిపోయిన తర్వాత కొవ్వొత్తులు ఎత్తి పట్టుకుని దోవలో గోడలమీద పేర్లు చదువుకుంటూ లోపలికి నడిచారు. ఎప్పుడో, ఎవరో రాసిన పేర్లు, తేదీలు, అడ్రసులు, నీతిసూత్రాలు ఇంకా ఏవేవో రాతలు చాలా కనిపించాయి. ఇవన్నీ కొవ్వొత్తుల మసితో రాయబడినవే.

అలా మాట్లాడుకుంటూ, నవ్వుకుంటూ ఇద్దరూ కొంతసేపటికి ఒక ప్రదేశాన్ని చేరుకున్నారు. అక్కడి గోడలమీద ఎలాంటి రాతలూ లేవు. అది మనుష్యమాత్రు డెవరూ ఇప్పటిదాకా తొక్కి ఎరగని ప్రదేశమని వారికి తెలియదు. ఒకచోట కొవ్వొత్తితో "బెకీ-టామ్" అని పేర్లు రాశారు. ఇంకా ముందుకు పోయారు. జలజల మని మృదువైన సంగీతం ధ్వనిస్తూ, గుహలో ఎక్కడి నుంచో ప్రవహించి వస్తున్న సన్నని సెలయేరు కనిపించింది. ఆ ప్రవాహం ఒక ఎత్తైన రాతిపలక నుండి జారి కిందపడుతూ చిన్న జలపాతం వలె ఉంది.

టామ్ ఆ సెలపటిని దాటి, అవతల నుంచుని బెకీకి దాని అందాన్ని కొవ్వొత్తి సహాయంతో చూపించాడు. ఇంతలో టామ్‌కి తన పక్కనే రెండు ఇరుకు గోడల మధ్యగా మెట్లు కనిపించాయి. ఆ మెట్లు మనుషులు కట్టినవి కావు. వాటంతట అవే ఎగుడు దిగుడుగా ఏర్పడ్డాయి. అవి చూడగానే గొప్ప పరిశోధకుడైపోవాలని టామ్‌కి కుతూహలం కలిగింది. బెకీకూడా ఉత్సాహం చూపించింది. మెట్ల ద్వారంవద్ద కొవ్వొత్తితో గుర్తులు పెట్టారు తరువాత దారి తెలుసుకునేందుకు పనికివస్తాయని.

ఆ మెట్లు ఈ పిల్లలిద్దరినీ వింత వింత దారులగుండా తిప్పాయి; లెక్కలేనన్ని మలుపులు తిరిగాయి. కొంత దూరంపోయాక మరోగుర్తు పెట్టారు. గుహ లోతుల్లో తాము చూసిన అద్భుత రహస్యాలను గూర్చి పైవాళ్లకి వర్ణించాలనే ఆశతో ఇంకా వింతలు చూడాలని ముందుకు సాగారు.

ఒకచోట విశాలమైన ఒక మందిరం కనబడింది. అందులో కప్పు నుండి వందలకొలది రాతి ఊడలు వేలాడుతున్నాయి. అవి ఒక్కొక్కటి మనిషి కాలంత పొడుగూ, లావూ వుండి నిగనిగ లాడుతున్నాయి. వాటిని మెచ్చుకుంటూ ఆ ప్రదేశమంతా తిరిగారు. ఎక్కడ చూసినా బోలెడన్ని ద్వారాలు కనబడ్డాయి. ఒక దాంట్లోంచి బయటికి వెళ్లారు. అక్కడకూడా ఇందాకటి రాతి ఊడల్లాంటివి ఇంకా పొడుగైనవి వేళ్లాడుతున్నాయి. నేల మీద నుండి ఆ మాదిరివే రాతి కమ్మీలు పైకిలేచి, రాతి ఊడలతో పెనవేసుకుని స్తంభాలవలె ఉన్నాయి. వీటితో ఆ ప్రదేశం ఒక మంటపంలా తయారైంది. మంటపం మధ్యలో ఒక నీటిబుగ్గ వుంది. స్ఫటికపు రాళ్ళతో చప్టాచేసినట్టున్న నేలలోంచి నీటిబుగ్గ 'జయ్' మని వస్తోంది. కప్పునుండి వేలాడి గబ్బిలాలు ఒక్కొక్క గుత్తిగా తయారై అసంఖ్యాకంగా వేళ్లాడుతున్నాయి.

కొవ్వొత్తుల వెలుతురు కళ్ళల్లో పొడుచుకునేటప్పటికి గబ్బిలాలు వందలకొద్దీ ఎగిరివచ్చి కీచుమంటూ కొవ్వొత్తుల్ని ముట్టడించ సాగాయి. వాటిధాటికి ఆగలేమని, అక్కడ ఉంటం అపాయకరమని టామ్‌కు తెలుసు. వెంటనే బెకీ చెయ్యిపట్టుకుని మొదటగా కనబడ్డ దారిగుండా అవతలకి పరిగెత్తాడు. ఆ మంటపం దాటకముందే ఒక గబ్బిలం రివ్వున వాలి బెకీ కొవ్వొత్తిని ఆర్పేసింది. ఇలా చాలా దూరం తరిమాయి గబ్బిలాలు. కాని పిల్లలు ఏదోవ కనిపిస్తే ఆ దోవలోంచి పారిపోతూ మొత్తానికి గబ్బిలాల అపాయం తప్పించుకున్నారు.

ఒకచోట పాతాళ సరస్సు కనబడింది. దాని అవతల చివర కనిపించటంలేదు. అంచేత దానితీరం వెంబడే నడిచి పొడుగు, వెడల్పులు కనుక్కోవాలని నిశ్చయించారు. కాని ముందు కొంతసేపు ఆ ఒడ్డున చదికిలబడి విశ్రాంతి తీసుకోవటం మంచి దనుకున్నారు. ఆ ప్రదేశంలోని గాంభీర్యం, నిశ్శబ్దం చూసేటప్పటికి మొదటిసారిగా వాళ్ళకి తామెక్కడ వున్నదీ జ్ఞాపకం వచ్చింది. బెకీ ఇలా అంది:

"టామ్! మనం ఇటు వచ్చి చాలాసేపయిందనుకుంటా. వాళ్లంతా ఎక్కడున్నారో?"

"బెకీ! మనం వాళ్లకి చాలా దిగువగా వున్నాము. ఉత్తరంగా వున్నామో, తూర్పో, దక్షిణమో తెలియదు. చూశావా, వాళ్ల మాటలు కూడా వినిపించటం లేదు."

దీంతో బెకీ కొంచెం గాబరా పడ్డది.

"మనం వచ్చి ఎంతసేపయిందో టామ్! ఇక వెనక్కి బయల్దేరటం మంచిది."

"అవును. పోవటమే మంచిది." అన్నాడు టామ్.

"నీకు దోవ తెలుస్తుందా? నాకు అన్నిదార్లూ ఒకటిగానే వున్నాయి."

"ఆ, తెలుస్తుందనుకుంటా. కాని ఆ గబ్బిలాల దోవన పోవద్దు. అవి మన కొవ్వొత్తుల్ని ఆర్పేశాయంటే చాలా చిక్కొస్తుంది. ఇంకో దోవన పోదాం."

"సరే. కాని దోవ తప్పితామేమో?"

ఇది తలుచుకునేటప్పటికి బెకీ వళ్లు జలదరించింది. తప్పిపోతే?... అమ్మో!

ఇరుకుగావున్న ఒక నడవగుండా, మౌనంగా, చాలా దూరం నడిచారు. కొత్తదోవ కనిపించినప్పుడల్లా అది తెలిసిన దోవేనని ఆశతో చూసేవారు. కాని ఆ దోవలన్నీ కొత్తవే. ప్రతిసారి టామ్ పరీక్షచేసినప్పుడల్లా బెకీ అతనికేసి ఆదుర్దాగా ఏమన్నా దోవ దొరికిందేమో నన్న ఆశతో చూసేది. అతడు లేని ఉత్సాహం తెచ్చిపెట్టుకుని,

"ఆల్‌రైట్. ఇదికాదు దోవ, కాని తప్పకుండా దొరుకుతుంది," అనేవాడు.

కాని కొంతసేపటికి అతనికి కూడా నిరాశ ఎక్కువ కావటం ప్రారంభమైంది. దాంతో, ఏ దోవ కనిపిస్తే దానిలోకే పరిగెత్తటం ప్రారంభించాడు. ఇంకా "ఆల్‌రైట్, ఆల్‌రైట్" అంటూనే వున్నాడు; అయినా అతని మనస్సును అప్పటికే ఆవహించిన నిరాశ, భయంవల్ల "అయిపోయింది మన పని," అన్నట్టే ధ్వనిస్తున్నాయి ఆ మాటలు. బెకీ అతన్ని అంటిపెట్టుకునే తిరుగుతున్నది. కన్నీళ్ళు ఆపుకోవాలనుకుంది, కాని అవి ఆగక జొటజొట కారిపోతున్నాయి. చివరికిలా అంది:

"ఆ దోవనే పోదాం టామ్! గబ్బిలా లున్నా సరవా లేదు.

మనకి అంత కంతకీ అయోమయమై పోతోంది."

టామ్ ఆగాడు. "విను," అన్నాడు. గాఢనిశ్శబ్దం! ఎంతనిశ్శబ్దమంటే వారు ఊపిరి పీల్చటంకూడా బిగ్గిరిగా వినిపిస్తోంది. టామ్ అరిచాడు. ఆ అరుపు నిర్జనగుహామందిరాలగుండా పరిగెత్తి దూరాన ఎక్కడో ఆగి ప్రతిధ్వనించింది. ఆ ప్రతిధ్వని ఎవరో వెక్కిరిస్తూ నవ్వినట్టు భయంకరంగా వినబడింది.

"టామ్! అల్లా అరవవద్దు. చాలా భయంకరంగా వుంది."

"భయంకరంగానే వుంది. అయినా అల్లా అరిస్తే వాళ్లెవరన్నా వింటే వినచ్చు," అని మళ్లీ అరిచాడు టామ్.

దెయ్యాలు ఫక్కుమని నవ్వినట్టు వినిపించే ఆ ప్రతిధ్వని కన్నా "వింటే వినచ్చు" అనే ఆ మాట బెకీని ఇంకా భయభ్రాంతం చేసింది. టామ్‌లో చచ్చిపోతున్న ధైర్యాన్ని సూచిస్తోంది ఆమాట. ఇద్దరూ విన్నారు. కాని ఏమీ వినబడలేదు. టామ్ వెనక్కి తిరిగాడు. వచ్చిన దోవనే పోదామని అతని ఉద్దేశ్యం. అతని కంగారు కొంతసేపు చూశాక గాని బెకీకి అర్థంకాలేదు; ఇప్పుడే దోవన వచ్చారో ఆ దోవ కూడా టామ్ మర్చిపోయాడని.

"టామ్! నువ్వు గుర్తు లన్నా పెట్టలేదు."

"బెకీ! చాలా తెలివి తక్కువపని చేశాను. ఎంత మూర్ఖుణ్ణి! మళ్లీ వెనక్కి వెళ్లవలసివస్తుందని అనుకోలేదు. ఉహూ! దోవ తెలియటంలేదు. అన్నీ కలిసిపోయాయి.

"టామ్, టామ్! మనం దోవ తప్పిపోయాం. ఇక లాభంలేదు. ఈ పాతాళగుహనించి బయట పడలేము. అసలు మనం వాళ్లని వదిలి ఎందుకు వచ్చాం?"

బెకీ కూలబడి గొల్లున ఏడవటం సాగించింది. ఆ ఏడుపు మరీ వికటంగా ప్రతిధ్వనిస్తోంది. ఆమె ఏడ్చే పద్ధతి చూస్తే గుండెలు అవిసి చచ్చిపోతుందో, పిచ్చెక్కి పోతుందో అనిపించింది. ఆమె పక్కన కూర్చుని బుజాలమీద చేతులు చుట్టాడు. బెకీ అతని రొమ్ముమీద వాలి కక్కటిల్లి ఏడ్చింది. తన భయాలనీ, తను చేసిన పొరపాట్లనీ, అన్నిటినీ చెప్పుకుని ఏడ్చింది. అన్నీ ఆ ప్రతిధ్వనిలో వికటాట్టహాసంగా మారిపోయాయి. ధైర్యం తెచ్చుకోమని టామ్,-లాభంలేదని బెకీ-. అతడు తన్ను తను తిట్టుకున్నాడు; బెకీని కూడా ఈ అపాయంలోకి ఈడ్చినందుకు తను ఉట్టి "వెధవ, పుంఢాకోర్, రాస్కెల్" అని దూషించుకున్నాడు. ఈ స్వయం దూషణ బెకీమీద కొంతపని చేసింది. ధైర్యం తెచ్చుకోటానికి ప్రయత్నిస్తానంది; లేచి నడుస్తానంది; ఇందాకటి మాదిరిగా నిరాశగా మాట్లాడకుండా వుంటే, అతనెక్కడికి నడిస్తే అక్కడికి అనుసరిస్తానంది. టామ్ దొక్కడిదే పొరపాటుకాదు, తనదికూడా పొరపాటేనంది.

అంచేత తిరిగి బయల్దేరారు. ఒకదిక్కు అని లేకుండా ఎటుపడితే అటు నడిచారు. ఒక్కొక్కసారి ఆశ తలఎత్తేది; దోవ దొరికి కాదు- గాఢ నిరాశలో వున్నప్పుడు ఎందుకో తెలియకుండా మన హృదయాల్లో ఆశ చిగురుస్తుంది; అది దాని స్వభావం.

కొంత సేపటికి టామ్ బెకీ కొవ్వొత్తి తీసుకుని ఆర్పేశాడు. అలా ఆర్పటం అత్యవసరం! దాన్ని మాటల్లో చెప్పక్కర్లేదు. బెకీ కర్థమైంది ఎందుకు ఆర్పేశాడో! టామ్ దగ్గిర ఒక పూర్తి కొవ్వొత్తి, ఇంకా మూడునాలుగు ముక్కలు జేబులోను వున్నాయి. అయినా వాటిని పొదుపుగా వాడటం అత్యవసరం!- బెకీ ఆశ మళ్ళీ చచ్చిపోయింది.

చాలా దూరం తిరిగారేమో, బాగా అలిసిపోయారు. అలిసిపోయినట్టు అనుకోవటానికికూడా వారికి భయం వేసింది. కాలం ఇంత అమూల్యంగా పరిణమించినప్పుడు విశ్రాంతి తీసుకోవటమెల్లా? కదులుతూ వుండాలిసిందే. ఎటో అటు తిరుగుతూ వుంటే ఊరికే కూర్చోలేదనే సంతృప్తి వుంటుంది. కూర్చున్నారంటే మృత్యువు నాహ్వానించినట్టే.

చివరికి బెకీ సుకుమార పాదాలు ఒక్క అడుగువెయ్యటానికి కూడా నిరాకరించాయి. ఆమె కూర్చుంది. టామ్ ఆమె పక్కనే కూర్చున్నాడు. ఇంటినిగూర్చి, ఇంటిదగ్గిర స్నేహితుల్నిగూర్చి, అక్కడి సుఖమైన పరుపుల్నిగూర్చి, అన్నిటికంటే ముఖ్యమైంది వెలుతురు గూర్చి ఆప్యాయంగా మాట్లాడుకున్నారు. బెకీ ఏడ్చింది. ఆమె నోదార్చేందుకు, ధైర్యం పురికొల్పేందుకు టామ్ ఎన్నో ఉపా

యాలు ప్రయత్నించాడు. కాని అన్నీ వ్యర్థమయ్యాయి. పైగా వెటకారంగా కనిపించాయి. బెకీ బాగా అలిసివుండటంచేత నెమ్మదిగా కునికిపాట్లుపడి నిద్రపోయింది. టామ్ సంతోషించాడు. ఆమె మొహంకేసే చూస్తూ కూర్చున్నాడు. ఆ పసిముఖం తన కష్టాలన్నిటినీ మరిచిపోయి, సుఖస్వప్నాలుకంటున్నట్టు కలకదేరింది. నెమ్మదిగా ఆమె బుగ్గలమీదికి చిరునవ్వు పాకి వచ్చింది. ఆ ప్రశాంతమైన ముఖంలో కనిపించే శాంతి టామ్ హృదయాన్ని వాన జల్లు మోస్తరుగా చల్లబరచింది. అతని ఆలోచనలు గడిచి పోయిన సుఖదినాలమీదికి, కలల్లాంటి జ్ఞాపకాలమీదికి పోయాయి. ఇంతలో బెకీ నవ్వుతూ నిద్రలేచింది; కాని మరుక్షణంలో నవ్వు ఆగిపోయింది.

"ఓ...ఎల్లా నిద్ర పోయానో? లేవకుండా అలాగే నిద్రపోతే ఎంత బాగుండేది. వద్దు, వద్దు, టామ్! అలా అననులే. ఇంకెప్పటికీ అననులే. అలా చూడబోకు."

"బెకీ! నువ్వు నిద్రపోవటం మంచిదే అయింది. ఇప్పుడు కాస్త సేద తీరింది నీకు. ఇక మనం దోవ కనుక్కోగలం."

"అవును, ప్రయత్నిద్దాం, కాని టామ్, నాకు కలలో బలే అందమైన దేశం కనిపించింది. మనం అక్కడికి వెడతా మనుకుంటా త్వరలో."

"ఊహూ. వెళ్ళకపోవచ్చు. ధైర్యం తెచ్చుకో బెకీ! లే."

లేచి చేతులు చేతులు పట్టుకుని బయల్దేరారు. ఆశ ఏ కోశానా లేదు. తాము ఎంత సేపు గుహలో వున్నారో అంచనాకట్టడానికి ప్రయత్నించారు. కాని రోజులు, వారాలు గడిచినట్టు అనిపించింది. కాని ఇది నిజం కాదని నిశ్చయమే. ఎందుకంటే కొవ్వొత్తులింకా అయిపోలేదు. కనక రోజులు గడిచాయనటానికి అవకాశం లేదు.

ఇంకా చాలా కాలం గడిచింది. ఎంతసేపో వాళ్ళకి తెలియదు. ఈ దగ్గర్లో ఎక్కడో నీటిబుగ్గ ఒకటి వుండాలని టామ్ అన్నాడు. చెవులొగ్గి విన్నారు. చివరికి నీటిబుగ్గ కనిపించింది. మళ్ళీ విశ్రాంతి తీసుకుందా మన్నాడు టామ్. ఇద్దరికీ అలసటగానే వుంది; కాని బెకీ తను ఇంకా కొంతదూరం నడవగల నంది. టామ్ వద్దనటంచూసి ఆమె ఆశ్చర్య పడింది. నీటిబుగ్గ దగ్గరే కూర్చున్నారు. టామ్ కొవ్వొత్తిని తడి మట్టితో ఎదురుగా గోడమీద అతికించాడు. చాలా సేపు ఏదో ఆలోచిస్తూ మౌనంగా కూర్చున్నాడు. చివరికి బెకీ నిశ్శబ్దాన్ని భంగం చేసింది.

"టామ్! చాలా ఆకలిగా వుంది."

టామ్ జేబులోంచి ఏదో తీశాడు.

"ఇదేమిటో తెలుసా?" అని అడిగాడు.

బెకీ చిరునవ్వు నవ్వింది.

"అది మన పెళ్లి కేక్" కదూ.

"ఇదొక్కటే మనం తింటానికి మిగిలింది. ఇది పెద్ద పీపాఅంత వుంటే ఎంత బావుండును?"

"మనం పిక్నిక్‌కి తెచ్చిన సరుకులోంచి ఇది తీసి దాచాను. పెద్దవాళ్లు చేసినట్టు సరదాగా మనం కూడా పెళ్లి "కేక్" ఆట ఆడుకోవచ్చుగదా అని. కాని ఇది మన--"

ఆమె వాక్యం పూర్తి చెయ్యకుండా ఆపింది. టామ్ కేక్‌ని తుంచి కాస్త బెకీ కిచ్చి, కాస్త తను తీసుకున్నాడు. విందును పూర్తి చెయ్యటానికి కావలసినన్ని చల్లటి నీళ్లున్నాయి.

"బెకీ! ఒక విషయం చెబుతాను; ఏడవకుండా వుంటావా?"

బెకీ మొహంలో నెత్తురు వెనక్కిపోయింది. అయినా ఫరవాలేదు చెప్పమంది.

"ఏం లేదు, మన మిక్కడే వుండాలి. ముందుకు పోతే నీళ్లు దొరకవు. ఆ కొవ్వొత్తే ఆఖరుది."

బెకీ మళ్ళీ పెద్దపెట్టున గోలగా ఏడ్వు ప్రారంభించింది. ఆమె నోదార్చటానికి టామ్ శాయశక్తులా ప్రయత్నించాడు; కాని లాభం లేదు. చివరికి బెకీ అంది:

"టామ్!"

"ఏమిటి?"

"వాళ్లు మనం కనిపించకపోతే వెదుకుతారు కదూ?"

"అవును. వెదుకుతారు. తప్పకుండా."

"ఇప్పుడు మన్ని వెదుకుతున్నారేమో?"

"అవును. కావచ్చు."

"మనం లేమని ఎప్పుడు గ్రహించి వుంటారు?"

"పడవదగ్గిరకి వెళ్లినప్పుడు చూసుకుని వుంటారు."

"టామ్! అప్పటికి బాగా చీకటి పడివుంటుంది కదా! మనం రాలేదని తెలుస్తుందా?"

ఏమో మరి. ఏమైనా, వాళ్లు ఇంటికి వెళ్లగానే మీ అమ్మకు నువ్వు రాలేదని తెలుస్తుంది."

ఈ మాట విని బెకీ భయపడింది. టామ్ తను పొరపాటుగామాట్లాడానని తెలుసుకున్నాడు. ఆ రాత్రి బెకీ మరొకళ్ల ఇంట్లో పడుకుంటానంది కనక వాళ్లమ్మ ఆ మర్నాడు కాని బెకీ రాలేదని కంగారుపడదు. అంటే ఆ మర్నాటికిగాని ఎవరూ వీళ్లకోసం వెదకటం ఆరంభించరు.

ఇద్దరూ మూగగా ఆలోచిస్తున్నారు. బెకీ మరొకసారి ఆపుకోలేని దుఃఖం ప్రదర్శించింది. బెకీ కూడా తనమాదిరిగా ఆలోచిస్తోందని టామ్ గ్రహించాడు. శ్రీమతి హార్పర్ ఇంట్లో బెకీ పడుకోలేదని శ్రీమతి థాచర్ గ్రహించేసరికి ఆదివారం పగలు సగం గడిచిపోవచ్చు.

ఆఖరి కొవ్వొత్తి మెల్లిగా కాలిపోతోంది. ఇద్దరూ దానికేసే భయపడుతూ చూస్తూకూర్చున్నారు. కొవ్వొత్తిముక్క నిర్దయగా హరించుకుపోతోంది. అరంగుళం పొడుగున్న వత్తిమాత్రం మిగిలింది. దీపశిఖ ఒక్కసారిగా ఉవ్వెత్తుగా లేచింది. కాసేపు రెపరెపలాడింది. చివరికి టప్పుమని ఆరిపోయింది. ఇప్పుడు ఆ గుహ అంతటా గాఢాంధకారం రాజ్యం చేస్తోంది.

ఎంతసేపల్లా గడిచిందో తెలియదు. బెకీకి స్మృతి వచ్చేటప్పటికి ఆమె టామ్‌మీద వాలి ఏడుస్తోంది. ఎన్నో యుగాలు గడిచినట్టు అనిపించింది. నిద్ర లేవగానే మళ్ళీ తమ అపాయపరిస్థితి అంతా జ్ఞాపకానికొచ్చింది. ఇది ఆదివారమో, సోమవారమో అయివుంటుందన్నాడు టామ్. బెకీచేత మాట్లాడించాలని చాలా ప్రయత్నించాడు; కాని ఆమె నిరాశతో కుంగిపోయివుంది. ఈపాటికి తమకోసం ఊళ్లోవాళ్లు వెదుకుతూవుంటారన్నాడు. వాళ్లకి వినిపించాలని బిగ్గరిగా కేక వేశాడు. దూరదూరాలనుంచి ఆ కేక వికృతంగా ప్రతిధ్వనించింది. అంతటితో కేకలువేయ్యాలనే ఆలోచన మానుకున్నాడు.

గంటలు వ్యర్థంగా దొర్లిపోతున్నాయి. ఆకలి నిలువునా దహించేస్తోంది. టామ్‌దగ్గిర ఇందాకటి సగం కేక్‌లో కొంచెం మిగిలివుంది. దాన్నే పంచుకుని తిన్నారు. ఆ కాస్త కేక్‌తో ఆకలి తీరకపోగా మరింత వృద్ధి అయింది.

ఇంతలో టామ్ "ఉష్! ఏమన్నా వినిపిస్తోందా?" అన్నాడు.

ఊపిరి బిగపట్టి ఇద్దరూ విన్నారు. కొండ అవతలనుంచి కేక వేసినట్టు ఏదో మందమైన ధ్వని వినవచ్చింది. వెంటనే టామ్ జబాబిచ్చాడు. ఆ ధ్వని వచ్చేవైపుకి బెకీనొక చేత్తో పట్టుకుని వెళ్లాడు. మళ్లీ కేక వినవచ్చింది. ఈసారి దగ్గిరగా వినబడింది.

"బెకీ! వాళ్లే—మన వాళ్లే—వస్తున్నారు ఇటే. పద త్వరగా."

ఖైదీలిద్దరూ తమకు విడుదల సమీపించిందని ఆనందం పట్టలేకపోయారు. కాని త్వరగా నడవటానికి వీల్లేకపోయింది. ఆ చీకటి దోవనిండా గోతులున్నాయి. అందుచేత తడుముకుంటూనే నడవవలసి వచ్చింది.

ఒక గొయ్యి అడ్డం వచ్చింది. ఆగిపోయారు. అది మూడడుగుల లోతుండవచ్చు. లేక మూడువందల అడుగుల లోతు కావచ్చును. ఏమైనా, దాటటానికి వీల్లేదు.

టామ్ బోర్లా పడుకుని అందినంత వరకూ చెయ్యి సాచాడు. లోతు అందలేదు. మనుషులు వచ్చేవరకూ అక్కడే వుండాలి. మళ్ళీ విన్నారు. ఆ దూరపు కేకలు మరీ దూరమైపోతున్నాయి. ఒక నిమిషం గడిచింది; మరో నిమిషం కూడా-ఆ కేకలు దూరమై దూరమై, అంతర్ధానమయ్యాయి. ఎంత దురదృష్టం! టామ్ గొంతుక పగిలిపోయేదాకా అరిచాడు. కాని లాభంలేదు. బెకీతో ఉత్సాహంగానే మాట్లాడాడు. కాని ఒక యుగం గడిచిపోయింది భయంతో, నిరాశతో.

పిల్లలు మళ్ళీ నీటిబుగ్గదగ్గిరికి చేరారు. కాలం అలిసి అలిసి, మందంగా గడుస్తున్నట్టుంది. మళ్ళీ నిద్రపోయారు. లేచేసరికి ఆకలి మరీ దుర్భరమైంది. ఇది మంగళవారమనే నిశ్చయానికి వచ్చాడు టామ్.

ఇంతలో ఒక మంచి ఆలోచన తట్టింది. దగ్గిర్లో కొన్ని పక్కదోవలున్నాయి. వృథాగా, సెకండ్లు, నిమిషాలు లెక్కపెడుతూ కూర్చోటంకంటే ఆ దోవల్ని పరిశీలించటం మంచిది. జేబులో గాలిపడగ తాలూకు దారంఉండ వున్నది. దానిని ఒక రాతి కొనకి గట్టిగా కట్టాడు. ఉండని విప్పుకుంటూ ఇద్దరూ చీకట్లో బయల్దేరారు. 20 అడుగులు నడిచేటప్పటికి ఒక గొయ్యి అడ్డం వచ్చింది. టామ్ మోకాళ్ల మీద వంగి లోతు చూశాడు. అడుగు చేతికి తగిలింది. చెయ్యిసాచి చుట్టూ తడిమాడు. అదే నిమిషంలో—ఇరవై గజాల దూరంలో కొవ్వొత్తి పట్టుకున్న ఒక మానవహస్తం రాతిచాటునుంచి తొంగిచూసింది. టామ్ సంతోషంతో అరిచాడు. ఆ చెయ్యి వెనకనే దాని తాలూకు మనిషి శరీరం ఇవతలకొచ్చింది. ఇంజన్ జో!!!

టామ్ స్తంభించిపోయాడు ఉన్నచోటనే...కాని మరుక్షణంలో ఇంజన్ జో గిరుక్కున తిరిగి కాలికి బుద్ధి చెప్పాడు. తన గొంతుక గుర్తుపట్టలేదని, గుర్తుపడితే ఆ రోజున వ్యతిరేకసాక్ష్యం ఇచ్చినందుకు మీదపడి చిత్రవధ చేసివుండేవాడని అనుకున్నాడు టామ్. ప్రతిధ్వనివల్ల టామ్ గొంతుక మారిపోయింది. అందుచేతే తన్ను పసికట్టలేదు వాడు.

భయంతో టామ్ ప్రతి అవయవమూ బిగుసుకుపోయింది. ఓపిక లేదుగాని, ఉంటే ఆ నీటిబుగ్గ దగ్గిరికే పోయి అక్కడే శాశ్వతంగా ఉండిపోదామనుకున్నాడు. ఇంజన్ జో కంటబడటంకంటే అక్కడికి పోవటమే ఉత్తమమనుకున్నాడు. తను ఇంజన్ జోని చూసినట్టు బెకీకి చెప్పలేదు. ఎవరేనా వింటారనే ఆశతోనే కేక వేశాననిమాత్రం చెప్పాడు.

మళ్లీ చాలాసేపు నీటిబుగ్గ దగ్గిరే కాలక్షేపం చేశారు. నిద్ర లేచేసరికి ఆకలికి కడుపు చుమ్మలు చుట్టుకు పోతోంది. ఈ రోజు బుధవారమో, గురువారమో, శుక్రవారమో శనివారమో అయివుండాలనుకున్నాడు టామ్. తమకోసం వెదకటం ఈపాటికి మానేసి వుంటారని కూడా నిర్ధారణ చేసుకున్నాడు. ఆకలి భయంకంటే బలమైనది. ఇంజన్ జో ఎదురుపడ్డాసరే, ఏదో ఒక దోవ వెదుకుదామని అన్నాడు. కాని బెకీ చెప్పలేనంత బలహీనంగా వుంది. నిస్సహాయస్థితిలో ఏర్పడే నిర్లక్ష్యంలో ఆమె మునిగిపోయింది. ఆశ పూర్తిగా చచ్చిపోయింది. మృత్యువుకోసం ఇక్కడే ఎదురుచూస్తూ వుంటానని, మృత్యువు వచ్చి మింగటానికి ఇక ఆట్టేసేపు పట్టదనీ టామ్‌తో చెప్పింది. "నీ ఇష్టం. నువ్వు దోవ వెదికితే వెదుకు. నేను మాత్రం రాను," అని చెప్పింది. కాని ప్రతి అరగంటకీ వచ్చి తన్ను పలకరించిపోతూ వుండమంది. "నేను చచ్చిపోయే సమయంలో మాత్రం నన్ను వదిలిపెట్టకు. నా పక్కనే వుండు. అంతా అయిపోయిందాకా నా చెయ్యి వదలకు," అని మరీమరీ చెప్పింది. టామ్ అలాగేనని వాగ్దానం చేశాడు.

టామ్ ఆమెనుదుటిని ముద్దుపెట్టుకున్నాడు. అతని గొంతుకలో ఏదో గులకరాయిలా దుఃఖం అడ్డపడింది. అతికష్టంమీద, "దోవ తప్పక కనుక్కోగల" నని ధైర్యం చెప్పాడు. దారం ఉండ విప్పుకుంటూ, చేతుల్తోనూ, మోకాళ్లతోనూ పాకుకుంటూ, ఏ నిమిషంలో మృత్యువునోట పడతానో అనుకుంటూ టామ్ బయల్దేరాడు. ★



పూర్వము బ్రహ్మదత్తు డను రాజు కాశీ నగరమును పాలించుచుండెను. అతనికి సిద్ధార్థుడను మంత్రి కలడు. ఒకనాడు రాజు తన రాణితో కలిసి, సపరివారముగా షికారునకు బయలుదేరెను. త్రోవలో మనోహరమైన జలాశయ మొకటి కనబడెను. దానిని చూచుటతోనే రాజునకు జలకేళిపై ఉత్సాహము కలిగెను. వెంటనే రాజు అంతఃపురమునకు వార్త నంపెను. రాణి వచ్చి ఆభరణములు అన్నియు తీసి ఒక చెట్టుక్రింద పెట్టి వానిని కాపాడ దాసీల నియోగించి సరస్సులో దిగెను. కొంతసేపు దాసీలు వానిని కాపాడి 'అవి ఎక్కడకు పోవును?' అను నిర్లక్ష్యముతో జలక్రీడను చూచుచు ఆనందించుచుండిరి. దీని నంతయు చూచుచున్న ఒక కోతి చెట్టుపైనుండి దిగివచ్చి రాణియొక్క చంద్రహారమును దొంగిలించి ఒక చెట్టు తొఱ్ఱయందు దాచి యథాప్రకారము చెట్టుపై కూర్చుండెను.

దాసీలు చంద్రహారము లేకపోవుట చూచి భయముచెంది "రాణిగారి చంద్రహారమును ఎవరో దొంగిలించి పారిపోవుచున్నా"రని అరచిరి. రాజు కోపముతో "దొంగను పట్టి తెండని" ఆజ్ఞాపించెను. రాజభటులు దొంగను వెదుకుటకు నలుదిక్కులకు పరుగెత్తిరి. వీరి కలవరమును విని బ్రాహ్మణుడొకడు భయపడి పరుగెత్తి పోవుచుండెను. వీనిని చూచి యితడే దొంగ యనిపట్టుకొని రాజువద్దకు తీసుకొని వెళ్లిరి. "నీవు ఎందుకు చద్రహారమును దొంగిలించితివి?" అని ప్రశ్నించెను. వాడు నేరము నంగీకరింపని యెడల ఎక్కువ శిక్ష పడునని భయపడి ఈ విధముగా చెప్పెను. "మహారాజా! నేను చాల బీదవాడను. అంత విలువగల చంద్రహారముతో నా కేమి పని? నేను దానిని మీ కోశాధ్యక్షుని ఆజ్ఞపై దొంగిలించి దానిని అప్పుడే వారికి యిచ్చితిని"

ఇది వినగానే రాజు కోశాధ్యక్షుని పిలిపించి "ఈ బ్రాహ్మణుడు ఏదైన చంద్రహారమును నీకు యిచ్చెనా?" అని అడిగెను.

"అవును. నేను దానిని మీ విదూషకునకు ఇచ్చితిని" అని కోశాధ్యక్షుడు చెప్పెను. విదూషకుడు కూడ కోశాధ్యక్షుని మాదిరిగా, నేరమును అంగీకరించుచూ "దానిని మీ నాట్యకత్తెకు యిచ్చితిని" అని విన్నవించెను.. కాని రాజుయొక్క నాట్యకత్తె "తానేమియు ఎరుగ"నని మొరపెట్టుకొనెను. దీనిని చూచి రాజు ఏమియు తోచక విచారణను మరునాటికి వాయిదావేసెను.

దీని నంతయు శ్రద్ధగా వినుచున్న మంత్రి సిద్ధార్థుడు ఈ విధముగా ఆలోచించెను. "చంద్రహారమువద్ద అందరు దాసీలున్నారు కదా. ఈ బ్రాహ్మణుడు వారెవ్వరి కంట బడకుండ అచటి కెట్లు



వచ్చెను? అంత త్వరగా కోశాధ్యక్షుని కెట్లుచేర్చగలడు? కనుక అతడు తనపై నేరమును పోగొట్టుకొనుటకు కోశాధ్యక్షుని కిచ్చితినని బొంకి యుండును. అదే విధముగా కోశాధ్యక్షుడును విదూషకుని సాయమున బయటపడవచ్చునను ఆశతో అతనిని యిందు చేర్చియుండును.” అని ఆలోచించి రాజునకు తన ఆలోచనను తెలిపెను. రాజుకూడ అతని వాదన విని “నీ యిష్టము వచ్చిన విధముగా నేరమును విచారణ చేయు”మని అనుజ్ఞ నిచ్చెను.

మంత్రియు నిందితు లందరను ఒకచోట బంధించుటకు ఆజ్ఞ యిచ్చి వారు మాటలాడుకొను విషయములను తనకు తెలుపవలసిన దని భటులను ఆజ్ఞాపించెను.

వారి నందరను ఒకచోటికి తీసుకొని రాగానే కోశాధ్యక్షుడు “ఏమయ్యా! నీవు నన్నెప్పుడు కలుసుకొంటివి? ఎప్పుడు హారము యిచ్చితివి?” అని అడిగెను. అందుకు బ్రాహ్మణుడు “అయ్యా! నేను నిజముగా ఏ పాపము ఎరుగను. ఈ అపాయమునుండి మీవంటివారి సాయమున తప్పించుకో గలనని ఆవిధముగా బొంకితిని” అని చెప్పెను. అది వినగానే విదూషకుడు మండిపడుచు అనవసరముగా తనను యిరికించినందుకు కోశాధ్యక్షుని దూషించెను. నాట్యకత్తె విదూషకుని నిందించెను. దీని నంతయు భటులు సిద్ధార్థునకు నివేదించిరి. అతడు గూడ తన అనుమానము నిజమగుటకు సంతసించెను. ఆ సరస్సు చుట్టును కోతులు చాల కలవని తెలిసినవాడగుటచే మరునాడుదయముననే ఆ ప్రదేశమునంతయు వెదకి చెట్టు తొర్రలో చంద్రహారమును కనుగొనెను. ఈ విషయము నంతయు రాజునకు నివేదించి అందరిని నిర్దోషులని విడిపించెను. రాజు సిద్ధార్థుని బహువిధముల బహూకరించెను. ★

అదీ - ఇదీ

(6-వ పేజీ తరువాయి)

కుడూ, న్యాయసలహాదారూ కూడా అమెరికనులే. ఈ అధికారాలు కూడా చాలా ముఖ్యమైనవి. ఇటువంటి పరిస్థితిలో కార్యాలయానికి అంతర్జాతీయదృష్టి లోపించిందన్నా, వర్ణవిద్వేషమూ, జాతివైషమ్యమూ ఒత్తిడికి లొంగటమూ హెచ్చుగా ఉన్నదన్నా ఆశ్చర్యంలేదు.

వివిధ ప్రతినిధి వర్గాలవారు క్రమంగా భ్రమరకీటకన్యాయానికి గురి అవుతారు. పేర[illegible]లూ, విందులూ, సంయుక్త సమా[illegible]లూ ఇందుకు తోడ్పడతాయి. ఉదాహరణకు, అమెరికా ప్రతినిధులు దక్షిణ అమెరికా ప్రతినిధి వర్గాలవారిని సమావేశానికో, విందుకో పిలుస్తారు. మరునాడు పశ్చిమయూరోపియనుల వంతు. ఈ సంపర్కాలద్వారా ఏ ప్రతినిధివర్గాలమధ్య ఏకాభిప్రాయా లున్నదీ, ఏయే వ్యక్తులకు భిన్నాభిప్రాయాలున్నదీ అమెరికను ప్రతినిధులు తెలుసుకోగలరు. ఆ తరువాత ప్రతినిధివర్గనాయకుణ్ణో, లేక వేరుగా వారి ప్రభుత్వాన్నో తట్టి చూడటం జరుగుతుంది. ప్రతినిధులు మంచి కీర్తీ, ధనమూ ఆర్జించేవారు. సరిగా కలిసిరావటం లేదని అమెరికా సూచించిన ఫలితంగా ఇంటికి పిలిపించబడటం ఏ ప్రతినిధికీ ఇష్టం ఉండదు. ఈపద్ధతిని లేక్‌సక్సెస్‌లో “చెయ్యి విరవటం” అంటారు. ఏదైనా సందిగ్ధ పరిస్థితి ఏర్పడి ఏ ప్రతినిధి వర్గ సభ్యుడు గాని అమెరికాతో కలిసిరాడన్న సందేహం ఏర్పడ్డప్పుడు ఇటువంటి ఒత్తిడి తేబడుతుంది.

“న్యూస్టేట్స్‌మన్ అండ్ నేషన్” ప్రత్యేక విలేఖరి.

★

సమ్మానం

(33-వ పేజీ తరువాయి)

చాలో తెలియకుండా వుంది' అన్నారు మహారాజులుంగారు.

'అది ప్రభువుల దయాధీనం! వందలూ ఇచ్చినవారున్నారు, వేలూ ఇచ్చినవారున్నారు. లక్షలు ఇవ్వడానికి కూడా తమవంటి ప్రభువులు సమర్థులు! ఆ మీద మా అదృష్టం!" అన్నది బాలామణి మందహాసం చేస్తూ.

మహారాజులుంగారు దివాను జగన్నాధరాజుగారివైపు సాభిప్రాయంగా చూపు ప్రసరించారు.

'ప్రభువులవారు నీ సామర్థ్యానికి చాలా మెచ్చుకున్నారు. సంతృప్తికరంగానే సమ్మానం జరుగుతుంది' అన్నారు దివానుగారు బాలామణిని తిలకిస్తూ.

3

మహారాజులుంగారూ, దివానుగారూ ఆలోచనామందిరంలో కూర్చుని, ఏవేవో వ్యవహారాలు మాట్లాడుకుంటున్నారు.

యాదాస్తు పుస్తకం తీయగా మొదట బాలామణి పేరూ, ఆమెకు ఇవ్వవలసిన, బహుమానం వివరాలూ ఉన్నాయి.

దాన్ని చూచి దివాను ముక్కుమీద వేలు వేసుకున్నాడు.

మహారాజులుంగారు ఏమిటన్నట్టు అతనివైపు చూచారు.

'మరేమీ లేదండి! ఇలాంటి త్యాగాలు చేస్తే జమీందారీ మూడు రోజుల్లో ఎగిరిపోతుందని భయంగా వుందండి' అన్నాడు దివాను ధైర్యంతో.

బాలామణికి లక్ష రూపాయలు ఇవ్వవలసినట్లుగా ఆ లెక్కలో వెయ్యబడి వుంది!

'మాకు ఆనందం కలిగింది. లక్షా యివ్వాలని సంకల్పించుకున్నాం! ఇయ్యవలసిందే!'

దివాను మరి ఎదురు జబాబు చెప్పలేదు. 'చిత్తం, చిత్తం, మహాప్రభూ! ఏలినవారి యిష్టప్రకారమే జరిగించవచ్చు. కాని నా మనవి యేమిటంటే—కొంచెం వ్యవధి కావాలని ప్రార్థన.' అన్నాడు.

'వ్యవధి కావాలా? ఎందుకూ?'

"ప్రభువువారు చిత్తగించాలి! లక్ష రూపాయలంటే సామాన్యం కాదు. ఇప్పుడు ధనాగారంలో నాలుగువేలకంటె ఎక్కువ మొత్తం లేదు. మూడు రోజులు గడువిస్తే తాణాలకి తాఖీదులు పంపి సొమ్ము వసూలు చేయించి తెప్పిస్తాను. తమరు ఖుద్దున ఆ నాట్యకత్తెకు బహుమానం ఇయ్యవచ్చు'

మహారాజులుంగారు సమ్మతించక తప్పినది కాదు.

మూడు రోజులూ గడిచినాయి.

తన సమ్మానం సంగతి యింకా యేమీ ఎందుకు తేలలేదో తెలియక బాలామణి తహతహపడుతూ వుండగా, మర్నాడు దర్బారులో సమ్మానం జరపబడుతుందంటూ ఆమెకి వర్తమానం వచ్చింది.

మహాఘనంగా సమ్మానం జరుగుతుందని ఆమె ఆనందంతో ఆకాశం అందుకుంటూ ఉంది.

౪

శ్రీ విజయరామ గజపతి మహారాజులుంగారు కొలువు తీర్చి ఉన్నారు.

సభాభవనం సామంతులతోటీ, ఉద్యోగులతోటీ, ప్రేక్షకులతోటీ కిటకిటలాడుతూ వున్నది.

బాలామణి ఒకప్రక్క తన బలగంతో వచ్చి కూర్చున్నది.

దివాను జగన్నాధరాజుగారు నిలిచి, సభ్యులను సంబోధిస్తూ 'నేడు చాలా సుదినం! ప్రభువారికి తాణాలనుండి దస్తు ఖుద్దున సమర్పించబడే దినం! ఈ దినమే నట్టువకత్తెల్లో ఆరితేరి, సభ్యులనందరినీ,—ఎక్కువగా ప్రభువువారినీ రంజింపజేసిన బాలామణికి సమ్మానం జరిగే రోజు! మొదట ఆ యా తాణేదారులు దస్తు సమర్పిస్తారు.' అని చెప్పి తన స్థానంలో కూర్చున్నాడు.

ఒక్కొక్క తాణేదారూ వచ్చి ప్రభువులకి వంగి, వంగి నమస్కారం చేసి, తాము తెచ్చిన దస్తు రూపాయీల సంచులు లెక్కపెట్టి పడవేసి, దివానుగారివల్ల రశీదు తీసికొని వెనకి వెళ్లసాగినారు.

ఇలా పది తాణాలనుంచి వచ్చిన దస్తు లక్షరూపాయీలు చేరింది. సీళ్లువేసిన నూరు సంచులు కుప్పలా పడ్డాయి. ఒక్కొక్క సంచీలో వెయ్యేసి వెండి రూపాయిలు ఉంటాయి. అసలు సంచీ అంటేనే వెయ్యి రూపాయలంటూ తెలుగు దేశంలోని పరిభాష కదూ!

తర్వాత దివానుగారు లేచి 'యికమీద బాలామణికి సమ్మానం జరుపబడుతుంది' అని చెప్తూ ప్రభువులవైపు తిరిగి 'ప్రభువులు అనుగ్రహించి బాలామణిని సమ్మానించవలెనని ప్రార్థన' అని మనవిచేశారు.

మహారాజులుంగారికి ఆలోచన

పోయింది; మనస్సు సందిగ్ధంలో పడింది! బాలామణికి లక్షరూపాయిలు ఇవ్వాలని మొదట అనుకొన్నా, అలా చేయడం అనుచితం అని ఆయనకు తోచింది. రూపాయిలన్నీ కైలాసపర్వతం వలె గుట్టగా పడిఉన్నాయి! "ఎన్ని నెలలో, ఎందరు ఉద్యోగులో ఎన్నివిధాలో తంటాలు పడితేనేగాని యింత సొమ్ము తేలదు! రైతులందరూ చెమట ఊడ్చి, శ్రమించి పండించిన పంటవల్ల లభించిన దీ సంపద! దీన్ని అనాలోచితంగా ఒక నాట్యకత్తెకు—ఒక గంటసేపు నాట్యానికి సమర్పించడమా? ఇలా ఎంత మాత్రమూ జరుగకూడదు!" అని ఆయన మనస్సుకు తట్టినది!

తాను అనాలోచితంగా లక్ష రూపాయిలు యివ్వమంటే—దానికి ఇష్టపడక తన శ్రేయోభిలాషి అయిన దివాను జగన్నాథరాజు పన్నిన పన్నాగమే యిదంతా అని ఆయనకు బోధపడింది!

దివాను యుక్తికి మహారాజులుంగారు మనస్సులో చాలా సంతోషించారు!

అయితే యిప్పుడీ సమస్య తేలడమెలాగ? తన కేమీన్నీ పాలుపోలేదు!

ఎంత ఇవ్వాలో తెలియడం లేదు. ప్రభువువారు దివానువైపు అమాయికదృష్టితో చూశారు! ఆయన మనోభావం గ్రహించాడు దివాను. తన్ని చిక్కులోంచి గట్టెక్కించాలంటూ దాని అర్థమట! ఆ యిద్దరి మూగభాషా వారికే కాని, మరొకరికి అర్థం కాదు!

దివానుగారు లేచారు.

"బాలామణి నట్టువకత్తెల్లో అగ్రగణ్య అని మెచ్చుకుంటూ ప్రభువులు ఆమెకు 'నాట్యకళాప్రపూర్ణ' అనే బిరుదాన్ని అనుగ్రహిస్తున్నారు" అని ప్రారంభించారు. సభ్యులందరూ కరతాళధ్వనులు చేస్తూ తమ హర్షాన్ని వెలిబుచ్చారు.

'బాలామణి నైపుణ్యాన్ని డబ్బుతో విలువకట్టడమనేది అసాధ్యం! అయినా ప్రభువులు ఆ విషయంలో తమ ఔదార్యాన్ని ప్రకటిస్తున్నారు.' అని ఒక నిమిషం ఆగి 'ఇప్పుడే లక్ష రూపాయీల దస్తు వసూలయి రావడం మీరందరూ చూచారు' అన్నారు దివానుగారు. ఔనని అందరూ తల వూపారు.

'ఈ ధనరాశిలో ఆమె మొయ్యగలిగినంత ధనాన్ని సత్కారంగా బాలామణే తీసుకోవాలనీ, అనుగ్రహించారు ప్రభువులు!

ఆమె ఎంత తీసికొన్నా అభ్యంతరం లేదు. ఈ లక్ష రూపాయీలు ఆమె మొయ్యగలిగితే ప్రభువులు నిరాక్షేపణగా అనుగ్రహిస్తారు' ఈ చివరివాక్యం ఆయన నవ్వుతూనే అన్నారు.

మహారాజులుంగారి విశాలహృదయాన్ని అందరూ ప్రశంసించారు.

లక్షరూపాయీలూ ఆమెకు ముడుపు చెల్లిస్తారేమో అని కొందరు మొదట దిగులుపడ్డారు! దివానుగారి యుక్తికి వారందరూ చాల మెచ్చుకున్నారు.

బాలామణి ముఖం వెలవెలపోయింది! తొలుతనే ఆమె అబల, అందులోనూ సుకుమార శరీర. ఆమె ఎన్నిరూపాయిలు మొయ్యగలదు?

అయినా సాహసించి సంచుల దగ్గరకు వెళ్లి రెండు చేతులతోనూ రెండు సంచులు లంకించుకుని ఎత్తింది. అవే బరువుగా ఆమెకు తోచింది. అయినా లేని బలం తెచ్చుకుని ఆ రెండు సంచులనీ పట్టుకున్న చేతులతోనే మహారాజులుంగారికి నమస్కారం చేసింది.

నమస్కారం చేసేటప్పుడు కొంచెం చేతులెత్తవలసి వచ్చింది. ఆసంచులు మరీ బరువు అనిపించింది. వెంటనే అవి చేతుల్లోంచి జారిపోయి గల్లుమని ధ్వనిచేస్తూ కింద పడిపోయాయి.

అందరూ గొల్లుమని నవ్వుతూ కోలాహలం చేశారు.

బాలామణి కన్నులలో నీళ్లు గిర్రుమని తిరిగాయి.

చివరకి ఆమెకు ఒక దమ్మిడీ ముట్టకపోయిందన్న మాట!

దివానుగారు లేచి నిలవగానే కోలాహలం మాని జనం సద్దుకున్నది.

"మరేం ఫరాలేదు! బాలామణి మొయ్యలేకపోయినా ఆ రెండు సంచుల రూపాయిలూ ఆమెవే! శ్రీ మహారాజులుంగారు ఆ రెండు వేల రూపాయీలు ఆమెకు సమ్మానంగా సమర్పిస్తున్నారు. ఆమె ఎలాంటి సంకోచమూ పడనక్కర్లేదు. వాటిని గ్రహించవచ్చును" అన్నారు.

సభ్యులందరూ చాలా సంతోషించారు! మహారాజులుంగారు

కీర్తిదాహం

(19-వ పేజీ తరువాయి)

గారు వోటర్ల జాబితా చదువుతూ వుంటుంది. (వాకిట్లో కారుచప్పుడు. వరదన్ వచ్చి, అమ్మగారూ! అమ్మగారూ!)

సూరా: ఏం వరదన్?

వరదన్: డాక్టరుగారి భార్య కమలా బాయమ్మగారు వచ్చారమ్మా.

సూరా: లోపలికి రమ్మన్నా. దానికి చెప్పడగాలా?

కమ: (ప్రవేశించి) నమస్కారమండీ. చాలా రోజు లయింది కలుసుకుని!

సూరా: మీకు మేము కనపడుతాము టండీ? మీరూ మీ టోర్నమెంటులూ, పార్టీలు, ప్రఖ్యాత వనితలు. నావంటి పాత కాలం వాళ్లతో మీ కేం పని?

కమ: అదేమిటండీ. మీరుమాత్రం కారా? నేను టెన్నిసాడుతుంటే నా వంటి వాళ్ళని ప్రోత్సహించడానికి మీరు మహిళాభ్యుదయానికి పాటుపడుతున్నారు.

సూరా: ఏం పాటుబడుతున్నానండీ, మొన్న చందాలు వసూలు చెయ్యడానికి టూ రెడదామని కార్యదర్శి అడిగితే, మా వారికి భోజనం ఇబ్బందవుతుందని మానేశాను. హోటల్లో భోజనంచేస్తే వారికి అజీర్ణ వ్యాధి పట్టుకుంటుంది.

కమ: బయట భోంచెయ్యకపోతే మా వారికి అజీర్ణవ్యాధి పట్టుకుంటుంది. మీవారి అజీర్ణబాధసంగతి మా వారు చూచుకుంటారు. మీరు మాత్రం స్త్రీ సేవ చెయ్యడం మాస్తే యెట్లా?

సూరా: నిజమే డాక్టరుగారు కంటి రెప్పలా కాపాడ్తబట్టే- వారు ఆ మాత్రంగా వున్నారు. నిజంగా డాక్టరుగారు బంధువుల్లా మాస్తారు గాని ఏదో మందు లిచ్చిపోయే వారిలా కాదు.

నిర్ఘాంతపోయారు! లక్షరూపాయీలు ఇవ్వదలచుకున్న తనచేత రెండు వేలరూపాయీలు— తన ఔదార్యానికి లోపం లేకుండా దివాను ఎలా ఇప్పించినదీ తలచుకుని మనస్సులో నే అతన్ని మెచ్చుకున్నారు ఆ ప్రభువులు! ★

కమ: అల్లా అనకండి. బంధువు లంటే మావారికి ఒళ్లుమంట.

సూరా: సరే. మా వారూ మీ వారూ ఒకటే నన్నమాట.

కమ: అందుకు మీరూ నేనూ ఒకటై పోవాలేమో.

సూరా: ఛా. అదేమిటండీ. ఇద్దరూ ఒకే స్వభావం కలవారనే ధోరణిలో అల్లా అన్నాను. అసలు, యీ స్నేహభావం మీకూ మాకే కాదు. రెండుతరాలబట్టీ మన కుటుంబాల మధ్య ఆస్నేహభావం వుంది. కులాలు భేదమయినా, బంధువుల్లాగే మన కుటుంబాలవాళ్లు వుండేవాళ్లట. కొన్ని తరాలుగా మావారివాళ్లంతా వకీళ్లు. మీ వారి వాళ్లంతా డాక్టర్లు.

కమ: ఎవరు వ్యాజ్యాలు వేసుకుంటారా అని మీవారి వారూ, ఎవళ్లకు రోగం వస్తుందా అని మా వారివారూ ప్రార్థిస్తూ వుండేవారు గామల్ను, మా వేపున అంతా స్పోర్ట్సుమన్లేనండీ. మా తాతగారు ఒంటరిగా పులివేట ఆడేవారుట. మా మేనమామ గోల్లో ముందుంటే గోలవడమే సాధ్యమయ్యేది కాదు. మా కజిను గొప్ప క్రికెటియరు.

సూరా: ఇంకేం. వంశమో వాడి ఆలితోకో అని మీరు పెద్ద టెన్నిస్ ఛాంపియన్లు. వంశఖ్యాతి నిలుపుకున్నారు.

వెంక: అరరే, ఏమి సుదినం! కమలాబాయిగారు ఇక్కడే ఉన్నారే. ఏమేవ్ నీ కోరిక తీర్చాను.

కమ: ఏం కోరికండీ?

వెంక: ఆఁ; మా ఆవిడను కార్పొరేషను అభ్యర్థుల లిస్టులో వేయించాను.

కమ: అరే. కంగ్రాచ్యులేషన్స్. (ఇంతలో డాక్టరు వస్తాడు)

డా॥ మూర్తి: కమలా, కమలా, ఇక్కడున్నావా? నీకోసం ఇంటికి వెళ్లివచ్చాను, హేపీ న్యూస్. నీపేరు కార్పొరేషన్ కేండిడేట్స్‌లో వేయించాను. నీలాంటి టెన్నిస్ ఛాంపియన్ మెంబరుగా వుండాలని మా క్లబ్బులో అంతా పట్టుబట్టేరు.

సూరా: ఎంత సంతోషమండి. మీ వారూ, మావారూ ఒకటేసంటే నవ్వారు. మరి మీరూ నేమా ఒకటే అయినాం చూశారా?

వెంక: ఏం డాక్టరుగారూ మీకూ కీర్తి దాహం పుట్టిం దేమిటి?

మూర్తి: అన్ని జబ్బుల్లోకీ యీ జబ్బు పెరిగిపోతోందండీ. దీని కింకా ఏ సైంటిస్టూ స్పెసిఫిక్ కనిపెట్టలేదు.

వెంక: అయితే ఏవార్డునుంచి కంటెస్టు చేస్తున్నారు?

మూర్తి: మన వార్డునుంచే. అదేమిటండీ అట్లా తెల్లబోతున్నారేం?

వెంక: మా ఆవిడను యీ వార్డునుంచే సెలెక్టు చేస్తామన్నారే.

మూర్తి: అదేమిటి? పోనీండి. లాయరు భార్యా డాక్టరుభార్యా కంటెస్టు చేస్తే మా ఝుల్సాగా వుంటుంది ఎలక్షన్. ఎవరు గెల్చినా సంతోషమే!

వెంక: ఝుల్సామాట అల్లా వుంచండి. డాక్టరుగారూ మీ ఆవిడకు ఏదో ఒక రంగంలో కీర్తి వుంది. మా ఆవిడకు ఏరంగంలోను కీర్తి లేకుండావుంది. మర్యాదగా చెబుతున్నాను. మీ ఆవిడను ఉపసంహరించుకోమనండి.

మూర్తి: అదేమిటండీ, అల్లా బెదిరిస్తారు. మీ ఆవిడనే *Withdraw* చేయించండి.,

సూరా: సరే, మొగాడికిమల్లే టెన్నీసు బేటు పుచ్చుకుని తైతక్కలాడే ఆవిడకు వోట్లు రాకేం?

కమలా: మర్యాదగా మాట్లాడండి సూరాయమ్మగారూ. అక్షరాలు రాని ఆవిడకు మాత్రం ఓట్లెవరిస్తారు.

సూరా: అవసరమయితే మా వారు ఆస్తి అంతా పోయినా వోట్లు వేయిస్తారు. పంతం వొస్తే ఆయనకు క్రిందూ మీదూ తెలియదు.

మూర్తి: డబ్బు మీ వారికే కాదు నాకూ ఉంది. బికారీ నయిపోయినాసరే. కమలను గెలిపించి తీరుతాను.

వెంక: అడుక్కుతిన్నా సరే, మా ఆవిడ పైకొచ్చి తీరాలి. డాక్టరుగారూ తరాలుగా మన కుటుంబాలవారు స్నేహితులుగా వున్నారు.

కమ: తరాలుగా యికమీదట విరోధులుగా వుండనీండి. గెలుపూ ఓటమీ స్పోర్ట్స్‌మన్ స్పిరిట్లో తీసుకోవాలి. ఈవిడ నన్ను అమర్యాద చేసింది. నే నేమయినా సరే *With draw* చేయను.

సూరా: నీ బతుక్కు మర్యాదకూడా.

కమ: నీ మొహానికి ఎలక్షనుకూడా. రండీ. యీ బ్రూట్సుతో మనకేమిటి పని.

మూర్తి: వెంకటాచలంగారూ మీరు వేరే డాక్టర్ని చూసుకోండి. నన్నేమనించినా భరిస్తానుగాని నా భార్యను అవ

కౌంట్ ఆఫ్ మాంట్ క్రిస్టో

(31-వ పేజీ తరువాయి)

"అబ్బా! చాలా ఆయాసపడ్డా డన్నమాట! తంతిసౌకర్యం ఉంది కదా? రవంతకూడా ఒగర్చనక్కర్లేకుండా మూడు నాలు గ్గంటల్లో వార్త చేరిపోనే? ఆ వ్యక్తి స్వయంగా ఎందుకు పరుగెత్తుకొచ్చినట్లు?"

"నిజమే మహారాజా! కానీ పాపం ఇంత ప్రయాసపడి ఇంత దూరంనించి వచ్చినవాడిని చులకనగా చూస్తున్నారు. మహారాజుకోసం అమూల్యమైన సమాచారం తెచ్చాడు. కనీసం కౌంట్ సాల్వోకోసమైనా కనికరించండి."

"ఓ! కౌంట్ సాల్వో పంపారా? అయితే ఆయ నిప్పుడు మార్సెల్సులో ఉన్నారన్నమాట. ఆయనకూడా కుట్ర ఉందనే అన్నారా?"

"లేదండి. కాని విల్ ఫర్ట్‌ని నాదగ్గరకు పంపి, ఎలాగైనా మీ దర్శనం ఇప్పించాలని సాల్వో నాకు ఉత్తరం వ్రాశారండి"

"ఎవరు? విల్ ఫర్ట్?" అన్నాడు మహారాజు. "ఆ మాట నాకు ముందే ఎందుకు చెప్పలేదు?" ఈమారు మహారాజు ముఖంలో కొంత ఆందోళన కనిపించింది.

"అతని పేరు మీకు తెలియ దనుకున్నానండి."

"అబ్బే! తెలుసును. అతనికి మంచి సూక్ష్మబుద్ధి ఉంది. మంచి ప్రవర్తన కలవాడే. అపైన, భవిష్యత్తుగురించి చాలా ఆశలు పెట్టుకున్నవాడు. అవునుకాని, అతని తండ్రిపేరు మీకు తెలుసునా? నయర్ టైర్?"

"ఎవరు? గిరాండిస్ట్ సెనేటర్ కాదూ?"

"అవును. అతనే."

"అటువంటివాని కుమారుని మహారాజు నియమించారా?"

"బ్లాకా! అది మీకు తెలియదు లెండి. విల్ ఫర్ట్ దురాశాపరుడు. స్వార్థంకోసం ఏదైనాసరే, చివరికి తండ్రినికూడా, బలివ్వగలడు."

"అయితే అతన్ని తీసుకురానా?"

"వెంటనే."

బ్లాకా గబగబా వెళ్ళాడు. విల్ ఫర్ట్‌నుపిలిచాడు. కానిగదివరంకా వద్దకు వచ్చేసరికి ఆటంకం కలిగింది. దుమ్ముగొట్టిన దుస్తులతో, చీదరగా ఉన్న విల్ ఫర్ట్‌ని ద్వారపాలకుడు రానివ్వలేదు. "రాజాజ్ఞ" అని బ్లాకా చెప్పవలసివచ్చింది. అప్పు డిద్దరూ దిగ ప్రవేశించారు.

"రావోయ్ విల్ ఫర్ట్! ఇలా రా!" అన్నాడు మహారాజు.

విల్ ఫర్ట్ వొంగి వొంగి వందనం చేశాడు. మెల్లిగా అడుగుల్లు వేసుకుంటూ ముందుకు వచ్చాడు. మహారాజు ప్రశ్నకోసం వేచి ఉన్నాడు.

"నాకు చాలా ముఖ్యమైన సమాచారం చెప్పాలని నవ్వు కోరుతున్నట్లు బ్లాకా చెప్తున్నారు. ముందుగా ఒకటి చెప్పు. ప్రమాదం మరీ ముంచుకువచ్చిందని నన్ను నమ్మమంటావా?"

"విషయం అత్యవసరమైనది మహారాజా! కాని, చెయ్యి దాటిపోలేదు."

బ్లాకా కలవరపాటు, విల్ ఫర్ట్ కంపితస్వరం గమనించిన మహారాజు చలించాడు. "సరే, కథంతా చెప్పు విల్ ఫర్ట్. కాని కథ సరిగ్గా ఎక్కడ మొదలవుతుందో అక్కడే మొదలుపెట్టు. ప్రతీదీ రీతి తప్పకూడదని నా ఉద్దేశం."

"నేను జరిగింది జరిగినట్లు చెప్తానండి. కాని నా తత్తరపాటువల్ల తడబడినా, అర్థంలేని మాటలు నా నోటంట దొర్లినా నన్ను క్షమించండి" అని విల్ ఫర్ట్ మహారాజు ముఖకవళిక పరికించాడు. సుముఖభావం కనిపెట్టి, ఇలా చెప్పాడు.

"నేను నా కర్తవ్యం నిర్వర్తిస్తున్న సమయంలో, ఒక పెద్ద కుట్ర తెలియవచ్చినందువల్ల, తమకు తెలపడంకోసం నేను వెంటనే బయలుదేరి పారిస్ రావలసివచ్చిందండి. ఈ కుట్రవల్ల తమ సింహాసనానికే ముప్పు రానుంది. నెపోలియన్ మూడు ఓడల్ని నిర్మించాడు. ఎల్బాద్వీపంనుంచి ఈ పాటికి బయలుదేరి ఉంటాడు. ఇప్పు డెక్కడుంటాడో చెప్పలేను. కాని నేపుల్స్‌వద్ద కాని, టస్కనీ తీరాన కాని, లేదా ఫ్రాన్సులోకాని తప్పకుండా దిగుతాడు. ఎల్బాద్వీపాధిపతి ఇటలీతోనూ, ఫ్రాన్సుతోనూ సంబంధాలు విడనాడుకోలేదన్న సంగతి మీకు తెలిసేవుంటుంది."

"తెలుసును. సెంట్ జాక్ వీధిలో (పారిస్) బోనపార్టిస్ట్ సమావేశాలు జరుగుతున్నాయనికూడా తెలుసును. సరే చెప్పు. ఈ సమాచారం నీ కెలా తెలిసింది?"

"ఒక మార్సెల్సునగరవాసిని పరీక్షచెయ్యగా తెలిసిందండి. అతని, నేను కొన్ని రోజులుగా కనిపెట్టి చూస్తున్నాను. అతను నావికుడు. నేను బయలుదేరిన రోజునే అరెస్టుచేయించాను. అతను బోనపార్టిస్ట్ అని నేను మొదటినుంచీ అనుమానించాను. రహస్యంగా ఎల్బాద్వీపం వెళ్ళి, అక్కడ గ్రాండ్ మార్షల్‌ను చూశాడు.

మానిస్తే భరించను. (వెళ్ళిపోతాడు)

(బయట కమలాబాయికీ జై. వోట్ ఫర్ కమలాబాయ్ అని, చప్పుడు).

సూరా: ఈవిడగారితో పోటీ చెయ్యడానికి నేనే దొరికానా? మీకు పౌరుషం లేదుటండీ. సూరాయమ్మకు జై అని అరవడం చెవులారా ఎప్పుడు వింటానండీ? వెధవాస్తి ఎందుకండీ వుండి. పిల్లా జల్లా?

వెంక: శాంతించు, శాంతించు. కేసుకు అటూ ఇటూ పాయింట్లు చూద్దాం. నాకూ డబ్బుంది. డాక్టరుకీ డబ్బుంది.

సూరా: నేనూ ఆడదాన్నే. ఆవిడా ఆడదే.

వెంక: ఆవిడ కందముంది, చదువుంది, టెన్నిస్ వుంది.

సూరా: నా కిట్లాంటి వేమీ లేవు. అంతేనా?

వెంక: ఆవిడ యింగ్లీషు మాట్లాడుతుంది.

సూరా: ఇంగ్లీషురాని ఆడది చస్తే మేలు!

వెంక: ఆమెభర్తకి ఇంటింటా క్షయంట్లే

సూరా: నాభర్త ఏ ఇంట్లోనూ కొనికే చెల్లని దద్దమ్మ. నామూలాన మీఆస్తి అంతా ఎందుకు తగలడిపోవాలిగాని నా పేర మహిళాసభలో ఒకబ్లాక్ కట్టించండి. వెళ్లినప్పుడు చూసి సంతోషిస్తాను.

వెంక: చదువుకున్నవాడికన్న చాకలాడు మేలని ఊరికే అన్నారూ? ఎలెక్షన్లో దిగితే ఏముందీ? శాశ్వతమైన పని ఏదో చేయించాలిగాని. అల్లాగే కట్టిస్తాను. ఆపేరు చూసి మా ఆవిడబ్లాకని నేను సంతోషిస్తాను.

ఆయన, అతనిద్వారా పారిస్‌లో ఒక బోనపార్టిస్ట్‌కి నోటికబురు పంపాడు. కాని పారిస్‌లో ఆ బోనపార్టిస్ట్ ఎవరో అతనిచేత చెప్పించలేకపోయాను. నోటికబు రేమిటంటే, నెపోలియన్ తిరిగి రావడానికి వీలుగా, ప్రజల్లో ప్రచారంచేసి, అంతా సిద్ధం చెయ్యాలని. నెపోలియన్ త్వరలోనే బయలు దేరుతున్నట్లుకూడా కబురు చెప్పారు."

"ఇత నెక్కడున్నాడు?"

"కారాగారంలో"

"విషయం చాలా ప్రమాదమైనదనే నీ అభిప్రాయమా?"

"చాలా ప్రమాదకరమైనదండి. నా పెళ్లి ప్రధానపు విందులో నే నున్నప్పుడు అతన్ని అరెస్టుచేయించాను. ఇది అకస్మాత్తుగా తెలిసినందువల్ల వెంటనే నేను నా మిత్రుల్ని, ప్రియురాలిని విడిచిపెట్టి, మీ పాదాలవద్దకు వచ్చి పడి, నా భయాన్నీ, విధేయతనీ తమకు విన్నవించుకోవాలని వచ్చాను."

"అందతా బాగానే ఉందిలే. ముందు కుట్ర సంగతి పూర్తిగా చెప్పు."

"అది కుట్రకంటె ప్రమాదమైన దండి."

లూయీ చిరునవ్వుతో అన్నాడు! "కుట్రల కేమిలే! అవి ఈ రోజుల్లో సులువుగా పన్నవచ్చును. కాని నిర్వహించడమే కష్టం పది మాసాలుగా మధ్యధరా సముద్రతీర ప్రాంతాన్ని కట్టుదిట్టం చెయ్యడానికి నా మంత్రులు రెండింతలు కష్టపడుతున్నారు. బోనపార్టీ నేపుల్స్‌లో దిగితే, అతను పియాంబినో చేరేముందే మన రాజ్యకూటం అంతా ఏకమై అడ్డగిస్తుంది. టస్కనీలో దిగాడంటే, శత్రురాజ్యంలో అడుగు పెట్టాడన్నమాట. ఫ్రాన్స్‌లో దిగితే, అతని కూడా గుప్పెడుమంది కూడా ఉండరు. ప్రజలకి అతనంటే రోత పుట్టింది. ఈ వ్యవహారాన్ని మనం ఇట్టే తేల్చి వెయ్యవచ్చు. కాబట్టి అధైర్యం చెందకు విల్‌ఫర్ట్. నువ్వుపడిన ప్రయాసని మనస్సులో పెట్టుకుంటానులే."

"ఇదుగో డాండర్ వస్తున్నారు" అన్నాడు బ్లాకా.

పోలీసుమంత్రి ముఖం పాలిపోయి ఉంది. పిడుగు దెబ్బ తిన్నట్లు కళ్లు వెళ్లబెట్టి చూస్తూవచ్చాడు. విల్‌ఫర్ట్ ఒకడుగు వెనక్కు వేశాడు — వెళ్లిపోతున్నట్లు. కాని అతన్ని బ్లాకా గట్టిగా పట్టుకుని నిలిపాడు.

11

మంత్రి పాలిపోయిన ముఖం చూసేసరికి లూయీ గభాలున లేచాడు. మేజాను గట్టిగా ముందుకు గెంటాడు.

"ఏమయింది డాండర్? కలవరపడుతున్నావేం? విల్‌ఫర్ట్ చెప్తున్నది నిజమేనా?" అన్నాడు లూయీ.

బ్లాకా మంత్రిని సమీపించాడు. ఏదో అనబోయి ఊరుకున్నాడు. మంత్రిని ఇంకా చిన్నపుచ్చడంకంటె ఊరుకోడం మేలనుకున్నాడు.

డాండర్ అతి కష్టంమీద అన్నాడు: "అయ్యా! ఏం చెప్పను?"

"ఏమిటి? ఏమయింది? చెప్పు. ఊరుకుంటావేం?" అన్నాడు రాజు.

"ఏం చెప్పనండి? ఘోరం జరిగిపోయింది. నెపోలియన్ ఎల్బా ద్వీపంనుంచి ఫిబ్రవరి 28 వ తేదీని బయలుదేరివచ్చి మార్చి 1 వ తేదీని దిగాడు."

"ఎక్కడ?"

"ఫ్రాన్స్‌లో. జువాన్ సింధుశాఖా తీరాన్ని ఏంటిబీ అనే చిన్న రేవులో దిగాడు."

"పారిస్‌కి ఏడువందల యేభైమైళ్ల దూరంలో, ఏంటిబీ దగ్గర మార్చి 1 వ తేదీని నెపోలియన్ దిగాడు! ఆ కబురు మొట్టమొదటిసారిగా ఇవాళ, అంటే మార్చి 3 వ తేదీని మీకు అందింది! ఏం? కాని మీరు చెప్తున్నది నిజమేనా? అసాధ్యం. మీకు చేరిన సమాచారం తప్పైవుండాలి. లేదా మీకు పిచ్చెత్తి వుండాలి!"

"కాని కర్మవశాత్తు ఇది నిజమేనండి."

లూయీకి కలవరం, క్రోధం, అధికమయినాయి. కొంప పేలు తిన్నట్లయింది. ఛాతీ విరుచుకుని నిటారుగా నిలిచాడు: "ఫ్రాన్స్‌లో! నెపోలియన్ ఫ్రాన్స్‌లో ఉన్నాడు! ఆ మనిషిని సరిగ్గా కనిపెట్టి చూడలేదన్నమాట! ఏమో, ఎవరికి తెలుసు? అందరూ అతనికి మిత్రులేనేమో?"

బ్లాకా అన్నాడు "అల్లా అనకండి. డాండర్‌వంటి పురుషుడు ద్రోహం చెయ్యలేడు. నిజానికి అందరం అంధులమై పోయినాం. అందరితోపాటే పోలీసు మంత్రీ కనిపెట్టలేకపోయారు. అంతే."

"కాని..." అని ఏదో అనబోయి ఆగిపోయాడు విల్‌ఫర్ట్. వెనక్కి ఒక అడుగువేసి "నన్ను క్షమించాలి. ఆవేశంవల్ల నిగ్రహించుకోలేకపోయాను."

"ఫరవాలేదు చెప్పు విల్‌ఫర్ట్, ధైర్యంగా చెప్పు. ముప్పు వచ్చిందని నువ్వొక్కడవే హెచ్చరించావ్. ఇప్పుడు మార్గాంతరం కూడా నువ్వే చెప్పు." అన్నాడు మహారాజు.

"అయ్యా! నెపోలియన్ అంటే దక్షిణాదిని ప్రజల్లో రోత పుట్టింది. అత నక్కడ ప్రమాదంలో పడుతున్నాడు. ఆ ప్రాంతం అతంనీ అతనిపైన కత్తికట్టడానికి సిద్ధపరచవచ్చును."

"అదినిజమే, కాని అతను గాప్ మీదుగా అప్పుడే తరలి వస్తున్నాడు" అన్నాడు పోలీసుమంత్రి.

"ఏమిటీ? తరలి వస్తున్నాడా? పారిస్ మీదికే వస్తున్నాడన్నమాట! అంతేనా?"

పోలీసుమంత్రి మౌనంగా ఉండిపోయాడు. అవునని నోటితో చెప్పలేకపోయాడు.

"అయితే డాఫిన్ ప్రాంతంమాట?" అని మహారాజు విల్‌ఫర్ట్ వంక తిరిగి ప్రశ్నించాడు. "ఆ ప్రాంతం కూడా అతన్ని ఎదిరిస్తుందంటావా విల్‌ఫర్ట్?"

"లేదని చెప్పడానికి చాలా విచారపడుతున్నానండి. అక్కడ కొండప్రాంతపు ప్రజలందరూ బోనపార్టిస్టులు."

"అలాగా! అయితే ఇప్పుడు నెపోలియన్ వెంట ఎంత బలగం ఉంటుంది?"

"తెలియదండి" అన్నాడు మంత్రి. "ఆ సమాచారం తెప్పించలేక పోయినానండి. వచ్చిన కబురువల్ల నెపోలియన్ ఎక్కడ దిగినదీ, ఏ దిక్కుగా వస్తున్నదీ మాత్రం తెలిసిందండి."

"ఈ కబురు మీకెట్లా చేరింది?"

మంత్రి తలవాలిపోయింది. ముఖం కందగడ్డయింది. తడబడుతూ, "తంతివార్త వచ్చిందండి." అన్నాడు.

లూయీ ఒకడుగు ముందుకు వచ్చాడు. నెపోలియన్ మాదిరిగా చేతులు కట్టుకుని లబడి, కోపంతో అన్నాడు. "ఓహో! అదా! మిత్రరాజ్యాల సైన్యాలు ఏడుకలిసి ఈ వ్యక్తిని జయించాయి. ఇరవై ఆయిదు సంవత్సరాల దేశాంతరవాసం అనంతరం నాకునా తండ్రి తాతల సింహాసనాన్ని ఏదో అద్భుతమైన దివ్యశక్తితిరిగి ఇచ్చింది. నాకు నా జీవితంలో పరమలక్ష్యం సిద్ధించి, అధికారాన్ని అందుకుంటున్న సమయానికి, అది భగ్నమై నన్ను సర్వనాశనం చేస్తున్నది!"

"ఇదంతా దైవ దుర్విపాకం" అన్నాడు మంత్రి. ఇంతటి

దుర్ఘటన ఎటువంటి ప్రాణికైనా క్రుంగదియ్యక మానదన్నట్లు మంత్రి భావించాడు.

"ఆహా! మన శత్రువులు మనల్నిగురించి చెప్పేది నిజమే సుమా!" అన్నాడు మహారాజు. "గతానుభవంవల్ల మనం నేర్చుకున్నది శూన్యం. మన మేమీ మరిచిపోలేదు. అతనిపట్ల ద్రోహం జరిగినట్లే, నా పట్లకూడా ద్రోహం జరిగిఉంటే, అదొక తృప్తిగా ఉండేది. నే నెవరిని నమ్మి ఉన్నతపదవుల్లో ఉంచానో, వారంతా నా అంతనుండి కూడా, కేవలం వారి అసమర్థతవల్ల, అజాగ్రతవల్ల నేను బలౌతున్నాను! నిజమే! మీరు చెప్పింది నిజం. ఇది దైవ దుర్విపాకం."

బ్లాకౌ నుదుటి చెమట తుడుచుకున్నాడు. విల్ ఫర్ట్ తన ప్రాముఖ్యత హెచ్చుతున్నందువల్ల తనలో తాను చిరునవ్వు నవ్వుకున్నాడు.

మహారాజు మళ్లీ అన్నాడు: "కూలిపోవటం, కూలిపోయి ప్రారబ్ధాన్ని తంతివల్ల తెలుసుకోవడం! అయ్యయ్యో! అవహేళన పొంది ట్విలరీ మెట్లు దిగిపోవడంకంటె, నా అన్నమాదిరిగా ఉరిస్తంభ మెక్కడం మేలు! అవహేళన అంటే ఫ్రాన్స్‌లో ఎటువంటిదో మీకు తెలుసునా? తెలియదు. కాని తెలుసుకుని ఉండడం మీ ధర్మం! విల్ ఫర్ట్! ఇటు రా. ఇంతవరకూ తెలుసుకోలేక పోయిన సమాచారాన్ని తంతివల్ల కాకముందుగానే తెలుసుకోవచ్చునని ఈ పెద్దమనిషికి తెలియచెప్పు."

"ప్రపంచంలో ఎవ్వరికీ తెలియకుండా అతి రహస్యంగా నెపోలియన్ కాపాడుతున్న ఈ సమాచారాన్ని ఏ దివ్యశక్తివల్ల కూడా ఊహించుకోవడం అసాధ్యమండి."

"అసాధ్యం! అవును. మంచిమాట చెప్పావు. మంచిమాటలు మంచిమనుష్యుల పోలికనే వుంటాయి. మాటల్ని మనుష్యుల్ని కూడా నేను తరిచి చూశాను. ఆఫీసర్లు, ఏజంట్లు, గూఢచారులు, పదిహేనులక్షల ఫ్రాంకులు తన వశంలో ఉన్న సంస్థకీ, ఫ్రాన్స్‌కి నూటఎనభై మైళ్లలో ఏం జరుగుతున్నదో తెలుసుకోవడం మంత్రిగారికి అసాధ్యమా? నిజం! అయితే మరి ఈ పెద్దమనిషి మాటేమిటి? ఇతని వశంలో ఎవ్వరూ లేరు. ధనం లేదు. ప్రభుత్వంతరఫు న్యాయవాదిమాత్రమే. అయినా [illegible]ంటె ఇతని కెక్కువ సమాచారం తెలుసును! మీ కున్నట్టు తంతిసౌకర్యం ఈయనకుంటే, నా కిరీటాన్ని రక్షించగలిగేవాడు."

విజయగర్వానికి వినయంతో మెరుగుపెడుతూ, శిరస్సు వంచుకొన్న విల్ ఫర్ట్ వంక పోలీసుమంత్రి అమిత ద్వేషంతో పరికించాడు.

ఈ ప్రశంసకి మరొకరైతే పరవశమై పోవలసిందే. కాని అధోగతిపాలైన పోలీసుమంత్రితో వైరం అంటే విల్ ఫర్ట్ జంకాడు. నెపోలియన్ రహస్యాన్నే పోలీసుమంత్రి ఊహించుకోలేక పోయాడు. కాని విల్ ఫర్ట్ రహస్యాన్ని కనిపెట్టడం అతనికి కష్టంకాదు. డాంటేని అడిగితే చాలు. తెలిసిపోతుంది. అందువల్ల పోలీసుమంత్రి వైరభావాన్ని ఉపశమింపచెయ్యడానికి విల్ ఫర్ట్ ఇలా అన్నాడు: "నేను తెలుసుకోగలిగినదంతా కేవలం ఒక చిన్న సంఘటనకు ఫలితమే కాని నా ప్రజ్ఞ కాదండి. దాన్ని మీ సేవకోసం వినియోగించాను. అంతే. అంతకంటె అధిక ప్రశంసకు అర్హుణ్ని కాను."

పోలీసుమంత్రి ఈమారు కృతజ్ఞతాసూచకంగా విల్ ఫర్ట్ వంక చూశాడు. మహారాజు ప్రశంసను కోలుపోకుండా, విల్ ఫర్ట్ మంత్రి మైత్రినికూడా సాధించాడు.

"సరే" అన్నాడు మహారాజు. మంత్రినీ, బ్లాకానూ ఉద్దేశించి "ఇంక మీవల్ల నాకే అవసరం లేదు. మీరు దయచెయ్యవచ్చును. ఇంక చెయ్యవలసినదంతా యుద్ధశాఖామంత్రిచేతుల్లో ఉంది." అన్నాడు.

బ్లాకౌ అన్నాడు: "మన అదృష్టంవల్ల ఇం[illegible]మన సైన్యాన్ని మనం నమ్మవచ్చునండి. దేశంనుంచి వస్తున్న వార్తల్ని బట్టి, సైనికులు యావన్మందీ మహారాజుకు విధేయులేనని తెలుస్తోంది."

"ఇంక ఆ వార్తల్నిగురించి నాకు చెప్పకండి. వాటి విలువెంతో ఇప్పుడు నాకు తెలుసు. అన్నట్లు, నాకు ఒక మాట మాత్రం చెప్పండి. సెంట్ జాక్ వీథిలో వ్యవహారం గురించి ఏమైనా సమాచారం విన్నారా మంత్రిగారూ?"

"సెంట్ జాక్ వీథిలో వ్యవహారమా?" అన్నాడు విల్ ఫర్ట్ హఠాత్తుగా. అతను ఆవేశం అణుచుకోలేక పోయాడు. మళ్ళీ అన్నాడు: "నన్ను క్షమించండి. కేవలం మీపట్ల కల భక్తివల్లనే, ఇక్కడ నియమాల్ని సరిగ్గా పాటించలేక పోతున్నాను."

"ఫరవాలేదు. మాట్లాడు. సంకోచించ నవసరంలేదు. ఇవాళ నీకా స్వేచ్ఛ నిస్తున్నాను." అన్నాడు మహారాజు.

మంత్రి చెప్పాడు: "మొదట మీకు ఆ సమాచారం చెప్పడానికే నే నిక్కడికి వచ్చానండి. కాని ఇంతలోనే పిడుగులాగ ఈ వార్త వచ్చిపడింది. ఇప్పుడింక ఆ సమాచారంవల్ల ఉపయోగం లేదు."

"అలా కాదు." అన్నాడు మహారాజు. "దీనికీ, దానికీ దగ్గరసంబంధం ఉందని నా అభిప్రాయం. జనరల్ క్విస్నెల్ మరణాన్నిబట్టి, కుట్ర ఆచూకీ మనకి దొరకవచ్చును."

జనరల్ క్విస్నెల్ పేరు వినగానే విల్ ఫర్ట్ కంపించిపోయాడు.

మంత్రి చెప్పాడు: "ఎటు చూసినా, అది ఆత్మహత్య కాదనీ, హత్య అనీ అనుమానం కలగక మానదండి. జనరల్ క్విస్నెల్ బోనపార్టిస్ట్ సమావేశం విడిచివెళ్లిన తరవాతనే అంతర్థానమైనాడు. ఆ రోజు ఉదయం అతన్ని గురించి ఎవరో అపరిచితవ్యక్తి ఒకడు వాకబుచేసి, సెంట్ జాక్ వీధిలో కలుసుకోడానికి ఏర్పాటు చేశాడు. ఆ వ్యక్తి క్విస్నెల్‌ను కలుసుకున్నప్పుడు, క్విస్నెల్ కూడా ఉన్న పరిచారకుడు, ఇంటి నంబరు మరిచిపోయాడు. కాని వాకబుచేసిన వ్యక్తిని గురించి ఆచూకీ తీసున్నాం. అతనెలా ఉంటాడో పరిచారకుడు చెప్పాడు. ఏభై, ఏభైరెండేళ్లుంటాయి. నల్లని కళ్లు, ఒత్తైన కనుబొమ్మలు, గుబురు మీసాలు ఉన్నాయి. నీలి పొడుగుకోటు ధరించాడు. కోటుపైన లీజన్ ఆఫ్ ఆనర్ పతకం ఉంది. సరిగ్గా ఈ మాదిరిగా ఉన్న ఒక వ్యక్తిని నిన్న ప్రచ్ఛన్నవేషంలో ఉన్న పోలీసులు చూశారు. ఆ వ్యక్తి కాక్ హెరాన్ వీధికీ, జూశీన్ వీధికీ మధ్య మలుపులో మాయమైనాడు."

విల్ ఫర్ట్‌కి కాళ్లు చేతులు పట్టు తప్పుతున్నట్లయింది. కాని ఆ వ్యక్తి మాయమైనా డన్నమాట వినగానే మళ్లీ ఊపిరి విడిచాడు.

"ఇతన్ని వేటాడాలి" అన్నాడు మహారాజు మంత్రితో, "జనరల్ క్విస్నెల్ హత్య చెయ్యబడినట్లయితే, హత్యకు కారకులైనవారిని బోనపార్టిస్టులైనా సరే, మరొకరైనా సరే, కఠినంగా శిక్షించి తీరాలి."

మహారాజు ఆజ్ఞ వినేసరికి విల్ ఫర్ట్‌కి విపరీతమైన భయం ఆవహించింది. పైకి కనబడకుండా అణుచుకోడానికి అతను తన సత్తువ నంతా వినియోగించవలసి వచ్చింది.

మహారాజు విసుగుదలతో అన్నాడు: "ఎంత చిత్రంగా ఉంది! హత్య జరిగిందని పోలీసులు చెప్పడంమాత్రం చెప్పారు.

చెయ్యగలిగినంతా చేశారు. చివరికి అన్న దేమిటి? నేరస్థుల జాడ తీస్తున్నారని!"

బ్లాకా అన్నాడు: "ఈ విషయమై ఫరవాలేదండి. నేరస్థుల్ని కనిపెట్టగలరు."

"సరే, సరే. చూద్దాం. ఇంక మీరు దయచెయ్యవచ్చు డాండర్. విల్‌ఫర్ట్! చాలదూరం ప్రయాణం చేసి వచ్చావ్. అలసిపోయుంటావ్. వెళ్లి విశ్రాంతి తీసుకో. నువ్వు నీ తండ్రి ఇంట్లో దిగా వనుకుంటాను?"

విల్‌ఫర్ట్‌కి కన్నులు చీకట్లు కమ్మినట్లయింది. "లేదండి. మాడ్రిడ్ హోటల్లో దిగానండి" అన్నాడు.

"నువ్వు ఆయన్ని చూడలేదూ?"

"లేదండి. తిన్నగా నేను బ్లాకా వద్దకే వచ్చానండి."

"ఇప్పుడే సా చూస్తావనుకుంటాను?"

"చూడలేనండి."

"సరే," అన్నాడు మహారాజు చిరునవ్వుతో. తన ప్రశ్నలు వృధాపోలేదనుకున్నాడు. ఇలా అన్నాడు: "నయర్ షైర్‌తో నీకు సఖ్యత లేదన్న మాట మరిచిపోయాను. ఇదికూడా మా పట్ల విధేయతతో నువ్వుచేసిన త్యాగమే. దీనికి నీకు ప్రతిఫలం ఇవ్వాలి:"

"మీరు నా పట్ల ఉంచిన విశ్వాసమే తగిన ప్రతిఫలం. నాకదే చాలు."

"అయినా నిన్ను నేనుమరిచిపోనులే విల్‌ఫర్ట్." అన్నాడు మహారాజు. ఇతరచిహ్నాలతో పాటు నిత్యం ధరించే లీజన్ ఆఫ్ ఆనర్ పతకాన్ని తీసి "ఈలోగా ఇదిగో, ఇది తీసుకో." అని విల్‌ఫర్ట్‌కి ఇచ్చాడు.

విల్‌ఫర్ట్ ఆనందపరవశుడైనాడు. కన్నులు చెమ్మగిలినాయి. పతకాన్ని ముద్దుపెట్టుకుని "మహారాజు ఏ ఆజ్ఞ ఇచ్చినా సరే శిరసావహించడానికి సంసిద్ధుణ్ని" అన్నాడు.

"నువ్వు విశ్రాంతి తీసుకో. ఇక్కడ పారిస్‌లో నువ్వు నాకు చెయ్యగల దేమీ లేదు. కాని మార్సేల్స్‌లో నువ్వు చేయగలిగేది ఎంతైనా ఉంది."

"నే నొక గంటలో పారిస్ విడిచి వెళ్లిపోతున్నానండి."

"సరే వెళ్లు విల్‌ఫర్ట్. నేను పొరపాటున మరిపోయినట్లయితే, —మహారాజుల కిదిమామూలే—నువ్వు జ్ఞాపకం చెయ్యడానికి సంకోచించకు." తరవాత మంత్రిని చూసి "యుద్ధశాఖామంత్రికి వెంటనే కబురు పంపండి. బ్లాకా! మీ రిక్కడుండండి" అన్నాడు.

ట్వీలరీ మెట్లు దిగుతుండగా విల్‌ఫర్ట్‌ను చూసి పోలీసు మంత్రి అన్నాడు "నువ్వు చాలా అదృష్టవంతుడవ్."

మంత్రికి వందనంచేస్తూ విల్‌ఫర్ట్ తనలో అనుకున్నాడు. "కాని ఇదెంతకాలం?" చుట్టూ చూశాడు. వీధిలో వెడుతున్న గుర్రాల బండిని పిలిచాడు. అందులో ఎక్కి పది నిమిషాల్లో హోటల్ చేరాడు. రెండు గంటలకి తన బండి సిద్ధంచెయ్యడానికి ఆజ్ఞ ఇచ్చి, తన గదిలో కుర్చీలో కూర్చుంటున్న సమయంలో, తన నెవరో పేరుపెట్టి పిలుస్తున్నట్లు వినవచ్చింది.

"నేనప్పుడే ఇక్కడికి వచ్చినట్లు ఎవరికి తెలిసింది?" అనుకున్నాడు.

పరిచారకుడు ఒకడు లోపలికి వచ్చాడు:

"మీ కోసం ఎవరో వచ్చారు. పేరు చెప్పడంలేదు. మీతో మాట్లాడా లంటున్నారు."

"ఎలా ఉంటాడు?"

"దాదాపు ఏభైయేళ్లుంటాయండి. మీ అంత ఎత్తే ఉంటారు. నల్లని కళ్లు, నల్లని జుట్టు, ఒత్తైన కనుబొమ్మలు. నీలిపొడుగు కోటు ధరించారు. కోటుమీద లీజన్ ఆఫ్ ఆనర్ పతకం ఉంది."

విల్‌ఫర్ట్‌ముఖం పాలిపోయింది. "ఆయనే!" అనుకున్నాడు.

పైన వర్ణించబడిన వ్యక్తి ఇంతలో లోపలికి వచ్చాడు. "ఓహో! తండ్రి వస్తే వీధిలో నిలబెట్టడం మార్సేల్స్‌లో కొడుకులకు అలవాటా?" అన్నాడు.

"ఓ! నే ననుకున్నది నిజమే నన్నమాట! మీరే ననుకున్నాను."

తండ్రి చేతి కర్రను గోడమూల పెట్టి, టోపీ మేజామీద పడేసి అన్నాడు: "వచ్చింది నేనే నని ఊహించుకునికూడా, నన్ను అవతల నిలబెట్టావంటే, అది మంచి లక్షణం కాదు గెరార్డ్!"

విల్‌ఫర్ట్ పరిచారకుని పంపివేశాడు. ★

వస్త్ర పరిశ్రమ

(8-వ పేజీ తరువాయి)

నాజూకు, ముతకరకాల్లో చేనేతవస్త్రం కూడా చాలా ఎగుమతి అవుతుంది. కాని మిల్లర్లపట్ల చూపుతున్నంత శ్రద్ధ చేనేత పారిశ్రామికుల పట్ల ప్రభుత్వం చూపలేకపోతూ ఉంది. చేనేతపరిశ్రమపట్లకూడా అంత శ్రద్ధ చూపిస్తే, అదికూడా విదేశ వ్యాపారానికి చాలా తోడ్పడుతుంది. అప్పుడు ఏ కొద్దిమంది మిల్లర్లకో ఒరిగే లాభం, చేనేత పారిశ్రామికులకు అయితే చాలామందికి ముట్టుతుంది. అయితే చేనేతపారిశ్రామికులు విదేశవ్యాపారానికి కావలసినంత వస్త్రం సప్లై చెయ్యలేరు. మిల్లులమీదే ముఖ్యంగా ఆధారపడవలసినమాట నిజమే. కాని మిల్లర్లు బెదరించి, పోంచుతూంటే ప్రభుత్వం పోంగవలసిన పనిలేదు. వారు తేగల నూలుని చేనేతవారికిస్తే, ఇప్పుడు పస్తులు పడుకుంటున్న అనేక వేల కుటుంబాలకి ఆధార మిచ్చినట్లవుతుంది.

స్వయంగా ప్రత్తికొని అమ్మాలని భారత ప్రభుత్వం ఆలోచిస్తోందని మెహతాబ్ చెప్పారు. యోచనైతే నిక్షేపంలా ఉంది. కాని మిల్లర్లతో నిభాయించుకోగలరా అన్నది సందేహం. అదీకాక ప్రభుత్వం వ్యాపారంచేసిన ప్రతిచోటా ఏ మాయవల్లనో ధరలు మరీ పెరిగిపోవడం, ధరలెంత పెరిగినా ప్రభుత్వానికి చివరికి నష్టమే రావడంఖాయమని అనుభవమే. అందువల్ల కొనుగోలుధరలు పెరక్క తప్పనిమాట నిజం. అదేంచిత్రమో కాని, ఈమధ్య వస్తువుల ధరలు క్రమక్రమంగా పెరుగుతూనే ఉన్నాయి; మద్రాసు ప్రభుత్వం ప్రకటిస్తున్న జీవన వ్యయ ప్రమాణ సూచీసంఖ్య (కాస్ట్ ఆఫ్‌లివింగ్ ఇండెక్స్)మాత్రం పెరక్కుండా నిలిచిపోయింది! [సీతారామ్] ★

Regd No. M. 4479

బొమ్మలులేనిదే రాణింపులేదు

బొమ్మలు లేనిదే నేడు పత్రికలుగాని, పుస్తకాలుగాని, కాలెండర్లుగాని

రాణించడంలేదు. మంచి బొమ్మలకు మంచి బ్లాకులు ఆధారం.

కనుక ఎవరికి ఏ బ్లాకులు కావలెనన్నా

★

లైను, హాఫ్‌టోన్, కలరు

★

అన్నిరకాల బ్లాకులు, అన్నిరకాల ముద్రణకూ

అనుకూలంగా ముచ్చటగా తయారుచేసి ఇస్తాము.

వివరాలకు వ్రాయండి

మేనేజరు, ఆంధ్రపత్రిక మద్రాసు 1.

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, 7,ThambuChetty St., Madras.